సప్తగిరి రియల్ ఎస్టేట్స్
క్లియర్ టైటిల్ డీలింగ్ మాత్రమే

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సంపుటి : 19 | సంచిక : 72 | వెల : 4 | మంగళవారం 25 ఫిబ్రవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12




# ఇరు రాష్ట్రాలు తేల్చుకోండి

- ఇరు రాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలి
- నీటి పంపకాలపై కేఆర్ఎంబీ వెల్లడి
- కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** కృష్ణా నదీ యాజ మాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం జరిగింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మిగిలిన కాలానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నీటి వాటాలపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో హైదరాబాద్ జలసౌధలో సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శితో బోర్డు ఛైర్మెన్ సమావేశానికి హాజరయ్యారు.

## జోరుగా రెస్క్యూ
# ఆపరేషన్



**దోమల పెంట,ఫిబ్రవరి 24:** ఎస్ ఎల్ బి సీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న వారిని వెలికితీయడానికి కేంద్ర, రాష్ట్ర విపత్తు బృందాలతో పాటు ఆర్మీ, నేవి, సింగరేణి, కేంద్ర ప్రభుత్వ రహదారుల విభాగం, జేపీ, నవయుగ లకు చెందిన ఉన్నతాధికారుల బృందం ఇప్పటివరకు ఏడు సార్లు టన్నెల్ లో తనికీలు నిర్వహించాయి.వీరి బృందంలో దాదాపు 584 నిపుణులైన సిబ్బంది ఉన్నారు. ఉత్తరాకండ్ లో జరిగిన విపత్తులలో ఈ బృందాలు రెస్క్యూ ఆపరేషనలను



వివరాలు 2లో

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా
# విజేందర్ గుప్తా

- మూజువాణి ఓటుతో ఏకగ్రీవంగా ఎన్నిక

వివరాలు 2లో





# ఏఐ సిటీలో పెట్టుబడులు పెట్టండి: శ్రీధర్ బాబు

- క్వీన్స్ లాండ్ ప్రభుత్వ ప్రతినిధులను కోరిన మంత్రి శ్రీధర్ బాబు

**/హైదరాబాద్, ఫిబ్రవరి 24:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయనున్న 'ఏఐ సిటీ'లో పెట్టుబడులు పెట్టాలని ఆస్ట్రేలియా క్వీన్స్ లాండ్ ప్రభుత్వ ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. క్వీన్స్ లాండ్ రాష్ట్ర ఫైనాన్స్, ట్రేడ్, ఎంప్లాయ్ మెంట్ అండ్ ట్రైనింగ్ మంత్రి 'రాసిన్ బేట్స్' ఆధ్వర్యంలోని బృందం సోమవారం బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 'తెలంగాణ-క్వీన్స్‌లాండ్' మధ్య ప్రాధాన్య రంగాల్లో సంబంధాలను మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై

మిగతా 2లో...

## భారత్ మాటలే కాదు..
# చేతల్లో చూపిస్తున్నాం

- వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశం
- ప్రపంచ బ్యాంక్ వ్యాఖ్యలను గుర్తు చేసిన ప్రధాని
- గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ

**భోపాల్ ఫిబ్రవరి 24:** భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగు తోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు. 10,12




తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే

మిగతా 2లో...



- తెలంగాణ పనుల్లో మోకాలడ్డుతున్న బిజెపి
- కెసిఆర్ అప్పులకుప్ప చేసి వెళ్లారు
- కెసిఆర్ అరెస్ట్ కాకుండా అడ్డుకుంటున్నారు
- కాంగ్రెస్ పార్టీని బలహీనపర్చేందుకు కుట్రలు
- ఫామ్‌హౌస్‌కే కేసీఆర్ పరిమితం
- బీఆర్ఎస్ ఎవరికి ఓటు వేయాలో బహిర్గతం చేయాలి
- ఎమ్మెల్సీ ప్రచారంలో సిఎం రేవంత్ విమర్శలు

# ఎస్సీ వర్గీకరణలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

**కరీంనగర్/నిజామాబాద్,ఫిబ్రవరి24:** ఎస్సీ వర్గీకరణ అంశంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా దిగజారిందో వివరించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను కేసీఆర్ పాలనలో రూ.7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అప్పుల వల్ల రాష్ట్రం ప్రతినెలా రూ.600 కోట్ల వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి తేదీన వేతనాలు ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా, కొత్త నోటిఫికేషన్లు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. ఆయన పాలనలో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఏ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో నోటిఫికేషన్ల హామీలు ఇచ్చినా, అధికారంలో ఉన్నప్పుడు వాటిని అమలు చేయకపో వడం ప్రజలను మోసం చేసినట్లేనని ఆయన అభిప్రా యపడ్డారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్,మంచిర్యాలలో

మిగతా 2లో...

## ఎమ్మెల్సీ కోటా ఎన్నికల షెడ్యూల్ విడుదల




వివరాలు 6లో

# కుంభమేళా తిరుగు ప్రయాణంలో ప్రమాదం

- మృత్యువాత పడ్డ జహీరాబాద్ ఇరిగేషన్ డిఇ దంపతులు
- ప్రమాదంలో కారు డ్రైవర్ కూడా మృతి



వివరాలు 2లో

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రాణాలకు విలువ లేదు

- ఒక పక్క ప్రమాదం జరిగితే...



**/హైదరాబాద్,ఫిబ్రవరి24:** ఇందిర మ్మ రాజ్యంలో ప్రజలు, కూలీల ప్రాణాలకు విలువ లేదని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు.. ఎనిమిది మంది ని బలిపీఠం ఎక్కించి, గ్రాడ్యూయేట్స్‌కు గాలం వేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 2లో...

# మేడిగడ్డ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు

**/హైదరాబాద్,ఫిబ్రవరి 24:** మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిన ఘటనలో భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీశ్ రావు హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. దీంతో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగడానికి నాసిరకమైన నిర్మాణంతో పాటు సరైన డిజైన్ లేకపోవడమే కారణమంటూ భూపాలపల్లికి చెందిన రాజలింగమూర్తి భూపాలపల్లి లోయర్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిని లోయర్ కోర్టు కొట్టివేయడంతో జిల్లా న్యాయస్థానంలో రాజలింగమూర్తి క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఇరు రాష్ట్రాలు తేల్చుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ ఎక్కువ నీటిని వినియోగించుకున్నందన్న తెలంగాణ శ్రీశైలం నుంచి ఏపీ నీటి వినియోగాన్ని పూర్తిగా ఆపాలని డిమాండ్ చేసింది. నీటి అవసరాలపై ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలన్న కేఆర్ఎంబీ సాగర్ కింద పంటల దృష్ట్యా నిర్ణయం తీసుకోవాలని కోరింది. ప్రస్తుత ఏడాది కృష్ణా జలాల్లో తెలంగాణకు 131, ఆంధ్రప్రదేశ్ కు 27 టీఎంసీలు మిగిలి ఉన్నాయని ఇటీవల బోర్డు తేల్చింది. ఈ నెల11 వ తేదీ వరకు నాగార్జున సాగర్?లో 510 అడుగుల పైన 63, శ్రీశైలంలో 834 అడుగుల పైన 30 టీఎంసీల నీరు మిగిలి ఉంది. రెండు జలాశయాల్లో నీటి నిల్వలు, జూన్ – జూలై వరకు తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని వివిధ ఔట్ లెట్ల నుంచి నీరు తీసుకునే ప్రణాళిక వివరాలు ఇవ్వాలని రెండు రాష్ట్రాలను ఇప్పటికే బోర్డు కోరింది.

## ఒక వైపు ర్యాట్ హెూల్ టీమ్... ఇంకో వైపు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు..

(మొదటి పేజీ తరువాయి)

సమర్థవంతంగా నిర్వహించాయి. వీరితోపాటు 14 మంది ర్యాట్ ( ర్యాట్ హెూల్ టీమ్)మైనర్స్ ల సేవలను ముమ్మరంగా ఉపయోగిస్తున్నారు. వీరితోపాటు , టన్నెల్ లో ఉన్న వారి ఆచూకి తెలుసుకునేందుకు స్నిప్పర్ డాగ్స్ లను కూడా రప్పించారు.అయితే, నీరు ఉన్నందున ఈ స్నిప్పర్ డాగ్స్ లోపలికి వెళ్లలేక పోయాయి. ఇప్పటికే డ్యామేజి అయిన కన్వేయర్ బెల్ట్ కు మరమ్మత్తులు చేపట్టారు.కాగా, టన్నెల్ లోపలికి పై నుండి రంధ్రం చేసి లోపలికి వెళ్ళాలన్న (వర్టికల్ డ్రిల్లింగ్ ) ప్రతిపాదనను తోసిపుచ్చారు. 5 గ్యాస్ కట్టింగ్ మిషన్లు రేయిం, పగల్లు పని చేస్తున్నాయి. కాగా, టన్నెల్ లో సహాయ కార్యక్రమాలను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నేడు ఉదయం నుండి దోమలపెంట ప్రాజెక్టు సైట్ లో ఉండి పర్యవేక్షిస్తున్నారు.

## ఏఐ సిటీలో పెట్టుబడులు పెట్టండి: శ్రీధర్ బాబు

(మొదటి పేజీ తరువాయి)

చర్చించినట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. త్వరలో రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ గురించి ప్రత్యేకంగా వివరించామన్నారు.జీవ విజ్ఞానం, ఔషధ తయారీ రంగంలో అగ్రగామిగా ఉన్న తెలంగాణతో కలిసి పని చేసేందుకు ప్రతినిధుల బృందం ఆసక్తి వ్యక్తం చేసిందన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే క్రీడా విశ్వ విద్యాలయానికి సహకరించాలని కోరగా అంగీకరించారన్నారు. స్కిల్ యూని వర్సిటీ ఏర్పాటును ప్రత్యేకంగా అభినందించారని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన కోర్సులపై బృంద సభ్యులు ఆసక్తి వ్యక్తం చేశారన్నారు. క్వీన్స్ లాండ్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ సీఈవో జస్టిన్ మెక్ గవాన్, ఆస్ట్రేలియన్ కాన్సుల్ జనరల్(బెంగళూర్) హిల్లరీ మెక్ గెచీ, ఆస్ట్రేలియన్ కాన్సుల్ జనరల్(బెంగళూర్) కన్సల్ ఆంధ్రయా కాలిస్టర్, పాలసీ రీసెర్చ్ అసోసియేట్ కృతికా సుబ్రహ్మణ్యన్, ట్రేడ్ కమిషనర్ అభినవ్ భాట్ల, మనీష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్గా విజేందర్ గుప్తా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 24: అసెంబ్లీ స్పీకర్గా రోహిణి నియోజకవర్గం సీనియర్ బీజేపీ ఎమ్మెల్యే విజేందర్ గుప్తా ఎన్నికయ్యారు. అసెంబ్లీ సమావేశాలు సోమవారంనాడు ప్రార ంభం కాగా, స్పీకర్ పదవికి విజేందర్ గుప్తా పేరును ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రతిపాదిం చారు. దీనికి బీజేపీ ఎమ్మెల్యే మంజిందర్ సింగ్ సిర్సా మద్దతు పలికారు. అనంతరం మూజువాణి ఓటుతో విజేందర్ గుప్తా ఎన్నికయ్యారు.సభా సంప్రదాయం ప్రకారం స్పీకర్గా విజేందర్ గుప్తా ఎన్నిక కాగానే ఆయనను ముఖ్యమంత్రి రేఖా గుప్తా, విపక్ష నేత సాదరంగా స్పీకర్ సీటు వరకూ తోడ్కొని వెళ్లారు. ఇటీవల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులందరికి కంటే ఎక్కువ మెజారిటీతో విజేందర్ గుప్తా గెలిచారు. తన సమీప ఆప్ అభ్యర్థిపై 37,000 ఆధిక్యంతో ఆయన గెలుపొందారు. కాగా, సోమవారంనాడు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే ప్రొటెం స్పీకర్ అరవింద్ సింగ్ లవ్లీ చేత లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించారు. తొలుత రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేయగా, క్యాబినెట్ మంత్రులు, ఇతర బీజపీ ఎమ్మెల్యేలు, ఆప్ ఎమ్మెల్యేలు వరుసగా ప్రమాణస్వీకారం చేశారు. ఒకవైపు అసెంబ్లీ సమావేశా లు జరుగుతుండగానే బీజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఆప్ ప్రయత్నాలు ప్రారంభించింది. మహిళలకు రూ.2.500 ఆర్థిక సాయం ఇస్తామని ఎన్నికల్లో బీజేపీ ఇచ్చిన వాగ్దానాన్ని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఎం రేఖాగుప్తా కార్యాలయం వద్ద మాజీ ముఖ్యమంత్రి అతిషి, ఆప్ ఎమ్మెల్యేలకు నిరసనలకు దిగారు. మార్చి 8వ తేదీన తొలి ఇన్స్టాల్మెంట్ మహిళా లబ్దిదారులకు చేరాలని డిమాండ్ చేశారు.

## ఎస్సీ వర్గీకరణలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

మాదిగను కౌగిలించుకుంటారని, కానీ వర్గీకరణ మాత్రం చేయరని విమర్శించారు. తాము వర్గీకరణపై అసెంబ్లీ తీర్మానం చేసి ఆమోదింపజేశామని గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రోకు అనుమతి రాకుండా కేంద్రంపై కిషన్ రెడ్డి ఒత్తిడి తెచ్చారని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు నిధులు రాకుండా అడ్డుకున్నారు, నాకు క్రెడిట్ వస్తదని తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. సట్టభద్రులు అండగా నిలబదండి.. కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తానని సిఎం అన్నారు. కేటీఆర్ ను అరెస్టు చేయకుండా బీజేపీ అడ్డుకుంటోంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బీఆర్ఎస్ ను బీజేపీ బ్లాక్ మెయిల్ చేస్తోందన్నారు. కేటీఆర్ అరెస్టు కాకుండా చూస్తున్నందుకు బీజేపీకి బీఆర్ఎస్ సహకరిస్తోంది. కార్ రేసులో కేటీఆర్ ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదు.. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును ఎప్పుడు విదేశాల నుండి రప్పిస్తారు. బండి సంజయ్ శాఖ పనే కదా ఇది..? సారు రాగానే బొక్కలో వేస్తాం.. వారితో చీకటి ఒప్పందాలు చేసుకుని కాపాడుతున్నారు. ఈ్ూగితాలు ఇచ్చి డ్రామాలు చేస్తున్నారని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం ఏడాది వ్యవధిలోనే 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, ఇందులో 11,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కూడా చేపట్టామని వెల్లడించారు. అంతేకాదు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా పూర్తిస్థాయిలో సేవా నిధులు అందించలేని స్థితికి రాష్ట్రాన్ని కేసీఆర్ ప్రభుత్వం నెట్టివేసిందని విమర్శించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రూ.8 వేల కోట్ల పెండింగ్ బకాయిలు ఉండగా, తమ ప్రభుత్వం వచ్చాక వాటిని చెల్లించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలను నిర్లక్ష్యం చేసిందని, దీని వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని, పదోన్నతులు, బదిలీలను అమలు చేసినట్లు వివరించారు. రాహుల్ గాంధీ ఆశయాల మేరకు తెలంగాణ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎవరూ చేయలేని సాహసం చేసి, కులగణనను చేపట్టిందని ప్రకటించారు. వందేళ్లుగా జరగని కులగణనను సమర్థవంతంగా నిర్వహించి, సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం పాటుపడుతోందని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కులగణనను మరింత విస్తృతంగా అమలు చేస్తామని అన్నారు.కేసీఆర్పై తన విమర్శలను మరింత తీవ్రతరం చేసిన రేవంత్ రెడ్డి, ప్రజలు ఆయనను తిరస్కరించినప్పటికీ ఆయనలో మార్పు రాలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఓడిపోయినా, ప్రజల తీర్పును గౌరవించకుండా కేసీఆర్ కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ ప్రజా సేవను విడిచిపెట్టి ఫామ్ హౌస్ రాజకీయాల్లో మునిగిపోయారని, తెలంగాణ ప్రజలకు అతనిలో ఇక నమ్మకం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంతో పేగు బంధం తెంచుకొని పార్టీ పేరు కూడా మార్చుకోవడం రాజకీయ దివాళా తీయడమేనని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం ఏడాది కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, ప్రజలు వాటిని గమనించి మద్దతు ఇవ్వాలని రేవంత్ రెడ్డి కోరారు.

## భారత్ మాటలే కాదు.. చేతల్లో చూపిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 15–20 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నానని మోదీ మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడుల పరంగా ముందువరుసలో ఉంది. అలాగే సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే.. భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థే పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. మంగళవారం కూడా ఈ సమ్మిట్ జరగనుంది. దీనికి 60 దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపారరంగ ప్రముఖులు కుమార్ మంగళంబిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్ తదితరులు హాజరయ్యారు.

## ఎమ్మెల్సీ కోటా ఎన్నికల షెడ్యూల్ విడుదల




/హైదరాబాద్,ఫిబ్రవరి 24: తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఏపీలోని ఐదుగురు, తెలంగాణలోని ఐదుగురు ఎమ్మెల్సీల ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ను ప్రకటించింది. తాజా షెడ్యూల్ ప్రకారం మార్చి 3వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. మార్చి 20వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు. తెలంగాణలో మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాశ్ రెడ్డి, మల్లేశం ఎగ్గే, మీర్జా రియాజుల్ హాసన్ ఎఫెందీ.. ఏపీలో కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, పరచూరి అశోక్ బాబు, బి. తిరుమల నాయుడు, యనమల రామకృష్ణుడు పదవీకాలం మార్చి 30వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆయా స్థానాల ఎన్నికలకు ఈసీ షెడ్యూల్ను ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం మార్చి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. 10వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తున్నారు. 11వ తేదీన స్క్రుటినీ ఉంటుంది. మార్చి 13వ తేదీలోపు నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు గడువునిచ్చారు. ఇక మార్చి 20 వ తేదీన ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు కౌంటింగ్ చేపడతారు. మార్చి 24వ తేదీలోపు మొత్తం ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది.

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రాణాలకు విలువ లేదు

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధమయ్యారని కేటీఆర్ విమర్శించారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది ఆచూకీ తెలియని ఈ విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మునిగితేలడం దిగజారుడు రాజకీయమేనని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రికే జరిగిన ఘోర దుర్ఘటనపై సీరియస్నెస్ లేకపోతే, ఇక అధికార యంత్రాంగానికి ఎక్కడ ఉంటది, రెస్క్యూ ఆపరేషన్ ఎలా ముందుకు సాగుతదని ప్రశ్నించారు. ఓట్ల వేటలో జిల్లాలకు జిల్లాలు చుట్టి వచ్చేందుకు ముఖ్యమంత్రికి సమయం ఉంది కానీ.. ఒక్కసారి క్షతగాత్రుల ఆర్తనాదాలతో మిన్నంటుతున్న ఎస్ఎల్బీసీ టన్నెల్కు వెళ్లే టైమ్ లేదా అని నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ప్రాణాలకు ఇచ్చే విలువ ఇదేనా అంటూ ధ్వజమెత్తారు. ప్రజాపాలన అంటే నోట్ల వేట.. ఓట్ల వేట మాత్రమేనా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఓవైపు సహాయక చర్యలు కొలిక్కి రాకముందే, ఇరుక్కున వారు బతికుండే అవకాశం కనిపించడం లేదని సర్కారు చేతులెత్తేస్తున్న తీరు, మరోవైపు సహాయక చర్యలను పర్యవేక్షించి, బాధితుల కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత మరిచి ఎన్నికలే మా తొలి ఎజెండా అనే ముఖ్యమంత్రి, సర్కారుకు కనీస మానవత్వం కూడా లేదా అన్నారు. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు, ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి గ్రాడ్యుయేట్స్ కు గాలం వేసేందుకు సిద్ధమైన సీఎంను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. సరైన సమయంలో కాంగ్రెస్కు కర్రుగాల్చి వాత పెడ్తారని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మాజీ సీఎంపై మంత్రి కొండా సురేఖ సెటైర్



/హైదరాబాద్,ఫిబ్రవరి 24: కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీకి రాకపోవడంపై మంత్రి కొండా సురేఖ తనదైన శైలిలో సెటైర్ వేశారు. నిన్న జరిగిన భారత్–పాక్ క్రికెట్ మ్యాచ్లో కోహ్లీ బద్దలు కొట్టిన రికార్డును ప్రస్తావిస్తూ మాజీ సీఎంపై మంత్రి కొండా సురేఖ పలు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రజలకు అందుబాటులో లేకపోవడం పెద్ద రికార్డే కదా అంటూ సెటైర్ వేశారు. దుబాయ్ వేదికగా పాకిస్థాన్తో జరిగిన మ్యాచ్లో టీం ఇండియా ఘన విజయం సాధించడం హర్షణీయమన్నారు. 6 వికెట్ల తేడాతో భారత్ బంపర్ విక్టరీ కొట్టిన విషయం అందరం టీవీలో చూసి సంబురపడ్డామన్నారు.

## కుంభమేళా తిరుగు ప్రమాణంలో ప్రమాదం

- మృత్యువాత పడ్డ జహీరాబాద్ ఇరిగిషన్ డిఇ దంపతులు
- ప్రమాదంలో కారు డ్రైవర్ కూడా మృతి



/వారణాసి/సంగారెడ్డి,ఫిబ్రవరి24: మహాకుంభమేళాకు వెళ్లివస్తూ తిరుగు ప్రయాణంలో జరిగిన ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందారు. వీరంతా సంగారెడ్డి జిల్లా వాసులుగా గుర్తించారు. కుంభమేళా ముగింపు దశకు చేరుకోవడంతో ఎంతో మంది భక్తులు తరలివెళ్లి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేస్తున్నారు. అందరిలాగే సంగారెడ్డి జిల్లాకు చెందిన కొందరు భక్తులు మహాకుంభమేళాకు వెళ్లారు. అక్కడ పుణ్యస్నానాలు ఆచరించారు. మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరించడంపై వారంతా ఎంతో భక్తిపారవశ్యంతో మునిగిపోయారు. తిరిగి సొంత జిల్లాకు వెళ్లేందుకు పయనమయ్యారు. కానీ అంతలోనే అనుకోని ఘటన పెను విషాదాన్ని నింపింది. వీరు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారణాసి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు సంగారెడ్డి జిల్లా వాసులు మృత్యువాతపడ్డారు. కుంభమేళాకు వెళ్లి వస్తుండగా భక్తులు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. రోడ్డుపై వస్తుండగా వారికి ఎదురుగా ఉన్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయే సమయంలో అటుగా వస్తున్న టిప్పర్ను కారు బలంగా ఢొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో జహీరాబాద్ ఇరిగేషన్ డీఈ వెంకటరామిరెడ్డి (46), భార్య విలాసిని (40) మృతి చెందారు. అలాగే కారు డ్రైవర్ మల్లారెడ్డికి కూడా మృత్యువాతపడ్డారు.

## మేడిగడ్డ పిటిషన్పై హైకోర్టులో వాదనలు

- తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు



/హైదరాబాద్,ఫిబ్రవరి 24: మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిన ఘటనలో భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీశ్? రావు హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్పై వాదనలు ముగిశాయి. దీంతో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగడానికి నాసిరకమైన నిర్మాణంతో పాటు సరైన డిజైన్ లేకపోవడమే కారణమంటూ భూపాలపల్లికి చెందిన రాజలింగమూర్తి భూపాలపల్లి లోయర్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిని లోయర్ కోర్టు కొట్టివేయడంతో జిల్లా న్యాయస్థానంలో రాజలింగమూర్తి క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. రాజలింగమూర్తి పిటిషన్ను విచారణకు స్వీకరించిన జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్?రావుతో కలిపి ఆరుగురికి నోటీసులను జారీ చేసింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జిల్లా కోర్టుకు పరిధి లేకున్నా పిటిషన్ను విచారణకు స్వీకరించిందని సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులకు ఇది విరుద్ధమని కేసీఆర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గత విచారణ సందర్భంగా జిల్లా కోర్టు ఉత్తర్వులను హైకోర్టు సస్పెండ్ చేసింది. ఫిర్యాదుదారు రాజలింగమూర్తి గత వారం హత్యకు గురయ్యాడు. విచారణ సందర్భంగా ఈ విషయం హైకోర్టులో ప్రస్తావనకు వచ్చింది. జిల్లా కోర్టులో ఫిర్యాదు చేసిన వ్యక్తి మృతి చెందిన తర్వాత ఇక ఆ పిటిషన్ను ఎలా విచారిస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఫిర్యాదుదారు మృతి చెందినా పిటిషన్ను విచారించొచ్చని వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఈ మేరకు సుప్రీంకోర్టు తీర్పును చదివి వినిపించారు. మేడిగడ్డ బ్యారేజీ వల్ల లక్షా 30వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందన్న విషయాన్ని ఫిర్యాదుదారు తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు పీపీ వాదించారు. ఇందులో ప్రజాప్రయోజనం ఉన్న దృష్ట్యా పిటిషన్ను విచారించొచ్చని పీపీ వాదించారు. గతంలో ఇదే హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం జిల్లా కోర్టుకు ఉత్తర్వులు జారీ చేసే

# కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం

**నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి**





**విశాఖపట్నం,** :కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుటకు ప్రజలందరూ సహకరించా లని, విశాఖ నగరంలో కాలుష్య నియంత్రణకు సహకరిస్తూ ప్రతి ఒక్కరు వారంలో ఒకరోజు వ్యక్తిగత వాహనాలను విడనాడి ప్రజా రవాణాను వినియోగించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి విశాఖ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని అందరికీ ఆమె స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు ప్రజలు వారంలో ఒకరోజు వ్యక్తిగత వాహనాలను విడనాడి ప్రజా రవాణాలను ఉపయోగించాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్న దృష్ట్యా జీవీఎంసీ ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించాలనే నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపద్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనా పరమైన కార్యక్రమాలు నిత్యం చేపట్టడం జరుగుతోందన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

# అనకాపల్లి జిల్లా పోలీసు పత్రికా ప్రకటన

**జిల్లాలోని పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన:**
**జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ గారు**
**నిర్దిష్ట ప్రణాళికతో పాత పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ గారు**

**విశాఖపట్నం :** జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ గారు నేరసమీక్షా సమావేశమును నిర్వహించారు. ఈ సమావే శంలో ఎస్పీ గారు ముఖ్యంగా తీవ్రమైన పాత పెండింగ్ కేసులు ,సాధారణ కేసులు, ఎన్.డి.పి.ఎస్ కేసులు, దొంగతనం కేసులు, రోడ్డు ప్రమాదాలు, సాధారణ మరణాలు, పెండింగ్ నాన్ బెయిల బుల్ వారెంట్స్, ఎన్ఫోర్స్మెంట్ తదితర కేసులను సమీక్షించారు.
పోలీస్ స్టేషన్ల వారీగా పాత పెండింగ్ కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నమోదైన కేసుల్లో నేరస్తుల అరెస్టు, కేసు దర్యాప్తు తీరుతెన్నులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి, ఆయా కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలీస్ స్టేషన్ల వారీగా దర్యాప్తు లో ఉన్న పెండింగ్ కేసులు తగ్గించుకోవాలని, వీలైనంత త్వరగా పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలని, అరెస్టులు, చార్జ్ షీట్లు, సమన్లు పెండింగ్ లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, నమోదైన కేసులలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాలలో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలన్నారు. కేసులకు సంభందించిన అన్ని వివరాలను సీసీటీఎన్స్ లో పొందుపర్చాలన్నారు. దొంగతనం నేరాల్లో నిందితు లను త్వరగా పట్టుకోని ప్రాపర్టీ రికవరీ శాతాన్ని పెంచాలని, దొంగతనాలు, దోపిడీలు, చైన్ స్నాచింగ్ తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, రాత్రి సమయంలో రెగ్యులర్ బీట్లతో వాహనాల తనిఖీలు చేసి కట్టడి చేయాలని, నేర నియంత్రణకు విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాల నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ ద్వారా రోడ్డు ప్రమాద డేటాను విశ్లేషించి, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని, వాహన తనిఖీలు చేపట్టి ఎం.వి.చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తూ, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించేలా చేయాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ లునిర్వహించాలని, బహిరంగ/పబ్లిక్ ప్రదేశాల్లో మద్యం సేవించేవారిపై చర్యలు తీసుకోవాలని, న్యూసెన్స్/ పెట్టి కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో గుర్తుతెలియని మృతదేహాలు, కారణం తెలియని మరణం కేసులు, అనుమానాస్పద మృతి కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఆయా కేసుల్లో అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి పూర్తిస్థాయిలో సాక్ష్యాధారాలు సేకరించాలని, ఆర్ఎఫ్ఎస్ఎల్, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులను త్వరిత గతిన తెప్పించుకుని పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే నాన్ బైలబుల్ వారెంట్స్ పెండింగ్ లేకుండా చూసుకోవాలని, వారెంట్ లు సంబంధిత వ్యక్తులకు సర్వ్ చేసి గౌరవ కోర్టుల ముందు హాజరయ్యేలా చూడాలని, కోర్టులు జారీ చేసిన నాన్ బైలబుల్ వారెంట్ లు ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో జాబితా రూపొందించి ప్రత్యేకంగా టీమ్స్ ఏర్పాటుచేసి త్వరితగతిన ఎగ్జిక్యూట్ చెయ్యాలని ఆదేశించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్ట పరమైన చర్యల గురించి, సైబర్ నేరాలపై ప్రజలు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. పేకాట, కోడి పందేలు మరియు చట్టవ్యతి రేక/అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి కట్టడి చెయ్యాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా గ్రామసందర్శన చేసి చెడు నడతకలిగిన వ్యక్తుల యొక్క స్థితిగతులను తనిఖీ చెయ్యాలని, పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, గ్రామాలలో ఎంట్రీ మరియు ఎగ్జిట్ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు.ఫ్రెండ్లీ పోలీసిం గ్ విధానాన్ని పాటిస్తూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మెలిగి వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని, మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలని సూచించారు.

# నల్లగొండ జిల్లా నూతన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడుగా ధీరావత్ వీరన్న నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక

**ఇక విద్యార్థి సమస్యలపై బలమైన ఉద్యమాలను ఉధృతం చేస్తాం..**



**నల్లగొండ 24 ఫిబ్రవరి,( న్యూస్ 9 ) :**నల్లగొండ జిల్లా 45వ మహాసభల్లో ఈనెల19,20 తేదీల్లో జరిగిన ఎస్ఎఫ్ఐ నూతన జిల్లా కమిటీని 28 మంది సభ్యులతో ఎన్నుకోవడం జరిగింది అందులో నుండి ఆఫీస్ భేరర్స్ గా 10 మంది,జిల్లా కమిటీ సభ్యులుగా 18 మందితో నూతన నల్లగొండ జిల్లా కమిటీ ఎన్ను కోవడం జరిగిందని ఈ కమిటీలో దామరచర్ల మండలం నుండి విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ మారుమూల గ్రామం మంగళ్ దుబ్బ తండా నుండి వచ్చి మండల కార్యదర్శి గా,డివిజన్ ఉపాధ్యక్షుడిగా అనేక విద్యార్థి సమస్యల పరిష్కారం తోపాటుగా విద్యా రంగాల్లో సమస్యలపై సమరసిలి పోరాటాలు, ప్రభుత్వ విద్య పరిరక్షణకై పరిష్కారం కొరకు మరోసారి నల్గొండ జిల్లా కమిటీ సభ్యుడుగా నిర్మించడం జరిగిందని,అలాగే నల్గొండ జిల్లా విద్యార్థి సమస్యలపై ఉద్యమాలను ఉధృతం చేయడానికి ప్రజాతంత్ర బాధ్యులు నామీద నమ్మకంతో బాధ్యతలు అప్పగించడం సంతోషకరమని అన్నారు.అదే విధంగా మిర్యాలగూడ ప్రాంతం నుండి జిల్లా కమిటీ సభ్యులుగా జగన్,సంపత్, నుమాన్,ప్రసన్న ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని భవిష్యత్తులో విద్యార్థి సమస్యలపై బలమైన విద్యార్థి ఉద్యమాలు ఈ నూతన కమిటీ ద్వారా నిర్వహిస్తూ మిర్యాలగూడ నియోజక వర్గంలో బలమైన విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ముందు వరుసలో ఉంచడం కోసం రాజీ లేని అలుపెరగని సమరశీల ఉద్యమాల నిర్వహించడం కోసం మా సర్వశక్తులు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం విద్యార్థుల ప్రయోజనాలకై బలమైన ఉద్యమాలకు కేటాయిస్తూ విద్యారంగా సమస్యలు,పెండింగ్ లోనున్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ 8,350 కోట్ల రూపాయలను వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండు చేస్తూ,అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం,వసతి భవనాలు కల్పించి వారి ఆకలి తీర్చాలని అదేవిధంగా హాస్టల్ లో ఉన్నటువంటి విద్యార్థులకు ఉడికి ఉడకని అన్నంతో పాటుగా నీల సాంబార్ నేటి రోజుల్లో విద్యార్థులకు కడుపు నింపుతుందని ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వంలో గడుస్తున్నటువంటి పరిస్థితి కనిపిస్తుందని కావున తక్షణమే ఈ సమస్యలన్నింటి పరిష్కారం కోసం భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బలమైన ఉద్యమాల నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

# కారంపూడి మండలంలో జోరుగా టీడీపీ నేతలు పట్టభద్రుల ఎన్నికల ప్రచారం

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:**
-కారంపూడి మండలంలోని పేట సన్నిగండ్ల, కారంపూడి, కాచవరం, ఇనపరాజు పల్లి, గాదెవారి పల్లి, చిన్న కొదమగుండ్ల, పెద్ద కొదమండ్ల , కాకాని వారి పాలెం , గ్రామంలో సోమవారం పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ప్రచారాన్ని టీడీపీ నేతలు నిర్వహించారు. పలు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో, మోడల్ స్కూల్, రైతు భరోసా సచివాలయాలలో, ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఓటర్ల ను స్వయంగా కలసి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన 8 నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. రానున్న రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి పనులను గురించి వారికి తెలిపి, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు తమ మొదటి ప్రాధాన్యత



ఓటును వేసి మద్దతు పలకాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో చప్పిడి రాము, గోళ్ల సురేష్ యాదవ్, పంగులూరి లక్ష్మయ్య, చిరుమామిళ్ల శ్రీను, కోదాడ ప్రభాకర్, అడిగొప్పల మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు వ్యూహంపై చర్చ



**విశాఖపట్నం : :** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన పాకలపాటి రఘువర్మ విజయానికి శ్రేణులను సమాయత్తం చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఎం.వి.పి. కాలనీలోని గంటా నివాసానికి వచ్చిన ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవితో ఎన్నికల్లో విజయానికి అనుసరిం చాల్సిన వ్యూహం గురించి ఆయన చర్చించారు. ఈనెల 27 న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం తీరు, ఉపాధ్యాయుల మద్దతు, క్షేత్రస్థాయిలో పరిస్థితులను గంటాకు చిరంజీవి వివరిం చారు. అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిగా రఘువర్మ అభ్యర్థిత్వం పట్ల ఉపాధ్యాయుల్లో సానుకూలత ఉందని గంటా అన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యా రంగం అభివృద్ధికి తీసుకుం టున్న చర్యలను ఉపాధ్యాయులు స్వాగతిస్తున్నారని పేర్కొన్నారు. ఓటర్లను స్వయంగా కలిసి ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్న తీరు వివరించాలని గంటా సూచించారు.

## వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలుగా పేడాడ రమణి కుమారి నియమితులైన



**విశాఖపట్నం :** కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు,మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ని,శాసనమండలి సభ్యురాలు మరియు వైఎస్ఆర్సి పి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి వరుదు కళ్యాణి ని,గాజువాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ని,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కె.కె రాజుని మరియు గాజువాక నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపరు. ఈ కార్యక్రమంలో గాజు వాక నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు పల్ల చిన్నతల్లి ,రోజా రాణి,లావణ్య,స్వాతి ,పావని,బుజ్జమ్మ,శ్రీదేవి, గోవింద్,ధర్మాన శ్రీను,బుజ్జి,రాజు,పెంటరావు,రాము, పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రధానిగా సేవలందిస్తున్న కింగ్ జార్జ్



**విశాఖపట్నం : :**కింగ్ జార్జ్ లో ఆసుపత్రికి వైద్య సేవల నిమిత్తం వచ్చే రోగులకు పౌష్టికాహారంతో ఉన్న భోజనాన్ని అందిస్తున్నామని ఆసుపత్రి హెడ్మినిస్ట్రేటర్ బివి రమణ తెలిపారు. సోమవారం ఆస్పత్రిలోని ఎస్ 5 వార్డు వద్ద రోగులకు అందిస్తున్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రోగులు వారి సహాయకుల నుంచి ప్రభుత్వం అందజేస్తున్న భోజనం ఏ విధంగా ఉందని విషయంపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగానే ఆయన రోగులకు సరఫరా చేస్తున్నా భోజనాన్ని రుచి చూశారు. గర్భిణీలుతో పాటు ఇతర సాధారణ రోగులకు కూడా సకాలంలో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అం దించాలని చీఫ్ డైటీషియన్ రమణమూర్తికి ఆదేశించారు. రోగులు కూడా భోజనం నాణ్యత విష యంలో సంతృప్తి వ్యక్తం చేసినట్లు అడ్మినిస్ట్రేటర్ బివి రమణ తెలిపారు. మెనూ ప్రకారం రోగు లకు రోజువారి నాణ్యత ప్రమాదం పాటిస్తూ అల్పాహారం భోజనం అందిస్తున్నామని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి...



**దామరచర్ల 24 ఫిబ్రవరి, ( న్యూస్ 9 ) :** నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వాడపల్లి సమీపంలో గల లారీ యార్డు వద్ద సోమ వారం ఉదయం ఆంధ్రప్రదేశ్ పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం శ్రీనగర్ గ్రామానికి చెందిన శంకరశెట్టి వెంకట చంద్రశేకర్ రావు 38 సంవత్సరాల గల యువకుడు తండ్రి నర్సింహారావు వృత్తిరీత్యా లారీ డ్రైవరుగా జీవనం కొనసాగిస్తున్నాడని అతడు తన యొక్క ద్విచక్ర వాహనంపై వ్యక్తిగత పని నిమిత్తం దామర చర్లకు వెల్లుతున్న సమయంలో హర్యాన ధాబా వద్దకు వచ్చే సరికి అదే సమయంలో అతనికి వెనుక నుండి ఒక లారీ అతివేగంగా, అజాగ్రతగా నడుపుతూ లారీ డ్రైవర్ టక్కర్ ఇవ్వడంతో రోడ్డు ప్రమాదానికి గురై అతని ఛాతీ మీది నుండి లారీ వెళ్ళగా అతడు అక్కడికక్కడే చనిపోయినాడని ఈ విషయంలో వాడపల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ పి.హరినాథ్ సంఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేయడం జరిగింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మహాశివరాత్రి వేళ శ్రీశైలంకు వెళ్లే భక్తులకు బిగ్ అలర్ట్..

**శ్రీశైలం:**మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల కోసం శ్రీశైలం సిద్ధమైంది. ఇప్పటికే ప్రభుత్వం ఉత్సవాల ఏర్పాట్ల పై సమీక్ష చేసింది. పెద్ద సంఖ్యలో తరలి రానున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక.. భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసు అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్గాలు.. పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసారు. ఇక, శ్రీశైలం కు వచ్చే భక్తులకు పోలీసులు కీలక సూచనలు చేసారు.బ్రహ్మోత్సవాల వేళశ్రీశైలంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల వేళ భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా.. తాజా నిర్ణయాలకు సహకరించాలని పోలీసు అధికారులు భక్తులు సూచనలు చేసారు.క్షేత్రానికి వచ్చే వాహనాల కోసం శిఖరం వద్ద నుంచి ముఖద్వారం, సాక్షి గణపతి, హటకేశ్వరం, రామయ్య టర్నింగ్ టోల్‌గేట్, శ్రీశైలంలోని పరిసర ప్రాంతాలు, శ్రీశైలం ముఖద్వారం నుంచి సున్నిపెంట, లింగాలగట్టు, తెలంగాణ బోర్డర్ వరకు



ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా సుమారు 800 మందిని ట్రాఫిక్ నియంత్రణ కోసం సిబ్బందిని నియమించారు.ప్రత్యేక ఏర్పాట్లురద్దీ నియంత్రణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. ఎక్కడ ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం, అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎనిమిది డ్రోన్ కెమెరాలతో నిఘా సిబ్బంది మోహరించారు. ముఖ్య కూడళ్లలో పికెట్స్ ఏర్పాటు చేశారు. ఇక క్షేత్రానికి వచ్చే భక్తులు పలు సూచనలు పాటించా లని పోలీసు ఉన్నతాధికారులు కోరారు. దోర్నాల నుంచి శ్రీశైలం వరకు ఘాట్‌రోడ్డు కారణంగా వాహనాల్లో వచ్చే సమయంలో నైపుణ్యం ఉన్న డ్రైవర్లను వెంట తీసుకురావాలని సూచించారు. భారీ గూడ్స్ వాహనాలు శ్రీశైలం వరకు అనుమతి ఉండదని అధికారులు స్పష్టం చేశారు. ముఖ్యం గా సాక్షి గణపతి రామయ్య టర్నింగ్ వద్ద రోడ్డుకు ఇరువైపులా వాహనాలను నిలుపొద్దని కోరారు.భక్తులకు సూచనలుదీనికి కొనసాగింపుగా ఔటర్ రింగ్ రోడ్డు యజ్ఞశాల ఆంధ్రా, తెలంగాణ, కర్ణాటక, ఇతర బస్సుల కోసం విశాలంగా పార్కింగ్ సిద్ధం చేసారు. ఔటర్ రింగ్ రోడ్డు కొత్త పార్కింగ్ స్థలం వద్ద కార్లు, తేలిక పాటి వాహనాలు నిలిపేందుకు మరో పార్కింగ్ కేటాయించారు. వాహనాల పార్కింగ్ కోసం ఏర్పాటు చేసిన స్థలంలో మాత్రమే వాహనాలను నిలపాలని.. ఎవరైనా రోడ్డుపై వాహనాలు ఆపితే టోయింగ్ యంత్రం ద్వారా తొలగించి.. ఇతర ప్రాంతాలకు తరలిస్తామని పోలీసులు హెచ్చరించారు. రెండు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల రద్దీకి అనుగుణంగా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆలయ అధికారు లు వెల్లడించారు. ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉండటంతో ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ట్రయాంగిల్ లవ్ స్టోరీ.. యువకుడి కోసం ఇద్దరు యువతులు ఆత్మహత్య.. ఒకరు మృతి, మరొకరు సీరియస్

**అనంతపురం :**ప్రేమ గుడ్డిది అని అందరూ అంటుంటారు. కానీ కొన్ని సార్లు ప్రేమ గుడ్డిది మాత్రమే కాదు పిచ్చిది కూడా అని అనిపిస్తుంది. ఇప్పుడు చెప్పబోయే విషయం కూడా ఈ కోవకే చెందుతోంది. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం అయిన వ్యక్తిని ప్రేమించడమే కాకుండా.. పెళ్లి చేసుకోవాలంటూ ఇద్దరు యువతులు ఒత్తిడి తెచ్చారు. అందుకు ఒప్పుకోలేదని ఆత్మహత్యాయత్నం చేశారు. వీరిలో ఒకరు మృతి చెందగా.. మరో యువతి పరిస్థితి విషమంగా ఉంది. ఈ దారుణ ఘటన అనంతపురం జిల్లాలో చోటు చేసుకోగా.. సూసైడ్ అటెంప్ట్ చేసిన ఇద్దరు యువతుల్లో ఒకరికి అల్రెడీ పెళ్లి జరగడం మరింత షాక్ కి గురి చేస్తోంది.ఈ ఘటనకి సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. జిల్లాలోని బత్తలపల్లి మండలం గరిసినపల్లెకు చెందిన దివాకర్ డిగ్రీ పూర్తి చేసి అనంతపురం లోనే వాహనాలకు లోన్లు ఇచ్చే సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. అతడికి ఇన్‌స్టాగ్రామ్ లో ముదిగుబ్బకు చెందిన షేక్ రేష్మాతో పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత ఇద్దరు ప్రేమించుకున్నారు. అయితే ఈ విషయం అమ్మాయి ఇంట్లో తెలియడంతో ఆమెకు వేరే వ్యక్తితో పెళ్లి చేశారు.కానీ రేష్మా భర్తను వదిలేసి నెల రోజులకే సొంత ఊరికి వచ్చేసి మళ్లీ దివాకర్‌ను కలవడం ప్రారంభించింది. మరోవైపు దివాకర్ తన చెల్లి స్నేహితురాలు, కణేకల్లు మండలం యర్రగుంటకు చెందిన శారదతో కూడా పరిచయం పెంచుకున్నాడు.



ఆమె ప్రస్తుతం అనంతపురంలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చదువుతూ గుల్జార్ పేటలోని ఓ హాస్టల్‌లో ఉంటోంది. ఈమెను కూడా వీలున్నప్పుడు ప్రేమను కొనసాగిస్తున్నాడు దివాకర్.అయితే దివాకర్ తనతో పాటు శారదను కూడా ప్రేమిస్తున్నట్టు రేష్మా గుర్తించింది. ఇదేంటని దివాకర్‌ను ప్రశ్నించగా.. గత కొద్ది రోజులుగా ఈ విషయం పైనే వారి ముగ్గురి మధ్య గొడవ జరుగుతోంది.ఈ క్రమంలోనే ముగ్గురు మరోసారి సమావేశం అవ్వగా ఇద్దరు యువతులు పెళ్లి చేసుకోవాలని దివాకర్ ను కోరారు. అందుకు అతను నిరాకరించడమే కాకుండా అక్కడి నుంచి వెళ్ళిపోయాడు. దీంతో మనస్తాపం చెందిన యువతులు మోసపోయామని భావించారు.వెంటనే నగరంలోని ఆర్టీవో కార్యాలయం ఆవరణలోకి వెళ్లి ఇద్దరు యువతులు పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. వెంటనే స్థానికులు గమనించి వారిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శారద చనిపోగా.. రేష్మా పరిస్థితి విషమంగా ఉన్నట్టు చెబుతున్నారు. యువతుల కుటుంబ సభ్యులా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. దివాకర్ ను కఠినంగా శిక్షించాలని మహిళా సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# పరగడుపున ఈ ఆహారాలు అస్సలే తినొద్దు... తింటే జరిగేదిదే!



చాలామంది ప్రతిరోజూ ఉదయం నిద్ర లేచిన తర్వాత పరగడుపున ఏం తినాలి? ఏం తినకూడదు? అనేది తెలుసుకోకుండా ఆహారాన్ని తీసుకుంటారు. పరగడుపున తీసుకునే ఆహారం విషయంలో కచ్చితంగా జాగ్రత్తలు పాటించాలని వైద్యులు చెబుతు న్నారు. ఒకవేళ జాగ్రత్తలు తీసుకోకుండా పరగడుపున ఏది పడితే అది తింటే అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. ఇక పరగడుపున మనం తినకూడని ఆహార పదార్థాలు ఏంటి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం.
పరగడుపున ఈ ఆహారాలు తీసుకోకూడదుపరగడుపున మనం ఉప్పు, కారం, మసాలాలు ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోకూడదు. ఖాళీ కడుపుతో ఈ ఆహారాన్ని తీసుకుంటే గుండెల్లో మంటగా ఉంటుంది. ఇది మనకు ఇబ్బందిని కలిగిస్తుంది. ఇక పరగడుపున మనం పుల్లగా ఉండే సిట్రస్ ఫ్రూట్స్ తీసుకోకూడదు. నిమ్మ, నారింజ వంటి వాటిని పరగడుపున తీసుకుంటే గ్యాస్ సమస్య వస్తుంది.చాలా మంది ఉదయాన్నే కాఫీ, టీలు తాగుతూ ఉంటారు. పరగడుపున ఎలాంటి ఆహారం తినకుండా కాఫీ, టీలు తాగితే కూడా ఎసిడిటీ సమస్య వస్తుంది. అది మిమ్మల్ని ఇబ్బంది పెడుతుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో పొరపాటున కూడా శీతల పానీయాలు తీసుకోకూడదు. వీటిలో ఉండే కార్బోనేటెడ్ గ్యాస్ మనకు పొట్ట ఉబ్బరాన్ని కలిగిస్తుంది.తీపి పదార్థాలు పరగడుపున తింటే జరిగేదిదేపరగడుపున పొరపాటున కూడా తీపి పదార్థాలు తీసుకోకూడదు. ఒకవేళ ఉదయం ఆహారంలో భాగంగా మొదట తీపి పదార్థాలు తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి జీర్ణాశయంలో ఉన్న ఎంజైములు బద్ధకంగా మారుతాయి. దీనివల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి.

# మహాశివరాత్రి వేడుకలకు ఘనంగా ధనమల్లయ్య ముస్తాబు

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**కారంపూడి మండలం,ఒప్పిచర్ల గ్రామ శివారులోని నల్లమల్ల అడవి ప్రాంతంలో ఈ నెల 26 జరగబోయే మహాశివరాత్రి వేడుకలు పురస్కరించుకొని ధన మల్లయ్య ఘనంగా ముస్తాబయ్యారు. కారంపూడి మండలం లో చారిత్రాత్మకమైన దేవాలయం అంటే ధన మల్లయ్య అని మండల ప్రజలు చెప్పుకుంటారు. నల్లమల అడవిలో ధనమల్లయ్య స్వయంభూగా వెలిసి అభిషేకాలను స్వీకరిస్తున్నారు. ఒప్పిచర్ల గ్రామ ప్రజల సహకారంతో ధనమల్లయ్య దేవాలయం మరింతగా అభివృద్ధి చెందింది. ధనమల్లయ్య స్వామి వారి దేవాలయానికి పురాతనప్రాముఖ్యత ఉంది. దేవాలయం ముందు ఉన్న కోనేరులో కొండల్లో ఉన్న కోనేరులన్నీ ఎండిపోయిన కూడా దేవాలయంలో కోనేరు మాత్రం. ఎప్పుడు నిండుకుండలా ఉంటుంది. నల్లమల్లకొండల్లో జీవిస్తున్న జంతువులన్నీ ఎండాకాలంలో ఆ కోనేరులోకి వచ్చి దాహం తీర్చుకొని వెళ్లిపోతాయని గ్రామ ప్రజలు చెప్పుకుంటారు. ఒప్పిచర్ల గ్రామం నుండి ఐదు కిలోమీటర్ల దూరం దేవాలయం



ఉండటంతో గ్రామ ప్రజల సహకారంతో దేవాలయం కు వచ్చే భక్తులకు రవాణా సౌకర్యం ఫ్రీగా గ్రామ ప్రజలు కల్పించారు. అలాగే మహాశివరాత్రి రోజున జరిగే భారీ అన్నదానికి కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తారు. దేవాలయం కొచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు.. నూతనంగా రహదారిని



కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ధన మల్లయ్య స్వామి దేవాలయంకి కార్తీక, మాఘ మాసల్లో భక్తులు ఎక్కువగా వచ్చి అభిషేకాలు, పొంగళ్ళు వండి తమ మొక్కుబళ్ళు తీర్చుకుంటారు. అలాగే మహాశివరాత్రి వేడుకలు పురస్కరించుకొని శివరాత్రి రోజున ఘనంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తారు.

# మూడు రోజుల పాటు మద్యం బంద్.. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..

**నిజామాబాద్:**తెలంగాణలో మూడు రోజుల పాటు మద్యం బంద్ కానుంది. వైన్ షాపులు, కల్లు దుకాణాలు, రెస్టారెంట్స్‌కు వాటికి అనుబంధంగా ఉన్న బార్‌లు మూసివేయనున్నారు. తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో మద్యం అమ్మకాలను నిషేదిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆంక్షలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దీంతో ఏడు ఉమ్మడి జిల్లాల పరిధిలో మద్యం అమ్మకాలకు నిలిచిపోనున్నాయి.ఉమ్మడి మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్ - కరీంనగర్, ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోకవర్గం. వరంగల్-ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గాలకు పోలింగ్ జరగనుంది. ఈ మూడు ఎమ్మెల్సీల పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం జనవరి 29న షెడ్యూల్ విడుదల చేసింది. ఈనెల 27న ఉ.8 - సా.4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. మొత్తం 191 మండలాల పరిధిలో 200 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు



చేశారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు కేసుకోకుండా చర్యలు చేపట్టారు.శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో సైబరాబాద్ పరిధిలో ఫిబ్రవరి 25 సాయంత్రం 4 గంటల నుండి ఫిబ్రవరి 27 సాయంత్రం 4 గంటల వరకు మద్యం నిషేధం అమల్లో ఉంటుంది. కొల్లూరు , ఆర్సీ పురం పోలీస్ స్టేషన్ల పరిధిలోని కూడా ఈ ఆంక్షలు వర్తిస్తాయి. గ్రాడ్యుయేట్స్ , టీచర్స్ నియోజకవర్గాల నుండి ఎన్నికలు సజావుగా, శాంతియుతంగా జరిగేలా చూసేందుకు పోలీసులు ఈ నిషేధం విధించారు. ఈ ప్రాంతాల్లోని నివాసితులు మద్యం అమ్మకాలు అనుమతించబడవు కాబట్టి తదనుగుణంగా తమ ప్రణాళికలను చేసుకోవాలని సూచించారు.ఈ గ్రాడ్యుయేట్స్, టీచర్స్ నియోజకవర్గాల నుండి మొత్తం 19 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.200 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహాయ రిటర్నింగ్ అధికారులు 14, ప్రిసైడింగ్ అధికారులు 252, ఎన్నికల అధికారులు 743, సూక్ష్మ పరిశీలకులు 252 మందిని ఎన్నికల సంఘం నియమించింది. ఈ ఎన్నికల్లో మొత్తం ఓటర్ల సంఖ్య 25,797. వీరిలో పురుషులు-15,483, మహిళలు-10,314 మంది ఉన్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి జరుగుతుంది.

# టన్నెల్ లో చిక్కుకున్న వారికోసం రంగంలోకి ర్యాట్ హెూల్ మైనర్లు

**మహబూబ్ నగర్ :**మహబూబ్ నగర్ జిల్లా శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ టన్నెల్ కుప్పకూలిన ఘోర ప్రమాద ఘటనలో 8 మంది కార్మికులు సొరంగంలోనే చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. ఈ ఘటన జరిగి 48 గంటలు దాటినా ఇప్పటివరకు సొరంగంలో చిక్కుకున్న వారి ఆచూకీ లేదు. సొరంగంలో చిక్కుకున్న కార్మికులను బయటకు తీసుకురావడానికి ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్, ఆర్మీ , సింగరేణి బృందాలు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలించలేదు.రంగంలోకి ర్యాట్ హెూల్ మైనర్లుదీంతో ఇప్పుడు ర్యాట్ హెూల్ మైనర్లు రంగంలోకి దిగుతున్నారు. ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా వచ్చిన ఆరుగురు ర్యాట్ హెూల్ మైనర్లు టన్నెల్లో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను బయటకు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ టీం 2023లో ఉత్తరకాశి సొరంగం దుర్ఘటన జరిగినప్పుడు 27 రోజుల సుదీర్ఘ ప్రయత్నాల తర్వాత ఒకే ఒక్క రోజులో 41 మందిని బయటకు తీసుకువచ్చారు.ఛీ ఛీ.. హైదరాబాద్‌లో ప్రైవేట్ ట్రావెల్స్ బస్ డ్రైవర్ పాడు పని.. చూస్తేనే వాంతులు



ఖాయంపక్క నుండి రంధ్రం చేసి లోపలికి వెళ్ళే ఎక్స్పర్ట్ లుఇట్లాంటి అతి క్లిష్టమైన పరిస్థితులలో పనిచేయగలిగిన ర్యాట్ హెూల్ మైనర్ లను టన్నెల్లో చిక్కుకున్న వారిని కాపాడడం కోసం రంగంలోకి దింపారు. అయితే లోపలికి వెళ్తే తప్ప పరిస్థితి ఏంటో చెప్పలేమని వారు చెప్తున్నారు. వీరు ఒక చిన్న రంధ్రాన్ని చేసి పక్కనుంచి తవ్వుకుంటూ లోపలికి వెళ్లి ఖచ్చితమైన దారి తెలుసుకున్న తర్వాత అదే రంధ్రాన్ని పెద్దది చేస్తూ బయటకు వచ్చేలా చేస్తారు.ర్యాట్ హెూల్ మైనర్లు అయినా లోనికి వెళ్తారా? ఇది చాలా ప్రమాదకరమైన ఎక్స్పరిమెంట్ కావడంతో దీనిని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిషేధించింది. ఇందులో టీం సభ్యుల ప్రాణాలకు కూడా ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంటుంది. అయితే కొన్ని రాష్ట్రాలలో తప్పనిసరి పరిస్థితులలో ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. సొరంగం మట్టి, రాళ్ళ నీటిని పరిశీలించి లోపలికి రంధ్రం చేసుకుంటూ వెళ్ళగలరా లేదా అనేది ఈ టీం అంచనా వేస్తారు.అవిశ్రాంతంగా వారిని వెలికి తీసేందుకు కృషిఏది ఏమైనా టన్నెల్లో చిక్కుకున్న వారిని బయటకు తీసుకు రావడం కోసం రకరకాల ప్రయత్నాలు జరుగుతున్నాయి. టన్నెల్ లో చిక్కుకున్న వారి కోసం అవిశ్రాంతంగా పని చేస్తున్నారు. మంత్రులు సహాయక చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అయితే సొరంగంలో 8 మంది కార్మికులు చిక్కుకుపోయి రెండు రోజులు దాటిన నేపథ్యంలో వారు అవుతుంది.

# నాలుగేళ్లుగా లవ్.. ఆ పనికి ఒప్పుకోలేదని 16 ఏళ్ల ప్రియుడు ఏం చేశాడంటే!

**నిర్మల్:**నాలుగేళ్లుగా మీ అమ్మాయిని ప్రేమిస్తున్నాను.. మీరు ఒప్పుకుంటే పెళ్లి చేసుకుంటాను అని.. ప్రియురాలి తండ్రికి ఓ ప్రియుడు ప్రపోజల్ పెట్టాడు. సాధారణంగా ఈ తరహా ఘటనల్లో అబ్బాయి జాబ్, కుటుంబం, ఆస్తితో పాటు పలు విషయాలను ఎంక్వైరీ చేసి అయితే ఒకే లేదంటే లేదు అని చెబుతుంటారు. కానీ ఇప్పుడు చెప్పబోయే స్టోరీలో మాత్రం పెళ్ళికి ప్రాబ్లంగా మారింది వయస్సు.ఎస్.. ఇక్కడ ఆ ప్రపోజల్ పెట్టిన అబ్బాయి వయస్సు 16 ఏళ్లు. ఇదే ట్విస్ట్ అనుకుంటే ఆ అబ్బాయి నాలుగేళ్ల నుంచి ప్రేమిస్తున్నా అని చెప్పడం ఇంకా పెద్ద ట్విస్ట్. పెళ్లి చేసుకోవాలనుకున్న బాలిక వయస్సు కూడా 16. ఆ బాలుడి పిల్లతనం అర్థం చేసుకున్న అమ్మాయి తండ్రి.. ఆ అబ్బాయిని ఏం అనకుండా.. పెళ్లీడు వచ్చాక చూద్దాం అని చెప్పి పంపించేశాడు. అయితే ఆయన చేసిన పెద్ద తప్పు అదే అయ్యింది. పిల్లతనం అనుకుంటే ఆ పిల్లాడిలో రాక్షసుడు ఉన్నాడని ఆలస్యంగా బయట పడింది. పెళ్లికి అంగీకరించలేదనీ బాలిక తండ్రిపై పగ పెంచుకున్న బాలుడు. పెద్దాయన అడ్డుతొలగించుకోవాలని అనుకొని హత్యాయత్నం చేయడం కలకలంగా మారింది. ఈ షాకింగ్ ఘటన నిర్మల్ జిల్లాలో చోటు చేసుకుంది.ట్రయాంగిల్ లవ్ స్టోరీ.. యువకుడి కోసం ఇద్దరు యువతులు ఆత్మహత్య.. ఒకరు మృతి, మరొకరు సీరియస్ "ట్రయాంగిల్ లవ్ స్టోరీ.. యువకుడి కోసం ఇద్దరు యువతులు ఆత్మహత్య.. ఒకరు మృతి, మరొకరు సీరియస్ "పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్‌లో నివాసం ఉంటున్న ఓ బాలుడు మేస్త్రీగా పని చేస్తున్నాడు. బాలుడు నివసిస్తున్న అదే కాలనీకే చెందిన మరో బాలిక వద్దకు వెళ్లి నాలుగేళ్లుగా తనను ప్రేమిస్తున్నానని చెప్పాడు. పెద్దలకు చెప్పి



పెళ్లి చేసుకుందామని బాలికను అడుగగా ఆమె అంగీకరించలేదు. దీంతో నేరుగా బాలిక తండ్రి వద్దకు వెళ్లి తమకు పెళ్లి చేయమని అడిగాడు. బాలుడి మాటలకు విస్తుపోయిన బాలిక తండ్రి ఇద్దరి వయసు చిన్నదేనని, పెళ్లి వయసు వచ్చాక మాట్లాడదామని నచ్చజెప్పి పంపించేశాడు.ఈ క్రమంలోనే ఆయనపై కోపం పెంచుకున్న బాలుడు వైఎస్ఆర్ కాలనీకి చెందిన మహ్మద్ తౌసిఫ్ ఉల్లాతో కలిసి హత్యకు ప్లాన్ చేశాడు. శనివారం అర్ధరాత్రి బాలిక ఇంటికి వెళ్లి నిద్రిస్తున్న బాలిక తండ్రిపై కత్తెరతో దాడిచేసి, పలుమార్లు పొడిచి పారిపోయాడు. తీవ్రంగా గాయపడటంతో కుటుంబ సభ్యులు ఆయనను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు.ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు బాలుడితోపాటు, అతడికి సహకరించిన మహ్మద్ తౌసిఫ్ ఉల్లాను అరెస్టు చేశారు. నిందితులను కోర్టు ఎదుట హాజరుపరిచి అనం తరం రిమాండుకు తరలించినట్టు నిర్మల్ సబ్ డివిజన్ ఏఎస్పీ రాజేశ్‌మీనా, పట్టణ సీఐ ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు.

# గోవా సీఎం పవన్ కల్యాణ్ - అంబటి రియాక్షన్

**అమరావతి :** ఏంటి టైటిల్ చూసి షాక్ అయ్యారా? ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గోవా సీఎం ఎలా అయ్యారని తికమక పడుతున్నారా? అదంతా వైసీపీ రియాక్షన్ అండీ బాబు.. జగన్ జర్మనీ వెళ్లాలంటూ జనసేనాని పవన్ పేల్చిన మాటల తూటాలు ప్రతిపక్షం వైసీపీని తీవ్రంగా తాకాయనిపిస్తోంది. పవన్ కామెంట్స్ చేసిన వెంటనే రంగంలోకి దిగిపోయింది వైసీపీ. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే మాజీ మంత్రి అంబటి రాంబాబు డిప్యూటీ సీఎం కామెంట్స్ కు కౌంటర్ గా ఎక్స్ లో ట్వీట్ చేశారు.ప్రతిపక్ష హోదా కావాలంటే జగన్ పార్టీ జర్మనీ వెళ్లడం ఒక్కటేనంటూ చమత్కరించి ఆ పార్టీని ఉలికిపాటుకు గురిచేశారు పవన్. ఆయన అలా మాట్లాడి కారెక్కారో లేదో.. టీవీ చానళ్లు, సోషల్ మీడియా ఫ్లాట్ ఫాంల్లో సేనాని కామెంట్స్ వైరల్ అయ్యాయి. దీంతో ఏమాత్రం ఆలస్యం చేయని వైసీపీ వెంటనే రంగంలోకి దిగింది. మా పార్టీని, అధినేతను అంతమాట అంటారా? అంటూ పవన్ పై రివర్స్ అటాక్ స్టార్ట్ చేసింది.ఏపీలో 21 సీట్లు గెలుచుకున్న జనసేనాని పవన్ కూటమిలో రెండో పెద్ద పార్టీ నేతగా డిప్యూటీ




సీఎం హోదా అనుభవిస్తున్నారు. అయితే ఆయనకు వచ్చిన సీట్లతో సీఎం అవ్వడం కష్టమని అటాక్ చేస్తున్న వైసీపీ.. పవన్ సీఎం అవ్వాలంటే గోవా వెళ్లాలని సలహా ఇచ్చింది. ఇలా పవన్ పై ప్రతీకారం తీర్చుకున్న వైసీపీ తగ్గేదేలే అంటూ సంకేతాలిచ్చింది. మాటకు మాట అన్నట్లు అంబటి చేసిన ట్వీట్ క్షణాల్లోనే వైరల్ అయింది. అయితే ఈ ఫన్నీ కామెంట్స్ ఏపీ రాజకీయ రంగ స్థలంపై కొత్తగా అనిపిస్తున్నాయి. గతంలో పరుష పదజాలం.. తిట్ల దండకం.. సవాళ్లు, ప్రతిసవాళ్ల నడుమ సాగే సభలో ఇప్పుడు అలాంటి సీన్స్ కనిపించడం లేదు. ప్రతిపక్షం సభను బహిష్కరించడం వల్ల అధికార పక్షం మాత్రమే అసెంబ్లీలో కనిపిస్తోంది. ఇక సభ వెలుపల అక్కడక్కడా మాటలయుద్ధం కనిపిస్తున్నా, గతంలో ఉన్నంత రేంజ్ లేదని అంటున్నారు. ఇక పరుష వ్యాఖ్యల స్థానంలో ఫన్నీ కామెంట్స్ ఇటీవల ఎక్కువ /య్యాయి. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీని పరామర్శించే సమయంలో కూడా వైసీపీ అధినేత జగన్ సీఎం చంద్రబాబు అందంపై కామెంట్లు చేశారు.ఆయన వెళ్లిన సందర్భం ఏదైనా.. ఫన్నీగా కాసేపు మాట్లాడటం రాజకీయంగా ఆసక్తిరేపింది. దీనిపై విమర్శలు, ప్రతివిమర్శలు ఎలా ఉన్నా అందచందాలకు కూడా రాజకీయాల్లో స్థానం ఉంటుందా? అనే చర్చ జరిగింది. ఇక ఇప్పుడు జగన్ జర్మనీ వెళ్లిపోవాలని పవన్ సలహా ఇస్తే.. పవనే గోవా సీఎం అవుతారంటూ ఎదురుదాడి చేసిన వైసీపీ వ్యంగ్యాన్ని అంతా కొత్తగా చూస్తున్నారు.

# ఎవరి టెక్నిక్ వారిది.. తప్పించుకున్న వైసీపీ ఎమ్మెల్యేలు




**అమరావతి :** దేనికైనా టెక్నిక్ అవసరం.. రాజకీయాల్లోనూ టెక్నిక్ ఉండాలని తాజాగా ఏపీ అసెంబ్లీ నిరూపించింది. సభకు వరుసగా 60 రోజులు రాకపోతే అనర్హత వేటు వేస్తామనే టెక్నికల్ పాయింటుతో ప్రతిపక్షాన్ని బెదిరిస్తున్న కూటమి ప్రభుత్వ వ్యూహాన్ని.. అదే టెక్నికుతో ప్రతిపక్ష వైసీపీ తిప్పికొట్టింది. ఎవరికీ అంతుబట్టని విధంగా ఈ టెక్నికల్ పొలిటికల్ ఫైట్ ఆసక్తి పుట్టిస్తోంది.ఏపీ బడ్జెట్ సమావేశాలకు హాజరుకావాలా? వద్దా? అనే ఊగిసలాట మధ్య సభకు హాజరవ్వాలని షాకింగ్ డిసిషన్ తీసుకున్న వైసీపీ అధినేత జగన్.. అధికార కూటమికి అంతే షాక్ ఇచ్చారు. జగన్ ను బలవంతంగా సభకు రప్పించి.. అసెంబ్లీలో ఓ ఆట ఆడుకోవాలని చూసిన అధికార పార్టీ ఎమ్మెల్యేలకు తనదైన రాజకీయ వ్యూహంతో చెక్ చెప్పారంటున్నారు. సభకు వచ్చినట్లే వచ్చి.. వాకౌట్ చేయడం ద్వారా తన ముందు అధికార పార్టీ పాచికలు పారవని జగన్ నిరూపించారని అంటున్నారు.ప్రతిపక్ష పార్టీ హాజరుపై కొద్దికాలంగా డైలాగ్ వార్ నడుస్తున్న విషయం తెలిసిందే. స్పీకర్ చైరులో డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు ఉండగా, వైసీపీ నేత జగన్ ను సభలో కూర్చొబెట్టాలని అధికార పార్టీ ఉబలాటపడుతోంది. అయితే తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేగాని సభకు రానంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి భీష్మించుకున్నారు. ఈ పరిస్థితుల్లో జగన్ ను సభకు రప్పించేందుకు టెక్నికల్ అంశాన్ని డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు అస్త్రంగా తీశారు. 60 రోజులు సభకు రాకపోతే చట్టప్రకారం అనర్హత వేటు వేస్తామని హెచ్చరించారు. వైసీపీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేలు అనర్హత ప్రమాదాన్ని ఎదుర్కొకుండా ఉండాలంటే సభకు వచ్చితీరాల్సిందేనని రూలింగ్ ఇచ్చారు. ఇక తన డిప్యూటీ మాటలకు స్పీకర్ కూడా ఎస్.. రఘురామ చెప్పిందే నిజం అన్నట్లు తలూపడంతో రాజకీయం రసకందాయంగా మారింది.అయితే సభకు వెళ్లకుండా అనర్హత వేయించుకుని ఉప ఎన్నికలకు వెళితే నష్టమనే భావన వైసీపీలో కనిపించిందని చెబుతున్నారు. అందుకే ఏ టెక్నికుతో అయితే ప్రభుత్వం ఇబ్బంది పెట్టాలని చూసిందో.. అదే టెక్నిక్ వాడి ప్రభుత్వానికి చెక్ చెప్పాలని వైసీపీ నేతలు నిర్ణయించారు. దీంతో బడ్జెట్ సెషన్సులో ప్రారంభ కార్యక్రమం అయిన గవర్నర్ ప్రసంగానికి హాజరయ్యారు. అంటే టెక్నికల్ గా వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చినట్లే.. దీంతో 60 రోజుల బెదిరింపులకు బ్రేక్ వేసినట్లైంది. అదే సమయంలో ప్రభుత్వ బెదిరింపులకు లొంగిపోయామనే భావన వ్యక్తం కాకుండా.. గవర్నర్ ప్రసంగం ప్రారంభమైన కాసేపటికే వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంతా వాకౌట్ చేశారు. దీంతో పొలిటికల్ టెక్నికుతో వైసీపీ తప్పించుకుందని కూటమి ఎమ్మెల్యేలు విమర్శిస్తున్నారు. ఏదైనా ఏపీలో తాజా టెక్నిక్ పాలిటిక్స్ ఇంట్రస్టింగ్ గా మారాయంటున్నారు.

# వైసీపీకి ప్రతిపక్ష హోదా..సోమిరెడ్డి సలహా

**ఒంగోలు :** రాజన్న వచ్చినాడు..పెల్లి కొడుకు వచ్చి నాడు...ఒక్కసారి ఇలా వచ్చి పోమ్మా మెరుపు తీగ....సింహరాశి సినిమాలోని ఈ పాపులర్ డైలాగ్ మీమ్స్ లో ట్రెండ్ అవుతోంది. ఈ రోజు మీమర్లకు సరిపడా స్టఫ్ ను పులివెందుల ఎమ్మెల్యే జగన్ ఇచ్చి వెళ్లారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు జగన్ సభకు వస్తున్నారని వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి భారీ ఎలివేషన్ ఇచ్చారు. కట్ చేస్తే..11 మంది సభ్యులతో సభకు వచ్చిన జగన్ పట్టుమని 11 నిమిషాలు కూడా లేకుండా వాకౌట్ చేసి మెరుపు తీగలా వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలోనే జగన్ పై టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శలు గుప్పించారు.కేవలం అనర్హత వేటు పడుతుందేమో అన్న భయంతో జగన్ అసెంబ్లీకి వచ్చారని సోమిరెడ్డి ఆరోపించారు. అయితే, జగన్ ఈ ఒక్కరోజే వచ్చి దుమ్మా కొడతారా లేక ఈ బడ్జెట్ సెషన్ జరిగినన్ని రోజులు వస్తారా అన్నది తేలాల్సి ఉందని చురకలంటించారు. ప్రతిపక్ష హోదా దక్కని పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వమని డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. జగన్ కోసం ఏమైనా ప్రత్యేక చట్టం



తీసుకురావాలా అని ప్రశ్నించారు.అయినా, జగన్‌కు మోడీ కాళ్ల మీద పడే అలవాటు ఉందని, ఆ అలవాటుతోనే ఆయన కాళ్ళ మీద పడి అసెంబ్లీలోకి వెళ్లేందుకు, ప్రతిపక్ష హోదా పొందేందుకు చట్టంలో మార్పు చేసి తెచ్చుకో అంటూ సోమిరెడ్డి చురకలంటించారు. వైసీపీ హయాంలో జరిగిన అవకతవకలు బయటకు రాకుండా ఉండేందుకే జగన్ అసెంబ్లీకి దుమ్మా కొడుతున్నారని ఆరోపించారు.ఇక, 40 శాతం ఓటింగ్ ఉన్న తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని వైసీపీ ఎమ్మెల్యే చంద్ర శేఖర్ డిమాండ్ చేయడంపై కూడా నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. అసెంబ్లీలో సభ్యుల సంఖ్యను బట్టి ప్రతిపక్ష హోదా వస్తుందన్న విషయం తెలియని ఎమ్మెల్యేలు వైసీపీకి ఉన్నారని నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అన్న రీతిలో...ప్రజలు, చట్టం, రాజ్యాంగం, అసెంబ్లీ నిబంధనలు ఇవ్వని ప్రతిపక్ష హోదా కావాలని జగన్ డిమాండ్ చేస్తుంటే...ఆ పార్టీ ఎమ్మెల్యేలు అడగడంలో తప్పు లేదని విమర్శిస్తున్నారు.అసెంబ్లీకి 60 రోజులు హాజరు కాకపోతే అనర్హత వేటు పడుతుందని ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. రఘురామ ఇచ్చిన వార్నింగ్ వల్లే జగన్ ఈ రోజు వచ్చి హాజరు వేసి పోయారని సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరుగుతోంది. మరో 60 రోజుల పాటు జగన్ అసెంబ్లీ వైపు చూడరని నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. ఈ ఒక్క రోజు..అది కూడా గవర్నర్ ప్రసంగం నాడు హాజరైతే...రఘురామ స్పీకర్ గా ఉన్నప్పుడు సభకు దుమ్మా కొట్టొచ్చని, ఆయనను అధ్యక్షా అని పిలవాల్సిన అవసరం ఉండదని జగన్ అనుకొని పెడుతున్నారు.

# పోప్ కోమాలో ఉంటే పరిస్థితి ఏమిటి?.. నిబంధనలు ఏమి చెబుతున్నాయి?



**ఇటలీ :**ప్రస్తుతం పోప్ ఫ్రాన్సిస్ తీవ్ర అనారోగ్యానికి గురైన సంగతి తెలిసిందే. ఆయన ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ తో రోమ్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సోమవారానికి ఆయన ఆసుపత్రిలో చేరి 10 రోజులవుతుంది. ఈ సమయంలో ఆయన సుదీర్ఘ కాలం కోమాలో ఉంటే పరిస్థితి ఏమిటనే విషయం తెరపైకి వచ్చింది.. నిబంధనలు ఏమి చెబుతున్నాయనేది చర్చకు వచ్చింది.అవును... రోమ్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు పోప్ ఫ్రాన్సిస్. ఈ సందర్భంగా స్పందించిన వాటికన్.. అయినప్పటికీ ఆయనే పోప్ గా కొనసాగుతారని.. ఆయన స్పృహలోనే ఉన్నారని.. ఆక్సిజన్ తీసుకుంటున్నారని ఆదివారం వెల్లడించింది. అయినప్పటికీ పోప్ ఆసుపత్రిలో ఉండటం పలు ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి!పోప్ మరణించినా.. రాజీనామా చేసినా.. తదుపరి పోప్ ఎన్నికకు సంబంధించి వాటికన్ లో స్పష్టమైన చట్టాలు, సంప్రదాయాలు ఉన్నాయి. అయితే.. వాటిని పోప్ అనారోగ్యానికి గురైనప్పుడు, స్పృహలో లేనప్పుడు, విధులను నిర్వహించలేనప్పుడు మాత్రం అన్వయించలేమని అంటున్నారు. ఇలాంటి సమయంలో ఎలాంటి నియమన నిబంధనలు లేవట! వాస్తవానికి ఒక బిషప్ అనారోగ్యానికి గురైతే తన పరిధిలోని డయాసిస్ లో కార్యకలాపాలను నిర్వహించడానికి నిబంధనలు ఉన్నాయి. అయితే.. పోప్ విషయంలో అవి లేవు. ఈ నేపథ్యంలో.. 2021లో వాటికన్ లాయర్లు.. పోప్ విధులను నిర్వహించలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు అనుసరించాల్సిన నిబంధనలను రూపొందించారు.ఇందులో భాగంగా... పోప్ రాజీనామా చేసినా, మరణించినా.. అనుసరించాల్సిన వ్యూహాలనే అనుసరించవచ్చని సూచించారు. పోప్ అనారోగ్యానికి గురైనప్పుడు తదుపరి వారసుడిని నియమించవచ్చని పేర్కొన్నారు. కాగా... 2013 మార్చి 13న 266వ పోప్ గా ఫ్రాన్సిస్ నియమితులైన సంగతి తెలిసిందే.2022లో పోప్ ఫ్రాన్సిన్స్ లేఖ!:తాను అనారోగ్యానికి గురై, స్పృహలో లేకుంటే రాజీనామాను ఆమోదించాలని పోప్ గా ఎన్నికైన ఫ్రాన్సిన్స్ 2022లో అప్పటి కార్యదర్శి కార్డినల్ టార్సిసియో బెర్టోన్ కు లేఖ ఇచ్చారు. దాన్ని పదవీ విరమణ చేసిన తర్వాత పారోలిన్ కు ట్రార్సిసియో బెర్టోన్ ఇస్తారని భావిస్తున్నామని పేర్కొన్నారు. అయితే ఆ లేఖలోని పూర్తి సమాచారం బయటపడలేదు.

# సచివాలయానికి ఏమైంది నివేదికలో విస్తుపోయే అంశాలు

**హైదరాబాద్ :**తెలంగాణ సచివాలయానికి ఏమైంది. భారీ ఖర్చుతో నిర్మించిన సచివాలయ భవనం లో వెలుగు లోకి వస్తున్న లోపాలు ఆందోళనకు కారణమవుతున్నాయి. ఇటీవలే సచివాలయం రెయిలింగ్ పెచ్చు లు ఊడిపడటం పైన విచారణ కొనసాగుతోంది. నూతన భవనంలో చాలా చోట్ల పగుళ్లు వచ్చినట్లు గుర్తించారు. డిజైన్ కోసం నిర్మించిన పిల్లర్లకు అమర్చిన ఫ్రేమ్‌లతోపాటు కొన్ని గోడల్లోనూ ఈ పగుళ్లు..నిర్మాణంలో లోపాలపైన ప్రభుత్వానికి నివేదిక అందింది. సచివాలయంలో పగుళ్లుతెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2019లో నూతన సచివాలయం కోసం శంకుస్థాపన చేసారు. 2023 ఏప్రిల్ 30న భవనాన్ని ప్రారంభించారు. రూ 1500 కోట్ల ఖర్చుతో ఈ నిర్మాణం పూర్తి చేసారు. రెండేళ్లకే సచివాలయంలో నిర్మాణ లోపాలు బయట పడుతున్నాయి. తాజాగా రెయి లింగ్ పెచ్చులు ఊడి పడటంతో దీని పైన కమిటీ విచారణ చేసింది. ఫ్రేమ్‌లు ఊడిపడడం, పగు ళ్లు రావడం పైన ఆర్అండ్‌బీ, ఐటీ శాఖతోపాటు సచివాలయాన్ని నిర్మించిన సంస్థ ప్రతినిధులతో కలిపి ఉన్నతా ధికారులు విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ తాజాగా సమగ్ర వివరా లతో కూడిన నివేదికను ప్రభుత్వానికి



సమర్పించింది. నివేదికలో కీలక అంశాలను ప్రస్తావన చేసింది.ప్రభుత్వానికి నివేదికసచివాలయంలో చాలా చోట్ల పగుళ్లు ఉన్నాయని... కొన్ని పిల్లర్లకు అమర్చిన మోడల్ ఫ్రేమ్‌లకూ పగుళ్లు వచ్చాయని పేర్కొంది. భవనంలో బయటికి అందంగా కనిపించేందుకు అంతస్తుల వారీగా ఏర్పాటు చేసిన రెయిలింగ్ లకు లోపలి వైపు నట్లు, బోల్టులను అమర్చినట్లు అధికారులు గుర్తిం చారు. ఐదో అంతస్తు నుంచి ఊడిపడిన ఫ్రేమ్ లోపలివైపు కూడా నట్లు, బోల్టులతో అమర్చినట్లు వివరించారు. దీంతో బరువు ను మోయలేక ఊడినట్లు నివేదికలో వెల్లడించారు. బాల్కనీల్లో రూఫ్ టాఫ్ కు అమర్చిన కొన్ని డిజైన్లు కూడా వంకర్లు తిరిగి, ఊడిపోయే స్థితిలో ఉన్నాయి.తాజా ఆదేశాలుకాగా, కొన్ని గోడల్లో నూ పలుచోట్ల పగుళ్లు కనిపిస్తున్నాయి. సచివాలయం లోపలి వైపు పగుళ్ల న్నింటికీ మరమ్మతులు చేపట్టాలని కమిటీ సూచించినట్లు తెలుస్తోంది. అయితే ఆయా మరమ్మ తులకు అయ్యే వ్యయాన్ని సదరు నిర్మాణ సంస్థే భరించాల్సి ఉందని చెబుతున్నారు. సచివాల య భవన నిర్మాణ సమయంలో ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందంలోనూ ఈ నిబంధన ఉన్నట్లు సమాచారం. దీంతో, మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు.

# అంతుచిక్కని 8 మంది ఆచూకీ సంక్లిష్టం ఆందోళన..

**శ్రీశైలం :**శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగ మార్గంలో పరిస్థితులు సంక్లిష్టంగా మారుతున్నాయి. 48 గంట లుకా ఆపరేషన్ కొనసాగుతున్నా.. చిక్కుకున్న ఎనిమిది మంది ఆచూకీ తెలియటం లేదు. అన్ని రకాలుగా రెస్క్యూ టీంలు శ్రమిస్తున్నాయి. పెద్ద ఎత్తున పేరుకుపోయిన బురదతో సహాయక చర్యల కు అడ్డుగా మారుతోంది. ఎనిమిది మంది చిక్కుకున్న ప్రాంతానికి గాలి సరఫరా లేకపోవటం.. కాలం గడుస్తుండటంతో వారి విషయంలో ఆందోళన పెరిగిపోతోంది. మంత్రులు అక్కడే మకాం వేసి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. పరిస్థితిలో మాత్రం మార్పు కనిపించటం లేదు.కొనసాగుతున్న ఆపరేషన్శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ మార్గంలో చిక్కుకున్న వారి గురించి ఆందోళన పెరిగిపోతోంది. పైకప్పు కూలిన ఘటనలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. టన్నెల్ లో చిక్కు కున్న వారిలో ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు ఆపరేటర్లు, నలుగురు కార్మికులు ఉన్నారు. వారిని కాపాడేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాలు, హైడ్రా,



ఇండియన్ ఆర్మీ, స్పెషల్ బెటాలియన్ల ఆధ్వర్యంలో సహాయక చర్యలు కొనసాగ ుతున్నాయి. సొరంగంలో దాదాపు 2.5 మీటర్ల నుంచి 3 మీటర్ల ఎత్తున బురద పేరుకుపోయింది. నిమిషానికి 3500 లీటర్ల వరకు ఊటనీరు వస్తుంది.టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం) నుంచి దాదాపు 400 మీటర్ల వరకు మట్టి కూరుకుపోయినట్లు గుర్తించారు. లోపల చిక్కుకున్నవారి పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని భావిస్తున్నారు. లోపలికి వెళ్లివచ్చిన వారు కూడా.. సహాయక చర్యలు పూర్తయి, టన్నెల్‌లో చిక్కుకున్నవారి వద్దకు వెళ్లాలంటే కనీసం మూడు రోజుల సమయం పడుతుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సైతం మూడో బృందంలో టన్నెల్ లోపలికి వెళ్లి వచ్చారు. అయితే, అసలు సొరంగంలో ఘటన ప్రాంతానికి వెళ్లడం పెద్ద సవాల్‌గా మారింది. మట్టి, బురదను తొలగించడం రెస్క్యూ బృందాలకు క్లిష్టమైన పనిగా భావిస్తున్నారు.పెరుగుతున్న టెన్షన్ప్రమాద దాటికి సొరంగంలో ఉన్న వ్యవస్థ దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. సహాయక చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం సంబంధిత విభాగాలతో ఆరా తీశారు. కాగా, సహాయక బృందాలకు సహకారం అందించేందుకు సికింద్రాబాద్ బైసన్ డివిజన్ ఇంజనీర్ టాస్క్‌ఫోర్స్ (ఈటీఎఫ్) బృందాలు రంగంలోకి దిగాయి. సహాయక చర్యల్లో భాగంగా భారత సైన్యం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడంతోపాటు రెండు ఆర్మీ హెలికాప్టర్లను సిద్ధంగా ఉంచారు. అర్ధరాత్రి దాటాక 3 గంటలకు సింగరేణి, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫకు చెందిన దాదాపు 23 మంది టీమ్ టన్నెల్ లోపలికి వెళ్లింది. పెరిగిపోతోంది.

# ఏపీలో ఇంటిపన్ను, నీటి పన్ను కట్టలేదా ? ఇక షాకులే..!


**అమరావతి :** ఏపీలో ఎనిమిది నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకునేందుకు మార్గాలు వెతుకుతోంది. ఇదే క్రమంలో రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో పెండింగ్ ఉన్న అన్ని పన్నుల్ని వసూలు చేసేసేం దుకు సిద్ధమవుతోంది. ఇందుకోసం ఓ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబోతోంది. ఇందులో అధికా రులు ఏమేం చేయాలో




పురపాలకశాఖ ఉన్నతాధికారులు ఇవాళ కమిషనర్లకు దిశానిర్దేశం చేశారు.మున్సిపాలిటీల్లో పెండింగ్ పన్నుల వసూళ్లప్కై అధికారులతో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ సమీక్షించారు. ఇందులో ఆయన రాష్ట్రంలో పెండింగ్ పన్నులపై అధికారులను అడిగి వివరాలు తీసుకున్నారు. అనంతరం వాటి వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణ ఆదేశించారు.

# ఛీ ఛీ.. హైదరాబాద్‌లో ప్రైవేట్ ట్రావెల్స్ బస్ డ్రైవర్ పాడు పని.. చూస్తేనే వాంతులు ఖాయం

**హైదరాబాద్ :**ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల బాగోతాల గురించి ఎంత చెప్పిన తక్కువే. నిత్యం ప్రైవేట్ ట్రావెల్స్ దందా గురించి, టికెట్ రేట్ల గురించి, నిర్లక్ష్యపు సమాధానాలు, ప్యాసింజర్లను ఇబ్బందులకు గురి చేసే ఘటనలను చూస్తూనే ఉంటున్నాం. ఇంతా జరుగుతున్న కానీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ ఉంటారు. ముడుపులు అందితే చాలు అన్నట్టు ఏం పట్టించుకోకుండా ఉండే కొందరికి.. ఇప్పుడు చెప్పబోయే ఘటన తర్వాత అయిన మార్పు వస్తే మంచిదని పలువురు అభిప్రాయ పడుతున్నారు.ఇప్పుడు ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు లోని డ్రైవర్ గురించి చెప్పబోతున్నాం. ప్యాసింజర్లను ఎక్కించుకొని క్షేమంగా గమ్యానికి చేర్చడం ఆయన పని. మద్యం మత్తులో వాహనాన్ని నడిపేవారు, అతివేగంతో నడిపి ప్రమాదాలు చేసే వారిని చూసుంటాం. నిర్లక్ష్యంగా ఉంటూ ప్యాసింజర్లను ఇబ్బందులు పెట్టె వారిని కూడా చూసుంటాం. కానీ ఈ డ్రైవర్ చేసిన పని మాత్రం చూస్తే.. ఛీ ఛీ ఇదేం పాడు పని అనడం మాత్రం గ్యారంటీ. ఇందుకు సంబంధించిన వీడియోని చూసిన తర్వాత వాంతులు చేసుకోవడం పక్కా అనిపిస్తుంది. ఈ ఘటన హైదరాబాద్ లో చోటు చేసుకుంది.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఓ ప్రయాణికుడు హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్లేందుకు రేష్మ టూరిస్ట్ బస్సు ఎక్కాడు. సాధారణంగా లగ్జరీ బస్సుల్లో ప్రయాణికులకు వాటర్ బాటిల్స్ ఇస్తుంటారు. ఈ క్రమంలోనే ఈ బస్సులో కూడా ప్రయాణికులకు వాటర్ బాటిల్స్ ఇవ్వాల్సి ఉంది. ట్రాఫిక్ సిగ్నల్ పడిన సమయంలో.. బస్సును ఆపిన డ్రైవర్.. పక్కనే ఉన్న బాటిల్ మూత తీసి అందులో నుంచి నీళ్లు



తాగి.. అక్కడే ఉన్న మరో బాటిల్ మూత తీసి అందులో ఉమ్మేశాడు.ప్రైవేట్ బస్సు నిర్వాహకం ఓ ప్రయాణికుడు హైదరాబాదు నుండి బెంగళూరు వెళ్లేందుకు రేష్మ టూరిస్ట్ బస్ ఎక్కగా అతడికి చేదు అనుభవం ఎదురైంది. అందులోని డ్రైవర్ ఒక్కో బాటిల్ మూత తీసి వాటర్ నోటిలోకి సగం తీసుకోని వేరే వాటర్ బాటిల్లో నోటిలోని నీటితో నింపుతున్నాడు. ఓ ప్రయాణికుడు అయితే ఈ తతంగాన్ని మొత్తం గమనించిన ప్రయాణికుడు.. డ్రైవర్‌కు తెలియకుండా అద్దంలో నుంచి వీడియో తీశాడు. ఇదేంటని డ్రైవర్‌ను ప్రశ్నించగా సమాధానం ఇవ్వలేదని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సంబంధిత డ్రైవర్ పై యాక్షన్ తీసుకోవాలని..

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆ నాలుగు ఛానెళ్లకు అసెంబ్లీలో నో ఎంట్రీ?



అసెంబ్లీ సమావేశాలకు సాక్షి, టీవీ9, ఎన్టీవీ, 10టీవీ ఛానెళ్లకు సంబంధించిన రిపోర్టర్లను అసెంబ్లీలోకి అనుమతించలేదని వైసీపీ నేతలు సంచలన ఆరోపణలు చేశారు. ఆ నాలుగు ఛానెళ్లకు సంబంధించిన రిపోర్టర్లకు అసెంబ్లీ పాస్ లు ఇవ్వలేదని వారు ఆరోపిస్తున్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని దుస్సంప్రదాయాన్ని ఏపీలో మొదలుబెట్టారని వైసీపీ ఎమ్మెల్యే చంద్రశేఖర్, వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ఈ ఛానెళ్లపై ప్రభుత్వం కక్షగట్టిందని అంటున్నారు.

అయితే, ఈ వ్యవహారం నేపథ్యంలో వైసీపీపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరుగుతోంది. ఆ నాలుగు ఛానెళ్లను ఒకవేళ నిషేధించిన వార్త నిజమే అయినా..ఆ ట్రెండ్ మొదలుబెట్టింది వైసీపీ అని ట్రోల్ చేస్తున్నారు. విలేకరులను తన ప్రెస్ మీట్ లకు రావొద్దని జగన్ గతంలో బహిరంగంగా చెప్పిన వీడియోలు ఇప్పుడు వైరల్ చేస్తున్నారు.ఇక, 2024 ఎన్నికలకు ముందు జగన్ పదే పదే మహాన్యూస్ అంటూ ఆ నాలుగు మీడియా హౌస్ లపై వందలసార్లు విషం చిమ్మారని, ఆ చానెళ్లు టీడీపీకి అనుకూలంగా ఉన్నాయంటూ బహిరంగ వేదికలపై దుష్ప్రచారం చేశారని విమర్శిస్తున్నారు. కాబట్టి పక్కవాళ్లు చేస్తే...మనం చేస్తే సంసారం అన్న రీతిలో వైసీపీ నేతల కామెంట్లు ఉన్నాయని విమర్శిస్తున్నారు.

# కండువా మర్చిపోయారా.. మారుస్తున్నారా ఎమ్మెల్యే?... జగన్ సీరియస్!



**అమరావతి :** రాజకీయ నాయకులకు మెడలో తానున్న పార్టీకి సంబంధించిన కండువా ధరించడం చాలా ముఖ్యం అని చెబుతుంటారు. అలా అని ప్రతీ సందర్భంలో ధరించకపోయినా.. ధరించాల్సిన సందర్భంలో మాత్రం కచ్చితంగా ధరించే తీరాలని అంటారు. ఈ నేపథ్యంలో తాజాగా అసెంబ్లీకి వచ్చిన ఓ వైసీపీ ఎమ్మెల్యే విషయంలో ఓ ఆసక్తికర విషయం తెరపైకి వచ్చింది! అవును... ఈ రోజు అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ హాజరయ్యారు. ఈ సమయంలో ఆయన వెంట మిగిలిన 10మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ సమయంలో.. సోషల్ మీడియా వేదికగా ఓ ఆసక్తికర ఊహాగాణ ప్రచారం తెరపైకి వచ్చింది! ఇందులో భాగంగా... వైసీపీ ఎమ్మెల్యేలు అంతా పార్టీ కండువాలు ధరించి కనిపించారు !అయితే... ఒక ఎమ్మెల్యే.. తాటిపాటి రాజశేఖర్ మాత్రమే కండువా ధరించకుండా ఉన్నారనేది ఇక్కడ టాపిక్ గా ఉంది. దీంతో... ఈ విషయంపై జగన్ అసంతృప్తి చెందారని.. అనంతరం, సదరు ఎమ్మెల్యేని పిలిచి మాట్లాడారని ప్రచారం జరుగుతుంది. దీనికి సమాధానంగా స్పందించిన ఎమ్మెల్యే రాజశేఖర్... తాను కండువా మర్చిపోయానని అన్నారని చెబుతున్నారు.అయితే... ఈ సమాధానంపై మరింత అసంతృప్తి వ్యక్తం చేసిన జగన్... నిజంగానే కండువా మర్చిపోయారా.. లేక, కండువా మారుస్తున్నారా? అని అడిగారనే ఓ ప్రచారం సోషల్ మీడియా వేదికగా నడుస్తోంది. కాగా.. సదరు ఎమ్మెల్యే అసెంబ్లీ బయట మీడియాతో మాట్లాడుతున్న సమయంలో మెడలో కండువా ధరించి ఉండటం గమనార్హం.

# న్యూఢిల్లీ విమానం రోమ్ కు మళ్లింపు.. అంతా భయపడ్డారు..

**న్యూఢిల్లీ:**అమెరికన్ ఎయిర్ లైన్స్ కు చెందిన న్యూయార్క్ - న్యూఢిల్లీ విమానాన్ని రోమ్ కు మళ్లించారు. న్యూయార్క్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి శనివారం రాత్రి బయలుదేరిన విమానం ఢిల్లీకి వచ్చే బదులు ఆదివారం సాయంత్రం రోమ్ కు వెళ్లింది. దీంతో.. అంతా భయపడ్డారని అంటున్నారు. కారణం.. బాంబు బెదిరింపు!అవును... భద్రతా సమస్య తలెత్తడంతో శనివారం న్యూయార్క్ నుంచి ఢిల్లీకి వెళ్తున్న అమెరికన్ ఎయిర్ లైన్స్ విమానాన్ని ఇటలీలోని రోమ్ కు మళ్లించారని యూఎస్ ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్.ఏ.ఏ) ధృవీకరించింది. ఈ సందర్భంగా... విమానం రోమ్ లో సేఫ్ ల్యాండింగ్ అయ్యిందని.. తర్వాత



తిరిగి బయలుదేరడానికి అనుమతి లభించిందని తెలిపింది.అమెరికన్ ఎయిర్ లైన్స్ ప్రకారం... లియోనార్డో డా విన్సీ ఎయిర్ పోర్ట్ లో విమానం ల్యాండ్ అయ్యింది. అధికారుల తనిఖీ అనంతరం అక్కడ నుంచి తిరిగి బయలుదేరడానికి అనుమతి లభించింది. అయితే.. ఈ భద్రతా ముప్పుకు కారణాన్ని ఎయిర్ లైన్స్ పేర్కొననప్పటికీ.. ప్రోటోకాల్ కారణంగా ఢిల్లీలో ల్యాండ్ అయ్యే ముందు విమానాన్ని తనిఖీ చేయడం అవసరమని పేర్కొంది.ఈ సందర్భంగా విమానం ఎస్కార్ట్ అవుతున్న దృశ్యాలను పంచుకుంటూ స్పందించిన ఇటాలియన్ వైమానిక దళం... రెండు యూరోఫైటర్ విమానాలు ఢిల్లీకి వెళ్తున్న ప్రయాణికుల విమానాన్ని గుర్తించి ఎస్కార్ట్ చేయడానికి హుటాహుటిన బయలుదేరాయి.. ఆ విమానంలో అనుమానిత పేలుడు పరికరం ఉన్నట్లు సమాచారం అందడంతో ఫియుమిసినో ఎయిర్ పోర్ట్ వైపు తిరిగింది అని పేర్కొంది.ఈ సందర్భంగా స్పందించిన ప్రయాణికులు... ఢిల్లీలో ల్యాండ్ కావడానికి మూడు గంటల ముందు విమాన మళ్లింపు ప్రకటన జరిగిందని.. దీంతో అంతా ఒక్కసారిగా భయపడ్డారని.. అనంతరం అంతా నిశబ్ధంగా ఉండి ఆదేశాలను పాటిస్తున్నారని.. ఫైటర్ జెట్ లు దగ్గరగా ఉన్నప్పుడు ఎవరూ అటు ఇటు తిరగొద్దని వారు కోరారని తెలిపారు.

# అసెంబ్లీలో వైసీపీ రగడ.. ఏం జరిగిందంటే!



**అమరావతి :** ఏపీ అసెంబ్లీ వైసీపీ ఎమ్మెల్యేలు ఆందోళనలు, నిరసనలతో అట్టుడికింది. సోమవారం ఉదయం సభ ప్రారంభం కాగానే.. గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్.. ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. దీనికి ముందే.. సభకు చేరుకున్న వైసీపీ అధినేత జగన్ నాయకత్వంలోని ఆ పార్టీ సభ్యులు.. గవర్నర్ ప్రసంగం ప్రారంభించగానే.. నిరసనకు దిగారు. తమ తమ స్థానాల్లో నిలబడి.. నినాదాలతో హోరెత్తించారు. బిగ్గరగా అరుస్తూ..గవర్నర్ ప్రసంగానికి అడుగడుగునా అడ్డుతగిలారు.దీంతో తొలి పదినిమిషాల సమయంలోనే నాలుగు నుంచి ఐదారు సార్లు.. గవర్నర్ తన ప్రసంగాన్ని నిలుపుదల చేయాల్సి వచ్చింది. మధ్య మధ్యలో ఆయన వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వైపు సీరియస్‌గా చూశారు. అయినప్పటికీ.. వైసీపీ సభ్యులు ఎక్కడా వెనక్కి తగ్గకుండా.. తమ దారిలో తాము అన్నట్టుగా వ్యవహరించారు. ప్రతిపక్షంగా గుర్తించండి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి! అని బిగ్గరగా నినదించారు. మరికొద్ది సేపటికి స్పీకర్ పోడియం వద్దకు వచ్చి ప్లకార్డులు ప్రదర్శించి మరీ నిరసనను ఉధ్రుతం చేశారు.ప్రతిపక్షంగా ఉన్న తమను ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించాలని వైసీపీ సభ్యులు డిమాండ్, ప్రజాస్వామ్యా న్ని రక్షించాలని కోరారు. మాజీ సీఎం జగన్ ఎమ్మెల్యేలకు నేతృత్వం వహించగా.. శాసన మండలి సభ్యులకు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ నేతృత్వం వహించారు.

# మరో మలుపు ఈ రోజు వర్కింగ్ డే కాదు : అసెంబ్లీపై కూటమి టాక్..



**ఆంధ్రప్రదేశ్ :**ఏపీ అసెంబ్లీలో టెక్నిక్ వార్ మరో మలుపు తిరిగింది. బడ్జెట్ భేటీలో గవర్నర్ ప్రసంగానికి హాజరై మమ అనిపించిన వైసీపీకి అసెంబ్లీ సిబ్బంది షాక్ ఇచ్చారంటున్నారు. ఈ రోజు నుంచి బడ్జెట్ సెషన్ మొదలైనా అటెండెన్స్ కౌంటింగ్ రేపటి నుంచే ఉంటుందని అసెంబ్లీ సిబ్బంది చెబుతున్నారు. దీంతో వైసీపీపై 60 రోజుల అనర్హత కత్తి వేలాడుతోందనే అంటున్నారు.ఏపీ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి వచ్చి అనంతరం వాకౌట్ చేసిన వైసీపీ టెక్నికల్ గా సభకు హాజరైనట్లేనని చెబుతోంది. అయితే.. ఈ రోజు సభలో బిజినెస్ జగరలేదు కనుక ఆ హాజరు చెల్లదని.. రేపటి నుంచి వచ్చే ఎమ్మెల్యే హాజరే తీసుకుంటామని ప్రభుత్వం చెబుతోంది. దీంతో డిప్యూటీ సీఎం రఘురామ రాజు హెచ్చరికలు మరోసారి చర్చకు తావిస్తున్నాయి. సభకు వరుసగా 60 రోజులు గైర్హాజరైతే రాజ్యాంగంలో ఆర్టికల్ 101 క్లాజ్ ప్రకారం స్పీకర్ అనర్హత వేటు వేయొచ్చని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఈ రోజు సభకు వచ్చిన వైసీపీ నేతలు 60 రోజుల హాజరు నిబంధనను బ్రేక్ చేశామని సంబరపడ్డారు. కానీ, ఇంతలోనే ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం వైసీపీని షాక్ కు గురిచేసిందంటున్నారు.అనర్హత వేటు నుంచి తప్పించుకోవడాకి ఈ రోజు సభకు వైసీపీ హాజరైందని ప్రచారం జరగుతుండగా, అసలు ఈ రోజు అసెంబ్లీ జరిగినట్లు పరిగణించరని ప్రభుత్వ వర్గాలు వాదిస్తున్నాయి. తమ వాదనకు సపోర్టుగా కొన్ని ఉదాహరణలు చెబుతున్నారు. అసెంబ్లీ సమావేశాలంటే స్పీకర్ అధ్యక్షతన జరిగే సమావేశాన్నే వర్కింగ్ డే అంటారని చెబుతున్నారు. పార్లమెంటరీ సంప్రదాయం ప్రకారం ముందు గవర్నర్ ప్రసంగం ఉంటుందని, ఇది కేవలం కస్టమరీ సెషన్ మాత్రమేనంటూ ప్రభుత్వం చెబుతోంది. స్పీకర్ ఆధ్వర్యంలో జరిగే సమావేశాల్లో అసెంబ్లీ బిజినెస్ జరుగుతుంది కనుక ఆ రోజునే వర్కింగ్ డేగా పరిగణిస్తారని చెబుతున్నారు. దీంతో వైసీపీ ఇరకాటంలో పడినట్లేనని టాక్ వినిపిస్తోంది.గవర్నర్ ప్రసంగానికి వెళ్లిన వైసీపీ టెక్నికల్ గా తప్పించుకుందని అనుకుంటుండగా, ప్రభుత్వం చెప్పిన సమాచారం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే గవర్నర్ ప్రసంగానికి వెళ్లినందున రేపటి నుంచి జరిగే సమావేశాలకు వెళ్లకూడదని ఇప్పటికే వైసీపీ నిర్ణయం తీసుకుంది. దీంతో వైసీపీ ఎమ్మెల్యేలకు 60 రోజుల సభకు గైర్హాజర్ అనర్హత ప్రమాదం పొంచేవుందని అంటున్నారు.

# వంశీకి వరుస ఎదురుదెబ్బలు... ప్రభుత్వం పంతం నెగ్గినట్లేనా?

**గన్నవరం:**గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఈ రోజు ఆయనకు వ్యతిరేకంగా వచ్చిన రెండు అప్డేట్స్ వంశీని మరింత ఇబ్బంది పెట్టేవే అంటున్నారు. ప్రస్తుతం కస్టడీలో ఉన్న వంశీని పీటీ వారెంటుపై రేపు కోర్టులో హాజరుపర్చాల్సివుంది. ఇదే సమయంలో ఆయనను పది రోజుల కస్టడీకి ఇవ్వాల్సిందిగా పోలీసులు వేసిన పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం మూడు రోజుల కస్టడీకి అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది.వైసీపీ నేత వల్లభనేని వంశీకి రోజులు కలిసిరావడం లేదు. ఇప్పటికే కిడ్నాప్ కేసులో అరెస్టు అయిన వంశీపై మరో కేసులో అరెస్టు చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఆయనపై పీటీ వారెంటు జారీ చేసి రేపు మూడో అదనపు జిల్లా జడ్జి కోర్టులో హాజరుపరచనున్నారని చెబుతున్నారు. ఒక కేసులో అరెస్టు అయి జైలులో ఉన్న నిందితుడిని మరో కేసులో కోర్టులో హాజరుపరిచేందుకు పోలీసులు పీటీ వారెంటు జారీ చేస్తారు. అయితే ఎస్సీ, ఎస్టీ కేసులో ఆయనకు ముందస్తు బెయిల్ నిరాకరించడంతో ఆ



కేసులో అరెస్టు చూపే అవకాశం ఉందని వైసీపీ నేతలు అనుమానిస్తున్నారు. ఈ విషయమే వారికి ఆందోళన కలిగిస్తుండగా, మధ్యాహ్నం మరో పిడుగులాంటి వార్త వంశీ అనుచరులను భయపెట్టింది.కిడ్నాప్ కేసులో మరిన్ని వివరాలు సేకరించాల్సివున్నందున వంశీని కస్టడీకి ఇవ్వాలని పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. అయితే పోలీసులు పది రోజులు కస్టడీ అడిగితే, కోర్టు మూడు రోజుల కస్టడీకి అప్పగించింది. దీంతో కూటమి ప్రభుత్వం పంతం నెగ్గినట్లైంది. ఉదయం పది నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలీసులు వంశీని విచారించనున్నారు. అయితే ఇదే సమయంలో వంశీకి కాస్త ఊరట కల్పిస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. అనారోగ్యం బారిన పడుతున్న ఆయనను వీఐపీ ఖైదీగా పరిగణించి మంచం, వెస్టరన్ టాయిలెట్ సౌకర్యం కల్పించాలని పోలీసులను ఆదేశించింది.వంశీ పోలీసు కస్టడీతో ఆయనకు చిక్కులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయంటున్నారు. కస్టడీలో వంశీని ప్రశ్నించనున్న పోలీసులు ఎలా వ్యవహరిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేశ్ ను గతంలో ఇష్టానుసారం దూషించిన వంశీని టార్గెట్ చేసినట్లే కనిపిస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వంశీని అన్నివిధాలుగా ఇరికించేందుకు పోలీసులు పక్కాగా ప్లాన్ చేస్తున్నట్లు చెబుతున్నారు. ఆయన జైలులో ఉండగానే కేసు మీద కేసు పెట్టి.. వీలైనంత ఎక్కువ కాలం జైల్లో పెట్టేలా చూడాలని కూటమి నేతలు పోలీసులను ఆదేశించినట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తానికి వంశీ ఎపిసోడ్ రాజకీయాన్ని వేడెక్కిస్తోంది.

# భారతదేశంలోని అతి పొడవైన బస్సు మార్గానికి బ్రేక్..



**జోధ్‌పూర్:**పొడవైన బస్సు మార్గాలు భారతదేశంలోని రవాణా వ్యవస్థకు ప్రాముఖ్యతను తీసుకువస్తున్నాయి. ప్రయాణికులకు ఈ మా ర్గాలు అనువుగా ఉండటంతో పాటు, వారి ప్రయాణ అనుభవాన్ని మరింత సులభతరం చేస్తాయి. భారతదేశంలో అతి పొడవైన బస్సు ప్రయాణ మార్గం జోధ్‌పూర్ నుండి బెంగళూరు వరకు కొనసాగుతుంది. ఈ ప్రయాణం దాదాపు 2,000 కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేస్తుంది, దీని కోసం 36 నుండి 50 గంటల సమయం పడుతుంది. అదే విధంగా, ముంబై-కోల్‌కతా మార్గం 1,900 కిలోమీటర్ల పొడవుతో 33 గంటల ప్రయాణ సమయాన్ని కలిగి ఉంది. బెంగళూరు-జైపూర్ మార్గం సుమారు 2,000 కిలోమీటర్ల దూరాన్ని కలిగి ఉండగా, ప్రయాణ సమయం 34 గంటలు ఉంటుంది. ఇక ముంబై-ఢిల్లీ మార్గం 1,400 కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేస్తుంది, దీని కోసం సుమారు 24 గంటలు పడుతుంది.భారతదేశంలో ఎక్కువ మంది ప్రజలు రోజువారీ రవాణా అవసరాల కోసం బస్సులను ఉపయోగిస్తారు. మెట్రో, ద్విచక్ర వాహనాలు, కార్ల వంటి ప్రయాణ సౌకర్యాలు పెరుగుతున్నప్పటికీ, చాలా మంది ఇప్పటికీ బస్సులో ప్రయాణించడానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. అదనంగా, కొత్త ప్రదేశాలను సందర్శించేందుకు బస్సు ప్రయాణాన్ని ఎంతోమంది ఇష్టపడతారు. తక్షణ టికెట్ల లభ్యత, సీట్ల అందుబాటు వంటి సౌకర్యాలు కూడా బస్సు ప్రయాణాన్ని ఆకర్షణీయంగా మారుస్తాయి.రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ నివేదికల ప్రకారం, భారతదేశంలో దాదాపు 85% మంది ప్రజలు రహదారి మార్గంలో ప్రయాణిస్తున్నారు. ఈ సందర్భంలో, దేశంలోని కొన్ని ప్రధాన బస్సు మార్గాలు గురించి వివరంగా తెలుసుకోవడం అవసరం.-ఈ బస్సు రూట్ కు ఇప్పుడు వివాదంతో బ్రేక్ మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల మధ్య భాషా వివాదం మరోసారి ఉధృతమైంది. ఈ వివాదం మరాఠీ, కన్నడ మద్దతుదారుల మధ్య ఘర్షణలకు దారి తీసింది. వివిధ ప్రాంతాల్లో జరిగిన ఘటనల కారణంగా బస్సు సేవలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఇటీవల కర్ణాటకలో మహారాష్ట్ర డ్రైవర్‌పై, మహారాష్ట్రలో కర్ణాటక డ్రైవర్‌పై దాడులు చోటుచేసుకున్నాయి. ఈ పరిణామాలతో రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో రవాణా సౌకర్యాలు దెబ్బతిన్నాయి, ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఈ భాషా వివాదంలో రెండు రాష్ట్రాలు కూడా వెనక్కి తగ్గడానికై ఆసక్తి చూపడం లేదు. మహారాష్ట్ర రవాణా మంత్రి ప్రతాప్ సర్నాయక్ మాట్లాడుతూ, ప్రయాణికులు, సిబ్బంది భద్రత దృష్ట్యా కర్ణాటకకు బస్సు సేవలను రద్దు చేసినట్లు తెలిపారు. మరోవైపు, వాయువ్య కర్ణాటక రోడ్డు రవాణా సంస్థ అధికారి మహారాష్ట్రకు వెళ్లే బస్సుల సంఖ్యను తగ్గించినట్లు ప్రకటించారు. ఈ వివాదంతో పాటు, భారతదేశంలోని అతి తాత్కాలికంగా బ్రేక్ పడుతోంది.

# తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ ఎన్నికలు.. కొత్త షెడ్యూల్ విడుదల

**అమరావతి :**ఏపీ, తెలంగాణలో మళ్లీ ఎన్నికలకు తెరలేచింది. ప్రస్తుతం జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇప్పటికే ముహూర్తం ఖరారు కాగా.. మరో నాలుగు రోజుల్లో పోలింగ్ జరగనుంది. ఇక, ఇప్పుడు తాజాగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల అయింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడం గమనార్హం. దీని ప్రకారం.. ఏపీలో ఐదు స్థానాలకు, తెలంగాణలో ఐదు స్థానాలకు పోలింగ్ జరగనుంది.దీనికి సంబంధించిన నోటిఫికేషన్ మార్చి 3న విడుదల కానుంది. అదే నెల 20న పోలింగ్ జరగనుంది. ఇక, కౌంటింగ్ కూడా అదే రోజు చేపడతారు.




మొత్తం ఐదు కూడా ఎమ్మెల్యే కోటాలోవే కావడం గమనార్హం. వీరిని పూర్తిగా ఎమ్మెల్యేలే ఎన్నుకోనున్నారు. దీంతో వీటికి కూడా ప్రాధాన్యం ఏర్పడింది. ఏపీ విషయానికి వస్తే.. వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన జంగా కృష్ణమూర్తి, ప్రస్తుతం టీడీపీ మండలి ఫ్లోర్ లీడర్‌గా ఉన్న మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, మాజీ ఉద్యోగ సంఘం నేత, టీడీపీ సభ్యుడు పరుచూరి అశోక్‌బాబు రిటైర్ కానున్నారు.అదే విధంగా తిరుమల నాయుడు, రామారావు కూడా.. రిటైర్ కానున్న నేపథ్యంలో ఏపీలో ఐదు స్థానాలకు ఎన్నికలు వచ్చాయి. ఇక, తెలంగాణ విషయానికి వస్తే.. పదవీ కాలం ముగియనుంది.

# శ్రీశైలం యాత్రకు బయలుదేరిన శివ స్వాములు



**ఆందోల్ ఫిబ్రవరి 24/ :**అల్లాదుర్గ్ లో గల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వద్ద ఇరుముడి కట్టుకొని బయలుదేరారు ఈరోజు అనగా సోమవారం నాడు శివ స్వాముల శ్రీశైల యాత్ర శివ స్వాములు మండల దీక్ష కంప్లీట్ చేసుకుని శ్రీశైల యాత్రకు బయలుదేరారు 26.శివరాత్రి 27న మాల శ్రీశైలంలో మాల విరమణ చేస్తారు రమేష్ గురుస్వామి సదనన్న గురుస్వామి శివ స్వాములు పాల్గొన్నారు. స్వాములకు అల్లాదుర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు బలరాం శివ స్వాములకు అండగా నిలిచారు.

# అపోలో డెంటల్ హాస్పిటల్ నీ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**మేడ్చల్ :**మేడ్చల్ జిల్లా హిల్ టాప్ కాలనీ సైనిక్ పూరి లో నూతనంగా ఏర్పాటు చేసిన అపోలో డెంటల్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నల్ల రాధ కృష్ణ గారు, డిఆర్ .రాహుల్ రెడ్డి నవీన్ గౌడ్, మహేష్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 2వ రోజు "జనం కోసం జనసేన"



**రేణిగుంట మండలం:**శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార దిశగా జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా రేణిగుంట మండలంలో జనసేన పార్టీ నాయకులు ఈరోజు రేణిగుంట పట్టణంలో పాంచాలి నగర్ 15వార్డ్ మరియు 16వ వీధి నందు పర్యటించి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ వీధిలో డ్రైనేజ్ కాలువలు పరిశుభ్రం, త్రాగునిరు ట్యాంక్ శుభ్రపరచటం, దోమల సమస్య. వీధి కాలువలు శుభ్రపరచటం సమస్యలను ప్రజలు తెలిపారు. సమస్యలను పంచాయతీ కార్యదర్శి ఎంపీడీవో తెలిపి తక్షణమే పరిష్కరిస్తామని నాయకులు ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నగరం భాస్కర్ బాబు , మండల అధ్యక్షుడు చిన్నతోటి నాగరాజు, నాయకులు బాలాజీ, జగదీష్, అనురాధ , జయలలిత పార్థ, తయాగరాజు, శ్రీను, మునికృష్ణ, రమేష్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# 27 గజాల బావిలో సుక్క నీరలేదు

## రైతుల కళ్ళల్లో అంతా నిరే....
## పెద్ద లింగాపూర్ రామోజీపేట రైతుల బాధలు





**రాజన్నసిరిసిల్ల తేదీ ,24 ,ఫిబ్రవరి :**రంగనాయక సాగర్ నుంచి రావలసిన కెనాల్ పనులు పది సంవత్సరాల నుంచి నత్త నడక నడిచి ఆగిపోవడం జరిగింది అయితే మాకు ఇప్పుడు చుక్క నీరు లేక మా పంటలన్నీ ఎండిపోయినాయి రైతులమందరం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాము రంగనాయక సాగర్ నుండి పెద్ద లింగాపూర్ రామోజీపేట ఎడ్లోని కుంట వైపుగా వెళ్తున్న కెనాల్ పనులు అర్థాంతరంగా ఆగిపోవడం వలన నీరు లేక కరికే బాలకిషన్ కరికే నవీన్ కుమార్ ల వేరుశనగ మట్టిలోనే కలిసిపోవడం జరిగింది ఈ విషయమై ప్రజావాణిలో కలెక్టర్ గారిని కలిసి వారికి వినతిపత్రం అందించడం జరిగింది అయినా ఇప్పటికీ ఎవరు పట్టించుకున్న వారు లేరు అని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు దయచేసి కలెక్టర్ గారు ప్రభుత్వ పెద్దలు ఇప్పటికైనా మమ్మల్ని ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు

# చిల్లేపల్లి వద్ద ఉన్న టోల్ గేటు ఎత్తివేయాలి

## సీపీఐ డిమాండ్



**నేరేడుచర్ల :**నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి వద్ద ఉన్న టోల్ గేటును ఎత్తివేయాలని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు.సోమవారం నాడు ఆయన సిపిఐ ముఖ్య నాయకులతో కలిసి పార్టీ కార్యాలయం ప్రజాభవన్ లో పాత్రికేయులతో మాట్లాడుతూ నేషనల్ హైవే కోదాడ నుంచి చిల్లేపల్లి టోల్గేట్ వరకు కేవలం 38 కిలోమీటర్లు మాత్రమే ఉన్నదని, హైవే నుంచి టోల్గేటుకు 60 కిలోమీటర్ల దూరంలో ఉండాల్సింది కానీ 38కిలోమీటర్ల కి టోల్ గేటును ఏర్పాటు చేయడం సరికాదని అందువల్ల టోల్ గేటు తక్షణమే ఎత్తివ ేయాలని ఆయన కోరారు.అసలు టోల్గేట్ ఏర్పాటు చేస్తే ఉండా ల్సిన నిబంధనలు పాటించలేదని ప్రజల అవసరాలను నిబంధన ప్రకారం ఏర్పాటు చేయలేదని అక్కడ తాగెందుకు మంచినీరు ఏర్పాటు చేయాలని,రెస్టు రూములు ఏర్పాటు చేయాలని, అంబు లెన్స్ అందుబాటులో ఉంచాలని ప్రయాణికుల వాహనాలకు డీజీలు అయిపోతే డీజిల్ సౌకర్యం కల్పించాలని డీజిల్ అయి పోయిన వాహనాలను పక్కకు జరిపేందుకు త్రో వెహికల్స్ ఉంచా లని ఇంకా అనేక సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సినప్పటికీ ఇలాం టి సౌకర్యాలు కల్పించకుండా టోల్ గేటుకు అనుమతి ఇచ్చిన వారిపై చర్య తీసుకోవాలని, టోల్గేట్ పాయింట్ నుంచి 20 కిలో మీటర్ల వరకు ప్రయాణికులకు ఉచిత సౌకర్యం కల్పించాల్సి ఉన్న ప్పటికీ అట్టి నిబంధనను ఎత్తివేస్తు న్నారని, రూల్స్ కు విరుద్ధం గా ఏర్పాటు చేసిన టోల్ గేట్ ఎత్తి వేస్తే సమస్య తీరిపోతుందని ఆయన అన్నారు సిపిఐ జిల్లా కౌన్సి ల్ సభ్యులు అమరారపు పున్నయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను, ఏఐఎస్ ఎఫ్ నాయకుడు కొమ్రరాజు వెంకట్ సిపిఐ నాయకులు గోరు గంతం శ్రీను ఆకారపు జానకి రాములు ఎస్ కే భాష ఉన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి
## కలెక్టరేట్ లో కార్యాలయాలు ఏర్పాటు చేసిన వివిధ శాఖలు వారి పరిధిలో ఉన్న ప్రభుత్వ భవనాల వివరాల నివేదికను అందించాలి
## ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి





**ఖమ్మం జిల్లా :**ఖమ్మం ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణికి సంబంధించి వచ్చిన అర్జీలను పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టరేట్ లో కార్యాలయాలు ఏర్పాటు చేసిన వివిధ శాఖలు వారి పరిధిలో ఉన్న ప్రభుత్వ భవనాల వివరాల నివేదికను మంగళవారం సాయంత్రంలోగా అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన షేక్ అసీఫ్, తన కుమారుడు షేక్ సూరజ్ ను శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో చేర్పించి అనారోగ్య కారణంగా ఒక రోజులోనే ఇంటికి తిరిగి తీసుకొని వచ్చామని, కళాశాల వారు ఒక్క రోజుకు 15,500 ఫీజు కట్ చేసుకున్నారని, తనకు తన డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఇంటర్మీడియేట్ జిల్లా అధికారికి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.మధిర ప్రాంతానికి చెందిన కాటారపు జయరాజు తన కుమార్తె ఇంటర్ చదువుతుందని జనన ధృవీ కరణ పత్రం కోసం రెండు నెలల నుంచి తిరుగుతున్నానని, తన కుమార్తెకి త్వరగా బర్త్ సర్టిఫికెట్ ఇప్పించాలని కోరుతూ దరఖా స్తు చేసుకోగా, ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ అవస ారమైన చర్యలు చేపట్టాలని అన్నారు.పెనుబల్లి మండలం రామ చంద్రాపురం గ్రామానికి చెందిన కొర్సా ప్రభాకర్ తాము 1985 నుంచి పోడు భూములు సాగు చేసుకుంటున్నామని, 2022 లో తమకు మూడు ఎకరాల తొమ్మిది గుంటల భూమి ఆర్వోఎఫ్ఆర్ సర్వే వచ్చిందని, పట్టాదారు పాసు పుస్తకం మాత్రం ఒక ఎకరం 6 గుంటలకు మాత్రమే వచ్చిందని,మిగిలిన రెండు ఎకరాల మూడు గుంటల భూమికి ఆర్వోఎఫ్ఆర్ పట్టా పాస్ బుక్ మంజూ రు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,తహసిల్దార్ పెను బల్లికి రాస్తూ పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అధికా రులు, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి ఏ.అరుణ, పాల్గొన్నారు.

# ఆదిత్య మెడికల్ అకాడమీ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే







**మేడ్చల్ కాప్రా :**మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం ఈసీఐఎల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆదిత్య మెడికల్ అకాడమీ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.మంచిగా కోచింగ్ ఇచ్చి విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కు పునాదులు వేయాలని ఆయన అన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.ఈకార్యక్రమంలో హౌసింగ్ బోర్డు మీర్పేట్ కార్పొరేటర్ శ్రీ ప్రభుదాస్, భాను గౌడ్, హేమా మేడం ,రాబిన్సన్ మహేష్ గౌడ్,నవీన్ గౌడ్ ,జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నడుచేందుకు దారిలేక నరకయాతన అనుభవిస్తున్న కాలనీ వాసూలు

## కలెక్టర్ ఆఫీస్ మెట్లేక్కిన కాలనీ ప్రజలు





**మేడ్చల్ జవహర్ నగర్ :**మేడ్చల్ జిల్లా, కాప్రా మండలం, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, 28 వ డివిజన్ శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనిలో ప్రభుత్వ పథకాలు కానీ, కనీసం వసతులు కానీ లేవంటూ వందల వార్త కథనలు వచ్చిన వాటిని పట్టించుకున్న ప్రభుత్వ అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ లేరు. రెండు నెలల క్రితం అనగా 29 డిసెంబర్ 2024 న 250 మీటర్ల భూగర్భ డ్రైనేజ్ పనులు చెయిస్తామని జవహర్ నగర్ 28వ డివిజన్ స్థానిక మాజీ కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కారింగుల శంకర్ గౌడ్ మరియు డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీ వాసుల సమక్షంలో ప్రోటోకాల్ విస్మరించి అప్పటి జవహర్ నగర్ మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ అధికారులను అనుసంధానం లేకుండా శంకుస్థాపన చేశారు.తదనంతరం పనులు ప్రారంభించిన వెంటనే పక్కనే స్థలం ఉన్న ప్రయివేట్ వ్యక్తి ఈ స్థలం నాది అంటూ, దీంట్లో పనులు చేయరాదని అడ్డుపడ్డాడు. ఇదేంటని అప్పటి కార్పొరేటర్ అడదగా అదేమీ లేదని త్వరలోనే పనులను ప్రారంభిస్తామని చెప్పి నెల రోజులైనా పట్టించుకోకపోవడంతో శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనీ సొసైటీ సభ్యులు మున్సిపల్ అధికారులను కాలువగా, మీ కాలనిలో శంకుస్థాపన చేసిన పనులకు మాకు ఏలాంటి సంబంధం లేదని జవాబు ఇచ్చారు. దానితో కమిటీ సభ్యులంతా వెంటనే రాకపోకలకు కాలనీ వాసులు, విద్యార్థులు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారని పనులు చేపట్టాలని కోరగా, మీ రోడ్డుపై ప్రవేట్ వ్యక్తులు కోర్టు నుండీ స్టే తెచ్చుకున్నారని అన్నారు. దానితో ఏం చేయాలో తెలియక మున్సిపల్ అధికారుల కు, రెవిన్యూ అధికారులకు, పోలీస్ సిబ్బంది కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇదంతా జరిగి నెల అవుతున్న ఎవ్వరు పట్టించుకోపోవడం వల్ల ఈ రోజు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కి ప్రజా పాలనలో కాలనీ వాసులంతా కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనీ సొసైటీ సభ్యులు, కాలనీ వాసులు మాట్లాడుతూ, మా సమస్యల పరిష్కంచకపోతే ప్రజా భవన్ లో పిర్యాదు చేస్తామని, జవహర్ నగర్ భూమాంత ప్రభుత్వానిదే అంటూ ప్రభుత్వం, రెవిన్యూ అధికారులు అంటుంటే ప్రజలు నడిచే బాట ప్రయివేటు వ్యక్తులది ఏలా అవుతుందని, ఇదంతా చోద్యం చూసినట్లు చూస్తున్న అధికారుపై, స్థానిక ప్రజాప్రతినిధుల పై కాలనీ వాసులు మండిపడుతున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మి నరసింహా స్వామీ కాలనీ అధ్యక్షుడు కెకె చారి, జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ ,గౌరవ అధ్యక్షులు ఎం.లక్ష్మీనారాయణ,ముకర రవి , కొండ్రాత్రి నరేష్ ,ఆర్గనైజర్ సెక్రెటరీ భాష్పాక మహేందర్ ,ఉపాధ్యక్షులు గుమ్మడి రాజు వెంకన్న ,సహాయ కార్యదర్శులు .మన్నే జ్యోతి ,వెన్నెల, మౌనిక ,స్వప్న, సాయిలు ,నర్మద,పోరండ్ల అశోక్ గోపి,కాలనీ వాసులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జలమండలి యం.డి. అశోక్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి :** వచ్చే ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని, ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చూడాలని , మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని ఏడు జే.ఏ.సి కాలనీలలో డ్రేయిన్ ఔట్లేట్ ఏర్పాటుతో పాటు నీటి కనెక్షన్లు ఏర్పాటు చేయాలని, కౌకూర్ జనప్రియ ఆర్కేడ్ లోని 600 ఫ్లాట్లకు మంచినీటి కనెక్షన్లను పునరుద్ధరించాలని, ఫాదర్ బాలయ్య నాగర్ రిజర్వాయర్లో తరచూ పంపులు రిపేర్ అవుతున్నాయని, కొత్తవి మార్చాలని,మల్కాజిగిరి నియోజక ర్గానికి సరఫరా అయ్యే నీటిని కొంతమేరకు పారిశ్రామిక అవసరాలకు సరఫరా చేయడం మానుకోవాలని,మంచినీటి సరఫరా సమయం పెంచాలని, గౌతం నగర్ వాటర్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ పునరుద్ధరించాలని, అదే విధంగా మల్కాజిగిరి పరిధిలోని 1300 మంది కన్నుమర్ల మీటర్ కాన్ నెంబర్లు మహీంద్రా హిల్స్ సెక్షన్ కు మార్చాలని కోరారు తద్వారా మంచినీటి సరఫరా కూడా మెరుగ్గా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు, అదే విధంగా నియోజకవర్గ పరిధిలో దాదాపు 70 బోర్లకు మరమత్తులు చేయించాలని, మల్కాజిగిరి డివిజన్ కృపా ఆనంద్ అపార్ట్మెంట్స్ లో ఒక్క రూపాయి కనెక్షన్లను పునరుద్ధరిం చాలని రెండు పవర్ బోర్లు కూడా వేయించాలని జలమండలి యం.డి. అశోక్ రెడ్డి ని కోరిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత, సీనియర్ నాయకులు బద్దం పరశు రామ్ రెడ్డి, జగదీష్ గౌడ్, డోలి రమేష్, అమీనుద్దిన్, లక్ష్మణ్ యాదవ్,శరణగిరి, సందీప్ రెడ్డి గో ఉన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# చెందిప్ప అభివృద్ధి గుర్తించి సన్మానించిన ఎన్ సి డి సమస్త చైర్మన్ శ్రీనివాస్ రావు



**శంకర్పల్లి** రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం లోని చందిప్ప గ్రామ అభివృద్ధికి ఎంతగానో పాటుపడిన మాజీ సర్పంచ్ స్వప్నమోహన్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, చెందిప్ప ఆలయ గౌరవ అధ్యక్షులు సదానందం గౌడ్, లను గ్రామ అభివృద్ధి కి ఎత్తగానో కృషి చేశారని వారి సేవను గుర్తించి ఎన్ సి డి సమస్త లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 ఏ డిస్టిక్, రీజినల్ చైర్ పర్సన్ రీజియన్ వన్, శ్రీనివాసరావు వారి సేవలు చెందిప్ప గ్రామ అభివృద్ధికి, మరకత శివాలయ అభివృద్ధికి కానీ ఎంతో గాను సేవలు చేసినందుకు వారిని గుర్తించి ఫిలిం నగర్ లోని క్లబ్ హౌస్ కి పిలిపించి జ్యోతిర్మయి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు.

# ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**కూకట్ పల్లీ ఫిబ్రవరి 24 :**కూకట్ పల్లీ సర్కిల్ అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ సందర్శించారు. సోమవారం పాఠశాలలో ని ఏ1వన్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ల్యాబ్ ను జిల్లా విద్యాధికారి విజయ కుమారితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఉన్నత పాఠశా లను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు సిలబస్ వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థుల కు చదువు గొప్పతనం వివరించి,వారిలో ఆత్మస్థైర్యం నింపారు.కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధా పద్మజ, పిఎస్ హెడ్మాస్టర్ అనుసూయ, ఏ ఎం ఓ రవీందర్ రాజు,ఏఏపిసి స్కూల్ చైర్మన్ దుర్గాభవాని, ఉపాధ్యాయులు మోహన్ రావు,సీతాలక్ష్మి, సిద్దయ్య, విటల్ గౌడ్,శ్రీనివాస్,కిరణ్మయి, విజయలక్ష్మి,సుధారాణి, గోవిందు, గొడుగు శ్రీనివాస్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటీఎం ను ధ్వంసం చేసిన దుండగులు



**నర్సాపూర్,** ఏటీఎం లోకి చొరబడి దొంగతనానికి ప్రయత్నించిన సంఘటన నర్సాపూర్ పట్టణంలో చోటుచేసుకుంది. ఎస్సై లింగం తెలిపిన వివరాల ప్రకారం నర్సాపూర్ పట్టణంలోని గోల్డెన్ చికెన్ పక్కన గల యాక్సిస్ బ్యాంకు ఎటిఎం లోకి గుర్తు తెలియని దుండగులు ఆదివారం రాత్రి చొరబడి మిషన్ ను పగలగొట్టి డబ్బుల కోసం ప్రయత్నించగా అవి రాకపోవడంతో దుండగులు పారిపోయారని తెలిపారు. ఇట్టి విషయంపై యాక్సిస్ బ్యాంక్ ఛానల్ ఎగ్జిక్యూటివ్ నీరుడు యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై లింగం తెలిపారు.

# ఎల్లమ్మ పండగకు హాజరైనా నాగారం కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు..





**కీసర మండల :**మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధి లోని 14వ వార్డు లో ఎల్లమ్మ టెంపుల్ వద్ద జరిగినా ఎల్లమ్మ పండుగకు నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డిపాల్గొన్నారు.మరియు నాగారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టి నాయకులు హాజరై అమ్మవారిని దర్శించుకునీ , దీవెనలు పొందారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు ఆలయ కమిటీ మెంబర్లు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**చౌటకూర్//ఫిబ్రవరి 24 :**చౌటకూర్ మండలంలోని తాడ్ దాన్ పల్లి ప్రాథమిక పాఠశాల లో సోమవారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు ఉత్సాహంగా బోధించారు ప్రధానో పాధ్యాయురాలుగా రక్షిత, ఉపాధ్యాయులు కె అంతిక మోక్ష శ్రీ సృజన ఏ అవంతిక సుప్రియ తన్వీర్ ఎంఈఓ రియాన్ డీఈవో వినయ్ పిటి శ్రీధర్ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు మంగమ్మ, ఉపాధ్యాయులు విజయ మహమ్మద్ షఫీ అంగన్వాడి టీచర్ మంజుల లలిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు





# అక్షయ విద్యా కమ్యూనిటీ లెర్నింగ్, స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించిన గవర్నర్

**కూకట్ పల్లీ ఫిబ్రవరి 24 :**కూకట్ పల్లీ సర్కిల్ ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ లో అక్షయ విద్య ఫౌండేషన్ వారి ,జిహెచ్ఎంసి సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ విద్య కమ్యూనిటీ లెర్నింగ్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ను సోమవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ ప్రారంభించారు. పి ఏ సి చైర్మన్ అరికెపూడి గాంధీ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు కూకట్ పల్లీ జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ యూసీడి అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి , కూకట్ పల్లీ డీసీ గంగాధర్ బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ బాలానగర్ ఏసీపీ హన్మంత రావు జగదిరిగుట్ట ఇన్స్పెక్టర్ నర్సింహ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుత తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ వర్మ ,అక్షయ విద్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో , జి హెచ్ ఎమ్ సి సహకారంతో అక్షయ విద్య కమ్యూనిటీ లెర్నింగ్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ఎల్లమ్మ బండ ప్రాంతంలో ప్రారంభించు కోవడం చాల సంతోషకరమైన విషయం అని, ఇక్కడి ప్రాంత పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని ,ఈ చక్కటి సదావకాశంను సద్వినియోగపర్చుకొని ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అక్షయ విద్య ఫౌండేషన్ సేవలు అమోఘం, పేద



విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపే కాంతి రేఖ అక్షయ విద్య ఫౌండేషన్ వారు 12 ఏళ్ల నుంచి అక్షయ విద్య ఫౌండేషన్ బడుగు, బలహీన వర్గాల పేద పిల్లలకు ఉచిత విద్యను . పేదవాళ్ల యొక్క జీవితాలు విద్య ద్వారానే మారుతోందని ఒక వ్యక్తి గనుక చదువుకుంటే మూడు తరాల తలరాత మారుతుంది అనే సిద్ధాంతంతో వేలాది మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తుంది.ఈ 12 ఏళ్లల్లో సాధించినటువంటి విజయాలను స్మరించుకుంటూ 500 మంది విద్యార్థులు గురుకుల సీట్లు సాధించారు. విప్రో, గూగుల్, అలాగే ప్రభుత్వ రంగ సంస్థలైన పోస్టల్ డిపార్ట్మెంట్,డీ.ఎ.స్సీ లో ఉద్యోగాలు సాధించారు.



ప్రతిష్టాత్మకమైన ఐఐటీ ఖరగ్పూర్ లాంటి విద్యాసంస్థల్లో సీట్లు సాధించారు.తల్లిదండ్రులు లేని, విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి,వారి ఉన్నత చదువులకి స్కాలర్ షిప్ ను అందించడంఆకాశమే హద్దుగా ప్రపంచం శాస్త్ర ,సాంకేతిక నైపుణ్యాలు అస్త్రాలతో దూసుకుపోతుంది.విద్యార్థులు సృజనాత్మకత ,వినూత్నతకు గుణాత్మకమైన నైపుణ్యాలు జోడిస్తూ నవీన ఉపాధి ,ఉద్యోగ అవకాశాలు పొందాలి.చదువుకొని తల్లిదండ్రుల కు ,సమాజంకు మంచి పేరు ప్రఖాతులు తీసుకురావాలి పి ఏ సి చైర్మన్ గాంధీ విద్యార్థులకు తెలియచేశారు. అక్షయ విద్య ఫౌండేషన్ వారికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని అన్నారు.

# చౌటకూర్ మండల స్పెషల్ ఆఫీసర్ గా ఎం వసంత కుమారి

**చౌటకూర్// ఫిబ్రవరి 24 :**
సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల స్పెషల్ ఆఫీసర్గా ఏం వసంతకుమారి జిల్లా పశు వైద్య అధికారని ఇలా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఉత్తర్వులు జారీ చేశారు సోమవారం చౌటకుర్ మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు వసంత కుమారి మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేస్తానని అందరికీ అందుబాటులో ఉంటానని చెప్పారు అనంతరం స్పెషల్ ఆఫీసర్ వసంత కుమారి నీ మండల ఎంపీడీవో కె శంకర్ ఎంపీఓ శ్రీకాంత్ కార్యదర్శి సందీప్ గౌడ్ జూనియర్



సహాయకులు ప్రీతం వసంత కుమారి శాలువాతో సత్కరించి



స్వాగతం పలికారు

# జవహర్ బాల్ మంచ్ రెండవ జాతీయ సదస్సులో పాల్గొన్న స్టేట్ కోఆర్డినేటర్ జిట్ట అసలు యాదవ్

**కూకట్ పల్లీ ఫిబ్రవరి 24(:** కూకట్పల్లి సర్కిల్ జవహర్ బాల్ మంచ్ సంవ్వాడ్ 2025 రెండవ జాతీయ సదస్సు
కర్ణాటక రాష్ట్రం బెంగళూరు లోని కేంబ్రిడ్జ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సీఐటీ లో జరుగుతున్న సదస్సు కి తెలంగాణ రాష్ట్ర జవహర్ బాల్ మంచ్ స్టేట్ కోఆర్డినేటర్ జిట్ట సునీల్ యాదవ్ పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో జాతీయ జవహర్ బాల్ మంచ్



చైర్మన్ జి వి హరి , కర్ణాటక రాష్ట్ర విద్యా శాఖ మంత్రి వర్యులు ఏం సి.సుధాకర్ కేంబ్రిడ్జ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అధినేత డి కె మోహన్ ,కేంబ్రిడ్జ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సీఈఓ డి కె నితిన్ ,తెలంగాణ రాష్ట్ర జవహర్ బాల్ మంచ్ చైర్మన్ మామిడి రిషికేశ్ రెడ్డి మరియు జాతీయ కోఆర్డినేటర్ లు,వివిధ రాష్ట్రాల చైర్మన్ లు మరియు కోఆర్డినేటర్ లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

**కూకట్ పల్లీ ఫిబ్రవరి 24 :**కూకట్ పల్లి నియోజక వర్గంలోని బాలనగర్ డివిజన్ గిరి సాగర్ రాజు సాగర్ ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు మధు ఆధ్వర్యంలో వంద మంది యువకులు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. యువకులందరికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధిలో అగ్రగామిగా



నిలిచిందని, కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన 14 నెలల్లో నియోజకవర్గానికి మొండిచేయ్యి చూపిందని ఎమ్మెల్యే అన్నారు. సంక్షేమ పథకాలు అందిస్తామని మహిళలకు రెండు వేల ఐదు వందలు, పెన్షన్లు 4వెలు రూపాయలు అందిస్తామని తప్పుడు వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు బుద్ధి చెప్పే రోజులు ముందున్నాయని అందుకే కాంగ్రెస్ పార్టీ యువకుల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.

# యుద్ధాలతో పాఠాలు నేర్వని అగ్రదేశాలు!

ఉక్రెయిన్ యుద్ధానికి మూడేళ్లు పూర్తయ్యాయి. ఉక్రెయిన్ యుధం కారణంగా ఈ మూడేళ్లలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. అనేక దేశాలు ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభావితం అయ్యాయి. రష్యా అధినేత పుతిన్ అహంకారం, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ మూర్ఖత్వం కారణంగా ఇరు దేశాల ప్రజలు కూడా తీవ్రంగా నష్టపోయారు. అయినా యుద్ధం అయిపోయిదంనడానికి లేకుండా పోయింది. అడపాదడపా దాడులు సాగుతూనే ఉన్నాయి. అలాగే ఇజ్రాయిల్, పాలస్తీనా యుద్ధం కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతానికి నివురుగప్పిన నిప్పులా ఉంది. ప్రపంచంలో రాజ్యాధినేతల కారణంగా చిన్నచిన్న దేశాలు చిగురుటాకులా వణుకుతున్నాయి. ఒక్క ఉక్రెయిన్ యుద్ధం కారణంగానే ప్రపంచం ఎంతగా నష్ట పోయిందీ అందరికీ తెలుసు. ప్రధానంగా ధరలపై విపరీత ప్రభావం చూపింది. ఆర్తిక వ్యవస్థలు చిన్నాభిన్నం అయ్యాయి. ఈ సమయంలో అన్ని దేశాలు ఉమ్మడి నిర్ణయం తీసుకుని భవిష్యత్ యుద్దాల నివారణకు పూనుకోవాలి. మధ్యయుగాల్లో దాడులతో ఆయా దేశాలను కబళించిన రాజ్యకాంక్ష ఉన్న నేతల తరహాలోనే నేటి అగ్రరాజ్యాలు వ్యవహరిస్తున్నాయనడానికి ఎలాంటి సంకోచం అవసరం లేదు. ఇలా సైనిక పాటవం ఉన్న దేశాలు ఇదిగో యుద్ధం అదిగో యుద్ధం అంటూ పరిస్థితులను వేడెక్కించడం కారణంగా ప్రజల బతుకులు ఛిద్రం అవుతున్నాయి. ఇలాంటి పరిస్థితి కొనసాగితే ఇప్పుడు ప్రతి దేశం సైనికంగా బలపడాలి. అలాగే చుట్టుపక్కల ఉన్న దేశాలు సైనిక కూటమిగా ఏర్పడాలి. ఇతరదేశాల దాడులను తట్టుకునేందుకు సైనికంగా బలమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరాన్ని ఉక్రెయిన్ యుద్ధం పాఠాలు నేర్పు తోంది. లేకుంటే ఉక్రెయిన్లా లొంగిపోక తప్పదు. ఇటీవలే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉక్రెయిన్ అధినేత జెలెన్÷-స్కీనే తప్పుపట్టారు. ఆయన టర్మ్ అయిపోయిన నేతగా ప్రకటించారు. అలాగే గాజాను ఆక్రమించు కుంటామని అన్నారు. ఉక్రెయిన్తో యుద్ధాన్ని ఆపడానికి రష్యాను కట్టడి చేయడానికి ప్రపంచదేశాల్లో ఏ ఒక్కటీ ప్రయత్నించలేదు. అగ్రరాజ్యాలు తలచుకుంటే ఏ దేశం మీదయినా దాడులు చేయవచ్చని తాజాగా ఉక్రెయిన్ యుద్ధంతో మరోమారు తేలిపోయింది. సైనికపరంగా..ఆర్థికంగా బలంగా ఉంటే చాలని రష్యా, అమెరికాలు తేల్చేశాయి. ఇక అణు సామర్థ్యం ఉంటే అంతే సంగతులు. రేపు చైనా కూడా ఇదే నీతిని అవలంబిస్తుందని వేరుగా చెప్పనక్కర లేదు. పక్కనే ఉన్న తైవాన్ తమ భూభాగమే అని వాదిస్తోంది. అనేకమార్లు దాన్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేసింది. భారత్తో గిల్లి కజ్జాలు పెంచు కుంటోంది. భారత్లో ఉన్న అరుణాచల్ తమదే అంటోంది. టిబెట్ను అప్పనంగా ఆక్రమించుకుంది చాలక, పాక్ను ఎగదోస్తోంది. రెండో ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచం అత్యంత ప్రమాదకరపరిస్థితిలో ఉందని తాజా ఘటనలు రుజువు చేశాయి. గత ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే అగ్రరాజ్యాలుగా ఎదిగిన అమెరికా, రష్యాలు దాడులకు తెగబడుతూనే వచ్చాయి. అమెరికన్లు 1975లో వియత్నాం నుంచి నిష్క్రమించారు. 28 సంవత్సరాల అనంతరం 2003లో ఇరాక్ను ఆక్రమించారు. సోవియట్ యూనియన్ సైన్యం 1989లో అఫ్ఘనిస్తాన్ నుంచి వెనక్కి వెళ్లిపోయింది. తరవాత తాలిబన్లను అణచివేసే క్రమంలో అమెరికా అఫ్గాన్లో పాగా వేసి చేయి కాల్చు కుంది. 33సంవత్సరాల అనంతరం రష్యా సైన్యం ఉక్రెయిన్ను దురాక్రమించింది. అమెరికా రష్యాల అగ్రరాజ్య అభిజాత్యాలకు సమస్త ప్రపంచమూ, ముఖ్యంగా వియత్నాం, అఫ్ఘనిస్తాన్, ఇరాక్, ఉక్రెయిన్లు భయానక మూల్యాన్ని చెల్లించుకుంటూనే ఉన్నాయి. ఏ చిన్న కారణం దొరికినా అగ్రరాజ్యాలు తమ ప్రతాపం చూపిస్తున్నాయి. రష్యా, అమెరికాల సరసన ఇప్పుడు చైనా కూడా చేరబో తున్నది. తన ప్రతాపం చూపేందుకు అది అడపాదడపా యత్నిస్తూనే ఉంది. భారత్ వంటి పెద్ద దేశాన్ని కూడా అది భయపెడుతూనే ఉంది. ఇలా పొరుగు దేశం ఉక్రెయిన్ను రష్యా దురాక్రమించడమే ఇందుకు తాజా ఉదాహరణగా చెప్పుకోవాలి.

## కాగజ్‌నగర్ మండలం ఈస్గాం ఆలయం సమీపంలో ని బ్రిడ్జ్ వద్ద రాస్తా రోకో నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**దాదాపుగా అరగంట పాటు నిలిచిపోయిన రాకపోకలు**




**కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా//**బ్రిడ్జ్ వద్ద అనేక మందికి ఆక్సిడెంట్లు అవుతున్నాయని బ్రిడ్జ్ ను వెడల్పు చేయాలని లేని పక్షంలో కాగజ్‌నగర్, ఈస్గాం ప్రజల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించిన ఆర్ఎస్పీ.

## పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ మిస్

**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా :**కాగజ్నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్తిమీరు గ్రామానికి చెందిన మిట్ట సందీప్ తన మొబైల్ మిస్ అయ్యింది అనే కంప్లైంట్ తో పోలీస్ స్టేషన్ లో సంప్రదించగా, ఎస్సై సందీప్ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ లొకేషన్ గుర్తించి, ఈరోజు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదారుడికి తన మొబైల్ ఫోన్ అందించడం జరిగింది.

## జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి : టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జర్నలిస్టుల నిరసన. డిఆర్ఓ కు వినతిపత్రం అందజేత**

**కొల్లాపూర్ ఫిబ్రవరి 24:** రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేసి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రజా వాణిలో డిఆర్ఓ కు అందజేశారు.టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ, పరిపూర్ణం,భాస్కర్ రామచంద్రయ్య,కాలూరి శ్రీనులు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మరాయన్నారు. అనేక ఒడిదుడు కుల మధ్య వృత్తి బాధ్యతలు నిర్వహిస్తున్నారని వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడేషన్, హెల్త్ కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని కనీస సమస్యలను పరిష్కరించకుండా ఏండ్ల తరబడి జాప్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలి. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలి. జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్లస్థలాలు ఇవ్వాలని కోరారు.కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు.మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలని, మహిళా జర్నలిస్టులకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తొలిరోజు ఉభయసభల్లో గవర్నర్ ప్రసంగం

### మొక్కుబడిగా హాజరై నిష్క్రమించిన జగన్

**అమరావతి,ఫిబ్రవరి24:** ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. అయితే జగన్ సహా వైకాపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభకు హాజరయ్యారు. వీరంతా గవర్నర్ ప్రసంగానికి అడ్డుతగులుతూ.. నినాదాలు చేశారు. ఐదు నిముషాలు నినాదాలు చేసిన అనంతరం వైఎస్ జగన్ సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. ఆయన వెంట వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లిపోయారు. గవర్నర్ ప్రసంగం కొనసాగుతుండగానే వారు నిష్క్రమించారు. గవర్నర్ ప్రసంగానికి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు అడ్డుతగులుతూ.. నినాదాలు చేశారు. 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి.. ప్రతిపక్షాన్ని గుర్తించండి' అంటూ నినాదాలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై గవర్నర్ మాట్లాడారు. ప్రజల గొంతు వినాలంటే ప్రతిపక్షం హోదా ఇవాలంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాల మధ్య గవర్నర్ ప్రసంగం కొనసాగించారు. స్పీకర్ పోడియం వద్దకు వచ్చి నినాదాలు చేశారు. జగన్ తన సీట్‌లోనే కూర్చొని చూస్తున్నారు. సేవ్ డెమోక్రసీ అంటూ నినాదాలు చేసారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, జగన్ పక్క పక్కనే కూర్చొని చూస్తున్నారు. కొద్దిసేపు నినాదాలు చేసి సభ నుంచి వైఎస్సార్‌సీపీ ఎంఎల్‌ఏలు వెళ్లిపోయారు. అసెంబ్లీ బయట వైఎస్సార్‌సీపీ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం అంటే ప్రభుత్వానికి చిన్న చూపని, ప్రతిపక్ష హోదా కల్పించాలని మొదటి నుంచి కోరుతున్నామని అన్నారు. ప్రతిపక్షం అంటే ప్రజా పక్షం అని గుర్తుంచుకోవాలన్నారు. రైతుల సమస్యలపై గొంతూ విప్పాలంటే మాకు అసెంబ్లీలో మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. రైతు సమస్యలపై పోరాడుతుంటే కేసులు పెడుతున్నారని బొత్స సత్యనారాయణ అన్నారు.

## వడివడిగా ఇక అమరావతి అడుగులు

**అమరావతి,ఫిబ్రవరి24:** అమరాతి విషయంలో సిఎం జగన్ తప్పటడుగులు వేశారని కోర్టులు, కేంద్రం చెప్పినా జగన్ ప్రభుత్వం మాత్రం తప్పుదిద్దుకునే ప్రయత్నం చేయకపోవడంతో రాజధాని అన్నదఇ లేకుండా ఆంధ్రద్రదేశ్ ఐదేళ్ల పాటు అంధకారంలో మగ్గింది. ఇది ఓ మూర్ఖ చక్రవర్తి కారణంగానే ఇలా జిగిందని చెప్పుకోవాలి. విశాఖ రాజధాని అని చెబుతూ వచ్చి ప్రజలు నమ్మించే ప్రయత్నంలో విలాసవంతమైన భవనాలు నిర్మించుకున్నారు. అధికారంలోకిరాగానే ఐదేళ్ల క్రితమే ఆ పని చేసివున్నా ఈ పాటికి ఎపికి ఓ రాజధాని అనేది ఉండేది. విశాఖను కూడా రాజధాని చేసుకుంటే అడ్డుకునే వారు ఉండేవారు కాదు. కానీ మూడు రాజధానుల పేరుతో ఆడిన నాటకాలు ఎపి పురోభివృద్ధిని పూర్తిగా దెబ్బతీసాయి. రాజధాని అన్నది లేకుండా చేశాయి. అందుకే దానిని సరిదిద్దు కోవాలని అధికార టిడిపి సంకల్పించింది. కేంద్రం కూడా నిధులు సమకూరుస్తోంది. చంద్రబాబు రాకతో మళ్లీ అమరావతి పనుల్లో వేంగ పుంజుకుంది. పనులు ప్రారంభించడానికి ముమూర్తం కూడా కుదిరింది. త్వరగా పూర్తి చేయాలనే వివిధ పార్టీల నేతలు అభిప్రాయపడుతున్నారు. గత ఐదేళ్ల పాలపా కాలంలో జగన్ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మూడు రాజధానులతో ప్రజలను గందరగోళంలోకి నెట్టేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా రాజధాని అమరావతి నిర్మాణానికి దోహదపడి ఉంటే బాగుండేది. అమరావతికి సంబంధించి చంద్రబాబు నాయుడు పట్టుదలతో ముందుకు సాగుతున్నారు. ఈ విషయాన్ని తేలికగా తీసుకోవద్దన్నారు. రాజధాని లేని రాజ్యం లాగా ఆంధ్రపద్రేవ్ కొనసాగడం ఎంతమాత్రం సరికాదన్నారు. గత ప్రభుత్వంపై కక్షతో ఇలాంటి కీలక విషయంలో తీసుకున్న నిర్ణయాలు ప్రజల భవిష్యత్‌ను అంధకారంలో పడేశాయని బాబు అన్నారు. అమరావతి కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచారు. రాజధానిగా తాము అమరావతికి కట్టుబడి ఉంటామని అన్ని పార్టీల నేతలు అన్నారు. అమరావతిని పక్కన పెట్టడంతో ఎపికి పెట్టుబడులు వెనక్కి పోయాయని టిడిపి నేతలు అన్నారు. రైతుల ఆందోళనతో జై అమరావతి నినాదం హోరెత్తినా జగన్ ఊనాడు ప్యాలెస్ నుంచి బయటకు రాలేదు.

## మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప భాజపాలోకి ఆహ్వానించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు

**సిర్పూర్ టౌన్ :** ఈరోజు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ప్రసంగించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప గారి పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని, కాంగ్రెస్ పొమ్మంటుందని, బిఆర్ఎస్ వద్దంటుందని, ఈ సందర్భంలో వారిని భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. వారి అనుభవానికి, వయసుకు సముచి త గౌరవం కల్పిస్తామని,భారతీయ జనతా పార్టీ బలోపితం కోసం కృషి చేయాలని వారికి పిలుపునివ్వడం జరిగింది.అలాగే సిర్పూర్ నియోజకవర్గంలో అతిథి నాయకులు పర్యటనలు చేస్తూ విమర్శలు చేస్తున్నారని అన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్



ఇండియా ద్వారా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గత సంవత్సరం 10 లక్షల క్వింటాల పత్తి కొనుగోలు చేస్తే, ఈ సంవత్సరం 20లక్షల క్వింటాల్ల పత్తి కొనుగోలు చేసి రూ.1500 కోట్ల రూపాయలు రైతుల ఎకౌంట్లో జమ చేయడం జరిగిందని, ఇది కేవలం నరేంద్ర మోడీ ప్రభుత్వ కృషి వలన సాధ్యమైందని తెలిపారు.అలాగే ఆర్ అండ్ బీ మరియు పంచాయతీరాజ్ రోడ్ల కోసం నిధులు మంజూరు చేయించడం జరిగిందని, కొన్ని పనులు ప్రారంభమయ్యాయని, కొన్ని పనులు ప్రారంభించాల్సి ఉందని, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలియ జేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు ఓటేసి, ప్రశ్నించే గొంతుకలకు బలాన్ని చేకూరాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాజపా సంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మాజీ జడ్పీటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, మండల అధ్యక్షురాలు లావణ్య, నీరటి సత్యనారాయణ, ఏల్మలే శంకర్, అశోక్ ఆర్య పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని

**జిల్లా కలెక్టర్ కు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకుల వినతి**

**ఆసిఫాబాద్ :**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటు న్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే కు ఫెడరేషన్ నాయకులు వినతిపత్రం అందించారు. గత కొన్నేళ్లుగా జర్నలిస్టులు సమస్యలు ఎదుర్కొంటున్నా వాటి పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయడం లేదని ఆ వినతిపత్రం లో పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా జర్నలిస్టుల సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరి స్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు చేసింది ఏమీ



లేదని పేర్కొన్నారు. జర్నలిస్టులకు వెంటనే నూతన అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, పెన్షన్ స్కీమ్ వర్తింపజేయాలని, ఇళ్ళు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. నిక్కచ్చిగా,నిఖార్సైన వార్తలను రాస్తున్న విలేకరులపై దాడులు పెరుగుతున్నాయని, ఈ దాడుల నివారణకు ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు చిన్న, మధ్యతరహా పత్రికలకు ప్రభుత్వ గుర్తింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు జి మహేష్, ప్రధాన కార్యదర్శి పర్వతి రాజశేఖర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు టి. సురేందర్ రావు, సభ్యులు పి. సంతోష్, పి. నాగేందర్, ఎం .విష్ణు గౌడ్, బి కిరణ్, రవి పాల్గొన్నారు.

## జిల్లాలో మొదలైన మంచి నీటి కష్టాలు

**ఫిబ్రవరి లోనే ఇలా ఉంటే రాబోయే రెండు నెలలో పరిస్థితి ఏంటి మరమ్మత్తులకు నోచుకోని సింగిల్ పీస్ బోరు మోటర్లు పట్టించుకోని పంచాయతీ కార్యదర్శులు ఉన్నతాధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలి**

**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 24 :** వికారాబాద్ జిల్లాలో ప్రజలు తాగునీటి కోసం పడరాని పాట్లు పడుతున్నారు. జిల్లా లోని వివిధ గ్రామాలకు కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడం, గ్రామాలలోని సింగిల్ పీస్ బోరు మోటార్లు పని చేయకపోవడంతో గ్రామలలో నీటి ఎద్దడి ఏర్పడింది.దీంతో ప్రజలు నీటి కోసం సమీప వ్యవసాయ బోరు మోటార్లను ఆశ్రయిస్తున్నారు.జిల్లాలోని ఆయా గ్రామాలలో తాగునీటి సమస్య రోజు రోజుకి తారాస్థాయికి చేరుకుంటుంది.ఫిబ్రవరి లోనే నీళ్ల కోసం ప్రజలంతా తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారు.అస్సలే వచ్చేది వేసవి కాలం గ్రామాలలో నీటి ఏద్దాడి తలెత్తకుండా జాగ్రత్త చేర్యాలు చేపట్టవలసిన అదికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.

**బిఆర్ఎస్ హయంలో పుష్కలంగా తాగు నీరు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కెసిఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎంతో ప్రతిష్ఠాత్మకమైన పథకం మిషన్ భగీరథ.



కేవలం రెండేళ్లలోనే ఈ పథకాన్ని ప్రారంభించి పూర్తి చేశారు. ప్రజల ఆరోగ్యాలను సంపూర్ణంగా ఉంచడంలో మంచినీటి పాత్ర కీలకం. అందుకోసం కలుషిత నీరు తాగి రోగాల బారీన పడకుండా ఉండాలనే ఉద్దేశంతో సుమారు రూ. 47 వేల కోట్లకుపైగా నిధులు కేటాయించి పనులను పూర్తి చేశారు. ఎక్కడికక్కడ పంప్ హౌస్‌లు నిర్మాణం చేపట్టడం వల్ల స్వచ్ఛమైన గోదావరి జలాలు మన ఇంటికి వస్తున్నాయి. ఒకప్పుడు తాగునీరు కావాలంటే.. ఇంట్లో ఒకరు నీటి కోసమే శ్రమపడాల్సిన పరిస్థితులలో నుంచి నేడు ప్రతి ఇంటి తాగు నీరు అందుతున్నది. ఇప్పుడు తెలంగాణలోని ప్రతి పల్లె జలకళతో ఇంటి వద్దకే తాగు నీరు అందించారు.

**కాంగ్రెస్ హయాంలో మొదలైన..తాగునీటి సమస్యలు..**

గడిచిన పదేళ్లలో ఎన్నడూ లేని తాగునీటి కరువుని కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన మొదటి నుండి తాగునీటి సమస్యను తెలంగాణ రాష్ట్ర ప్రజలు మొత్తం ఎదురుకుంటున్నారని గత పదేళ్ల క్రితం రాష్ట్ర ప్రజలు తాగునీరు సాగునీటి కోసం ఏ విధంగా కష్టాలు ఎదుర్కొన్నారు.మళ్లీ పునరుద్ధమవుతున్నాయి మార్చి నెలలోనే తాగునీటి సమస్యలు ఇలా ఉన్నాయంటే ఏప్రిల్ మే నెలలో తాగునీటి పై మరింత ప్రభావం ఉంటుందో చూడాలి. మరి ఈ తాగునీటి సమస్యలన్నిటికీ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికి తీరుస్తుందోనని ప్రజలు ఆందోళన గురవుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యేలతో సంబంధిత అధికారులు ఈ తాగునీటి సమస్యపై చర్చించి వాటికి తగిన చర్యలు తీసుకొని జిల్లాలో తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న గ్రామాలను గుర్తించి ఆ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

**ఆయా గ్రామాలలో తాగు నీటి కోసం మహిళల కష్టాలు**

జిల్లాలో ఆయా గ్రామాలలో తాగు నీటి కష్టాలు ఆందోళన కలిగిస్తున్నాయి.ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా తాగునీటి సమస్యలు వెంటాడుతున్నాయి.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మళ్లీ పాత రోజులు తెచ్చాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.తాగునీటి సమస్యను పరిష్కరించే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్తే వారు మాత్రం వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భజలాలు అడుగంటుతున్నాయి.జలాశయాలలో రోజురోజుకీ నీటినిల్వలు తగ్గిపోతున్నాయి.అందుకే జిల్లాలో అక్కడక్కడ తాగునీటి కష్టాలు. మొదలయ్యాయని ఇందులో మాకు ఎలాంటి సంబంధం లేదన్నట్టు వ్యవహరిస్తున్నారు. మాకు నీటి సమస్య చాలా ఎక్కువగా ఉంది.నెల రోజులైనా నీళ్లు రావడంలేదు. అధికారులు పట్టించుకోవడంలేదు. కుళాయిలు లేవు. చాలా ఇబ్బందులు పడుతున్నాం ట్యాంకర్లను ఏర్పాటు చేసి నీటి సమస్య తీర్చాలని అధికారులను వేడుకుంటున్న వివిధ గ్రామాల మహిళలు, ప్రజలు.

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన - చైర్మన్లు కాంట్రాక్టర్లు

**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 24 పరిగి :** ప్రభుత్వ పాఠశాలల్లో సమూల మార్పులు తీసుకొచ్చేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన మన ఊరు-మన బడి పనులు పూర్తి చేసి రెండు సంవత్సరలు గడుస్తున్న పెండింగ్ బిల్లులు చెల్లించక పోవడంతో ఆవేదనకు గురవుతున్న బాధిత కాంట్రాక్టర్లు చైర్మన్లు, మన ఊరు-మన బడి'కార్యక్రమంలో భాగంగా మొదటి విడుత ˇలో ఎంపికైన పాఠశాలల్లో త్వరగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ కూడా ఒత్తిడి తేవడంతో లక్షల రూపాయలు వడ్డీలకు తెచ్చి పాఠశాలల్లో ప్రధానసమస్యలు,తాగునీరు,ఫర్నిచర్,మరుగుదొడ్లు, విద్యుత్తు, గ్రీన్ చాక్ బోర్డులు,పెయింటింగ్, ప్రహరీలు,కిచెన్ షెడ్ల



నిర్మాణం, శిథిలమైన తరగతి గదుల స్థానంలో కొత్తవి ఏర్పాటుచేసి,డిజిటల్ విద్యకు అవసరమైన తదితర వసతులను అందుబాటులోకి తీసుకొచ్చారు,ఇట్టి పనులు పూర్తి చేసి రెండు సంవత్సరాల గడుస్తున్నా బిల్లులు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ..సోమవారం దోమ మండలం బొంపల్లి గ్రామంలో కంప్యూటర్ క్లాసులను ప్రారంభించేందుకు విచ్చేసిన వికారాబాద్ జిల్లా ట్రైనింగ్ కలెక్టర్,ఉమా హారతి,కి కలిసి మన ఊరు మనబడి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిట్టెల వెంకటయ్య, బోడికె అరవింద్,గ్రామాల పాఠశాలల చైర్మన్లు కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ డిజిటల్ క్లాసులను ప్రారంభించిన - జిల్లా ట్రేని కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 24 పరిగి :** దోమ మండలంలో డిజిటల్ క్లాసులను ప్రారంభించిన ట్రైన్ కలెక్టర్, సోమవారము వికారాబాద్ జిల్లా దోమ మండలం బొంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 3వ నుంచి 5వ తరగతుల విద్యార్థులకు సాంకేతిక విద్యను అభ్యసించుటకు గాను ఏ వన్ (ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ) డిజిటల్ తరగతుల భోదనను కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన జిల్లా ట్రైని కలెక్టర్ ఉమా హారతి. మన ప్రభుత్వం రాష్టం లోని ఆరు జిల్లాలలో ప్రతి జిల్లా నుండి ఆరు పాఠశాలలను ఎంపిక చేసి పైలట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమన్ని జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువులో వెనకబడిన విద్యార్థు లను గుర్తించి వారికి కంప్యూటర్ ఆధారంగా సులువు గా నేర్చుకొనుటకు, విద్యార్థులు చేసే తప్పులను కూడ కంప్యూటర్ గుర్తించి, సరైన విదంగా నేర్చుకునుటకు ఎంతగానో దోహ దపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏ ఎస్ ఓ రమేష్, మండల విద్యాధికారి ఇ.



వెంకట్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎండీ.షఫీ,ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్,ఎంపీడీఓ నరేందర్,ఆర్ఐ సురేందర్, పంచాయతీ సెక్రటరీ మీనా, స్కూల్ ఛైర్పర్సన్ నసీమ, సి అర్ పి వెంకటేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపెద్దలు, యువకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అంబరాన్నంటిన 75 వసంతాల వజ్రోత్సవ వేడుకలు

**హన్మాజిపేట స్కూల్లో కలుసుకున్న పూర్వ విద్యార్థులు**
**పూర్వ విద్యార్థుల జన జాతర హన్మాజిపేట ఒడిలో 75 ఏళ్ల బడి**
**పండుగదశాబ్దాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు**
**కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
**మాజీ జడ్పీ చైర్ పర్సన్ రవీంద్ర గౌడ్ భావోద్వేగ ప్రసంగం**
**హనుమాజీపేట ను సినారె మండలం గా ప్రకటించాలని డిమాండ్ం**





**వేములవాడ :**
వేములవాడ మండలం హనుమాజీపేట గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల వజ్రోత్సవ 75 వసంతాల వేడుక సంబరాలు అంబరాన్నంటాయి. పదోతరగతి చదివిన అనంతరం కొన్నేళ్లకు పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మే శనం జరుపుకోవడం షరా మామూలే. కానీ ఇక్కడ మాత్రం 75 వసంతాల పూర్వ విద్యార్థుల వజ్రోత్సవ వేడుకలు జరుపుకొని సుమారు రెండు వేలకు పైగా పూర్వ విద్యార్థులు ఆనందంలో మునిగి పోయారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, మాజీ రాజ్యసభ సభ్యుడు, స్వర్గీయ సి. నారాయణరెడ్డి గ్రామంలో ఈ వేడుకలు నిర్వహించారు. నెల రోజులుగా 75 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకల కోసం పూర్వ విద్యార్థులు కలవాలనే తపన తో కొంతమంది యువకులు, పూర్వ విద్యార్థుల పట్టుదల,శ్రమ, కళ నేడు నిజమైంది. సి.నారాయణరెడ్డి ప్రభుత్వ పాఠశాల కోసం మూడెకరాల సొంత స్థలాన్నిచ్చిన ఈ ప్రభుత్వ పాఠశాలలోనే ఈ మూడు తరాల వేడు కలు ముచ్చటగా జరిగాయి. హన్మాజిపేటతో పాటు దాదాపు పది గ్రామాల పూర్వ విద్యార్థినీవి ద్యార్థులు, అప్పటి కొంతమంది అధ్యాపకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని గురువులకు సన్మానం చేశారు. పాఠశాలలో చదువుకున్న పదోతరగతి విద్యార్థుల బృందం పరిచయ కార్యక్రమం నిర్వ హించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. బడిని గుర్తుచేసుకుంటూ పోటాపోటీగా గ్రూప్ ఫొటోలు, సెల్ఫీలు దిగారు. వజ్రోత్సవాల్లో చిన్నారుల ఆటపాట అందరిని అలరించింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు కార్యక్రమానికి హాజరు కాలేదు వారు వజ్రోత్సవ వేడుకల సందర్భంగా సందేశాన్ని పంపించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కు అభినందనలు తెలుపుతూ పంపించిన సందేశాన్ని టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా సభకు చదివి వినిపించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1949 నుండి 2025 సంవత్సర వరకు 75 బ్యాచ్ ల పూర్వ విద్యార్థులను ఒకే వేదిక పైకి తీసుకురావడం సంతోషకరమన్నారు. నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. అనంతరం వజ్రోత్సవాల సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.వేములవాడ ఏఎస్పీ శేషా ద్రినిరెడ్డి హాజరై నిర్వాహకులను అభి నందించారు. కార్యక్రమం లో పాల్గొన్న పూర్వ విద్యార్థి మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తీగల రవీంద్ర గౌడ్, భావోద్వేక ప్రసంగం అందరిని ఆకర్షించింది. ఆలోచింపజేసింది కూడా. హనుమాజీపేటలో బాలికల జూనియర్ కళాశాల సినారె పేరు మీద మండల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ పాఠశాల నుంచి పైస్థానాలకు.. హన్మాజిపేట జెడ్పీ హెచ్ ఎస్ లో చదివి ఎంతోమంది వివిధ రంగాల్లో రాణించారు. అందులో ప్రధానంగా గ్రామానికి చెందిన స్వర్గీయ రచయిత డా.సి. నారాయణరెడ్డి, శాతవాహన రిటైర్డ్ వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ సంకశాల మల్లేశం, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, సీనియర్ పాత్రికేయులు తాహేర్ పాషా, మరిపెల్లి ప్రభాకర్, రాజకీయరంగంలో జడ్పీ చైర్మన్ గా వెలుగొందిన తీగల రవీంద్ర గౌడ్, హైకోర్టు న్యాయవాదీ తీగల రాంప్రసాద్, తోపాటు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఈ పాఠశాల విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాల్లో వెలుగొందుతున్నారు.వజ్రోత్సవాల విజయవంతానికి కృషి చేసిన ఆరు కమిటీలు 75 వసంతాల వజ్రోత్సవ వేడుకల నిర్వహణ కోసం ఆరు కమిటీలను ఏర్పాటు చేశారు. కన్వీనర్ గా జంకే మల్లేశం తో పాటు కమిటీ ముఖ్యులుగా లాయక్ పాషా, మర్రిపెల్లి ప్రభాకర్, కొలిపాక నరసయ్య, రాకేష్ రెడ్డి, శ్రీనివాస్, నర్సయ్య లతోపాటు మరికొంతమందిని ప్రకటించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో వజ్రోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిసాయి వజ్రోత్సవ వేడుకల సక్సెస్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి నిర్వహణ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. హాజరైన ప్రతి పూర్వ విద్యార్థులకు, అతిథులకు మేమెంటోళ్లు అందజేసి సత్కరించారు. భోజన సౌకర్యం ఏర్పాటుచేసిన1982 -83 బ్యాచ్వజ్రోత్సవ వేడుకలకు హాజరైన సుమారు రెండు వేల మంది పూర్వ విద్యార్థులు, అతిథులు, హాజరైన ప్రముఖులకు భోజన ఏర్పాట్లను 1982-83 ఎస్ఎస్సి బ్యాచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు .వజ్రోత్సవ వేడుకలకు విచ్చేసిన పూర్వ విద్యార్థులకు, అతిథులకు భోజన ఏర్పాట్లు చేసిన 1982-83 బ్యాచ్ కు నిర్వాహకులు, పూర్వ విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని లాయక్ పాషా, తాటిపల్లి శ్రీనివాస్, దుర్గం పరశురాం, కొలిపాక శ్రీనివాస్ విజయవంతం చేయగా వారికి బ్యాచ్ సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# క్షణక్షణం ఉత్కంఠ

## టన్నెల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు





**నాగర్ కర్నూల్:**
నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం లోపల చిక్కు కున్న వారిని రక్షించేందుకు రెండో రోజు చర్యలు కొనసాగుతున్నాయి ప్రమాదం జరిగి 48 గంటలు అవుతున్నా బాధితులను కాపాడటం అత్యంత క్లిష్టంగా మారింది. ఆదివారం వేకువ జాము నుంచే ఎన్డీఆర్ఎఫ్, సైన్యం బృందాలుగా లోనికి వెళ్తూ రక్షణ చర్యలు ప్రారంభించా యి. డ్రోన్లు, స్కానర్లను ఉప యోగించి సొరంగం లోపల పరిస్థితిని అంచనా వేసుకుంటూ ముందుకు వెళ్లాయి. సొరంగంలో ప్రమాదం చోటు చేసుకున్న ప్రాంతం సమీపంలోకి రక్షణ దళాలు వెళ్లాయి.ప్రమాద స్థలానికి 50 మీటర్ల దూరంలో ప్రమా ద సమయంలో అక్కడ చిక్కుకుపోయిన వారి పేర్లను పిలుస్తూ సిబ్బంది శబ్దాలు చేశారు. వీరిలో ఎవరైనా ఏదైనా ఆసరాగా చేసుకుని సాయం కోసం ఎదురు చూస్తూ ఉంటారన్న ఆశలు వ్యక్తం అయ్యాయి. మరో వైపు డ్రోన్‌తో పాటు, స్కా నర్లు, నైట్ విజన్ కెమెరాల తో ఎవరైనా ఉన్నారా? అని పరిశీలించారు. 14వ కిలోమీటర్ వద్ద పనులు చేస్తున్న టన్నెల్ బోర్ మిషన్ వద్దకు చేరుకున్న కొందరు రక్షణ సభ్యులు, ఇంకా ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే కటిక చీకటితో పాటు పెద్ద ఎత్తున బురద ఉండటంతో సాధ్యం కాక తిరిగి బయటకు వచ్చేశారు.అడుగడుగునా ఆటం కాలు :రక్షణ చర్యలు చేపట్టే క్రమంలో అడుగడుగునా ఆటంకాలు ఏర్పడుతున్నా యి. మట్టి, నీరు, విరిగిపడి న సెగ్మెంట్లు అడ్డు తగులు తున్నాయి. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సొరంగంలోని సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ప్రమాదం చోటుచేసుకున్న ప్రాంతం నుంచి 3 కిలోమీ టర్ల వరకు బురద, నీళ్లు ఎగదన్నాయని వెల్లడించా యి. ఐదు అత్యాధునిక అశ్వ సామర్థ్యం ఉన్న పంపులను వినియో గిస్తూ, ఆ నీటిని భారీ మోటార్ల ద్వారా ఎత్తిపోస్తూ శ్రీశైలం జలాశయంలోకి తరలిస్తున్నారు.సొరంగం లోపల విద్యుత్ సరఫరా లేని చోట కూలి పోయిన ఇనుప రెయిలింగ్, రాడ్లను తొలగించేందుకు కట్టర్లు, వెల్డింగ్ పనులు చేసేందుకు విద్యుత్ అవసరం రావటంతో ఆ దిశగా చర్యలు చేపట్టారు. నాగర్‌కర్నూల్ సమీపంలో జరుగు తున్న పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల్లో పనులు చేస్తున్న సుమా సంస్థకు చెందిన భారీ జనరేటర్‌ను తెప్పించి శక్తివంత మైన కాంతి వెదజల్లే లైట్లను సొరంగంలో అమర్చారు. సొరంగంకు అడ్డుపడ్డ ఇనుప కడ్డీలను, పైపులను తొలగిస్తేనే ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లడానికి వీలు ఏర్పడుతుందని ఎన్డీఆర్ ఎఫ్ సిబ్బంది భావిస్తున్నా రు.భారీగా మట్టి, బురద ఉండటంతో :సొరంగంలో చిక్కుకున్న 8 మంది సభ్యులను బయటకు తీసుకువచ్చేందుకు చేపట్టాల్సిన చర్యలపై సైన్యం, ఎన్డీఆర్ఎఫ్ దళాలు, నిర్మాణ సంస్థలతో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు పలుమార్లు సమీక్షలు నిర్వహించారు. భూ ఉపరితలంపై నుంచి లోనికి రంధ్రాలు చేసి వెళ్లడంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. సొరంగం లోపలకు చేరుకోవడం అక్కడి నుంచి మట్టి, బురదను వెనక్కు వేగంగా తరలించడంపై సమాలోచనలు చేశారు.బ్లూ ప్రింట్‌లు, మ్యాప్‌ల ఆధారంగా : సొరంగం ప్రాంతానికి సంబంధించిన బ్లూ ప్రింట్‌లు, మ్యాప్‌ల ఆధారంగా పరిశీలన చేపట్టారు. భారీ నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, విపత్తుల నిర్వహణ శాఖ కమిషనర్ అర్వింద్ కుమార్, హైడ్రా కమి షనర్ రంగనాథ్?లు సైతం అక్కడి పరి స్థితులను సమీక్షించారు. మరోవైపు లోపల చిక్కుకున్న వారి కుటుంబ సభ్యులకు నిర్మాణ సంస్థ సమాచారాన్ని అందిం చింది. వారు ఇక్కడకు చేరుకోవడానికి అన్ని ఏర్పాట్లను చేసింది.

# ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు
# స్వామి వారిని దర్శించుకునేలా చూడాలి

**మహాశివరాత్రి జాతరకు 1500 మంది సిబ్బందితో పటిష్ట భద్రత అధికారులు,సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి జాతర విజయవంతం చేయాలి.పార్కింగ్,ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**





**వేములవాడ :** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో ఈ నెల 25,26,27 తేదీల్లో మహాశివరాత్రి జాతరకు వివిధ జిల్లాల నుంచి బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులకు, సిబ్బందికి వేములవాడ పట్టణంలోని బింగి మహేష్ ఫంక్షన్ హాల్ లో విధుల నిర్వహణపై దిశ నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా,ఎలాంటి అవచనీయ సంఘటనలు జరగకుండా 1500 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగింది.బందోబస్తుని 7 సెక్టార్స్ గా విభజించి మూడు షిఫ్టుల పద్దతిన విధులు కేటాయించడం జరిగింది.ఎన్నో వ్యయప్రయా సాలకు ఓర్చి సుదూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికివచ్చే భక్తులకు పోలీస్ సిబ్బంది ఓపికతో సలహాలు,సూచనలు ఇస్తూ జాతరకు వచ్చే భక్తుల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలని,ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా అందరూ సమన్వయంతో విధులు నిర్వహిస్తూ జాతర విజయవంతం చేయాలన్నారు.దేవస్థానం వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులు క్యూ లైన్ పాటించేలా చూడాలని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా 24 గంటలు పోలీస్ నిఘా ఉంచాలని, ఏదైనా ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూంకు తెలియజేయాలన్నారు.ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు వచ్చిన ఎదుర్కొనేలా స్పెషల్ పోలీస్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని,ప్రతి ఒక్క భక్తుడు ప్రశాంతమైన వాతావరణంలో శ్రీరాజరాజేశ్వరస్వామిని దర్శించుకుని క్షేమంగా తిరిగి వెళ్లేవిధంగా ప్రతి పోలీస్ బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు.ప్రధాన అలయాలతో పాటు అనుబంధ ఆలయాలు అయిన భీమేశ్వర, నగరేశ్వర,కేదారేశ్వర, బద్దీపోచమ్మ,నాంపెల్లి,అగ్రహారం దేవాలయాల వద్ద బందోబస్తు ఉంటుందన్నారు.భక్తజన సందోహం ఉన్నచోట దొంగతనాలు,చైన్ స్నాచింగ్ ఇతరనేరాలు జరుగకుండా అరికట్టేందుకు క్రైమ్ పార్టీలునిరంతరం నిఘా ఉంచాలన్నారు.జాతరలో మహిళా రక్షణార్థం షీ టీం బృందాలు కూడా సివిల్ డ్రెస్ లలో విధుల్లో ఉంటారని పేర్కొన్నారు.ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనపడితే అధికారులకు తెలియజేయాలన్నారు.పార్కింగ్ ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు..ఈ సంవత్సరం భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున జాతరకు భారీ సంఖ్యలో వచ్చే వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసేలా చూడాలని,ట్రాఫిక్ ,పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉన్న సిబ్బంది ట్రాఫిక్ జామ్ అవకుండా నియంత్రణ చేయాలన్నారు.జాతరకు వచ్చేవాహనాల ద్వారా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పట్టణంలో రూట్ మ్యాప్ లు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,రాత్రి వేళలో ప్రమాదాలు జరగకుండా స్టాపర్స్, కోన్స్, స్టిక్కర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఘనపూర్ విద్యార్థిని శీర్షిక కి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి

**తొగుట :**జీవశాస్త్ర ప్రతిభా పరీక్షలో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాదించి ప్రతిభను చాటిన జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ ఘనపూర్ విద్యార్థిని శీర్షిక , కమీషనర్ రమణ కుమార్ చేతచే అవార్డు అందుకున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జహీరాబాద్:** ఝరాసంగం మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002 - 2003 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంఈఓ మారుతీరావు ,ఉపాధ్యాయులు మహేశ్వర్ , ప్రతాప్ రెడ్డి , విజయలక్ష్మి , శోభ, సునీత , పూర్వ విద్యార్థులు ప్రకాష్ ,కృష్ణ ,దాసు ,విజయ్ ,సలమోహన్, వేణు విద్యార్థులు,తదితరులు పాల్గొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు.

## బీజేపీ ఎన్నికల ప్రచారం

**బిజహీరాబాద్ పట్టణంలో అల్లిపూర్, పస్థాపూర్, రంజోల్ లో బీజేపీ ఎన్నికల ప్రచారం**
**/జహీరాబాద్:**ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు పట్టభద్రుల ఎంఎల్సీ అభ్యర్థి అంజి రెడ్డి గారిని గెలిపించాలని కోరుతూ జహీరాబాద్ పట్టణం లో పస్తాపూర్, రంజోల్, అల్లుపూర్ ఇలా వివిధ ప్రాంతాల్లో ప్రచారం చేయడం జరిగింది. ఈ ప్రచారం లో టౌన్ 2 ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి, బీజేపీ సీనియర్ లీడర్ జ్యోతి పండాల్, రంజోల్ నరేష్, ప్రశాంత్ కుమార్, బీజేపీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

## తుక్కాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**తొగుటవి సరళేక:**దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మద్దతుగా తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో ప్రచారం నిర్వహించడం జరిగింది ఉమ్మడి మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి (1) ప్రాధాన్యతగా మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## సూళ్లూరుపేట వద్ద మార్నింగ్ స్టార్ బస్సు ప్రమాదం..
## 17 మందికి గాయాలు

**తిరుపతి జిల్లా....:**సూళ్లూరుపేట జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున 1:30 గంటలకు మార్నింగ్ స్టార్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపు తప్పి బోల్తా పడింది. పాండిచ్చేరి నుండి విజయవాడ వెళ్తున్న ఈ బస్సులో 34 మంది ప్రయాణికులు ఉన్నారు. అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రయాణికులు తెలిపారు. ప్రమాదంలో 17 మంది గాయపడగా, వారిని సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలపాలైన ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం చెన్నైకి తరలించారు. ఎస్సై బ్రహ్మానాయుడు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు

# పట్టభద్రులు కాంగ్రెస్ వైపే..

**ఏడాదిలో 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలు..**
**సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దావోస్**
**వేదికగా తెలంగాణకు**
**రెండు లక్షల కోట్ల పెట్టుబడుల**
**వెల్లువ.ప్రైవేట్ రంగంలో వేల మందికి ఉపాధి కల్పన**
**యువతకు నైపుణ్యాల కల్పనకు స్కిల్ యూనివర్సిటీ**
**ఇంటిగ్రేటెడ్ స్కూకుఇచ్చిన**
**మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్**
**కు పట్టం కట్టండి..కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని**
**భారీ మెజార్టీతో గెలిపించండి..**
**నీలం మధు ముదిరాజ్**



**పటాన్ చేరు :**ప్రతిక్షణం నిరుద్యోగుల పక్షాన నిలబడి పోరాటం చేస్తూ ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ఒక ఏడాదిలోనే 56వేల ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వైపే పట్టబద్రులు ఉన్నారని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం పటాన్చెరు నియోజకవర్గంలోని అశోక్ నగర్ సితార గ్రాండ్ లో పటాన్చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన రాష్ట్ర ఫిషరీస్ సొసైటీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ గారితో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా నీలం మధు, మెట్టు సాయి, కాట శ్రీనివాస్ గౌడ్ గార్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. గత పది ఏళ్లలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన నిరుద్యోగులకు పెద్దపీటవేస్తూ అధికారం చేపట్టిన ఏడాదిలోనే 56వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నిరుద్యోగులకు భరోసా గా నిలబడుతూ జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తూ మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. ప్రభుత్వ రంగంలోనే కాకుండా ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలతో పాటు ఉపాధి కల్పన మార్గంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతున్న విషయాన్ని నిరుద్యోగులు గమనించాలన్నారు. గత నెలలో దావోస్ వేదికగా జరిగిన అంతర్జాతీయ సదస్సులో తెలంగాణకు రూ. ఒక లక్ష అరవై అయిదు వేల కోట్ల పెట్టుబడులు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభించనుందన్నారు. ప్రైవేట్ రంగంలో యువతకు మెరుగైన వృత్తి నైపుణ్యాలను కల్పించే దిశగా తెలంగాణ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని నెలకొల్పి అత్యుత్తమ ప్రమాణాలతో వివిధ రంగాలలో శిక్షణ అందిస్తుందన్నారు. దానికి తోడు విద్యార్థి దశ నుంచే నైపుణ్యాలు పొందేలా ప్రతి నియోజకవర్గానికి ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నెలకొల్పి అత్యుత్తమ విద్యను అందించే విధంగా కృషి చేస్తుందన్నారు. తెలంగాణలోని పట్టబద్రులు చైతన్యవంతులని తమకు అన్ని విధాల న్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి సేవలను వారు అర్థం చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రాడ్యుయేట్ ఓటర్లంతా ఉమ్మడి మెదక్ ఆదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంకుంట అంక్షారెడ్డి , ప్రధాన కార్యదర్శులు రఘురాం శివాంత్ రెడ్డి, షామిలి, పట్టభద్రులు,పటాన్చెరు నియోజకవర్గ మున్సిపల్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రియురాలితో దొరికిపోయిన హార్ధిక్ పాండ్యా.. గ్రౌండ్‌లోనే ఫ్లయింగ్ కిస్ ..!

టీమిండియా స్టార్ బ్యాట్స్‌మెన్ హార్దిక్ పాండ్యా ఈ మధ్య నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. టీ20 వరల్డ్ కప్ తర్వాత హార్దిక్ పాండ్యా పేరు మార్మోగిపోయింది. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించి, కప్ గెలవడంలో హార్దిక్ కీలక పాత్ర పోషించాడు. ఇదే సమయంలో వ్యక్తిగతంగా కూడా హార్దిక్ పాండ్యా వార్తల్లో నిలిచారు. భార్య నటాషాతో హార్దిక్ విడిపోయారు.ప్రేమించి పెళ్లి చేసుకున్న హార్దిక్, ఆ తర్వాత భార్య నటాషాతో అభిప్రాయ భేదాలు తలెత్తడంతో ఆమెకు విడాకులిచ్చాడు.కొడుకుతో కలిసి నటాషా తన సొంత దేశం అయిన స్వీడన్‌కు వెళ్లిపో యారు. భార్యతో విడాకులు అనంతరం హార్దిక్ , బాలీవుడ్ హీరోయిన్‌తో రిలేషన్‌లో ఉన్నట్టు వార్తలొచ్చాయి.బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనన్య పాండే, హార్దిక్ ఇద్దరు డేటింగ్‌లో ఉన్నారంటూ బాలీవుడ్ మీడియా కోడై కూసింది వీరిద్దరు కలిసి అంబానీ పెళ్లిలో సందడి చేశారు. హిందీ పాటలకు ఇద్దరు కలిసి చిందులు వేసిన వీడియోలు సోషల్ మీడియిలో తెగ వైరల్ అయ్యాయి.దీనికి తోడు సోషల్ మీడియాలో వీరిద్దరు ఒకర్ని ఒకరు ఫాలో అవుతున్నారు.దీంతో అనన్య పాండే, హార్దిక్‌లు రిలేషన్‌లో



ఉన్నారంటూ ప్రచారం జరిగింది.అంబానీ పెళ్లి తర్వాత వీరిద్దరు తరుచుగా కలుసుకుంటున్నారని బాలీవుడ్ మీడియాలో ప్రచారం జరిగింది. అయితే అనన్య పాండే ఓ బాలీవుడ్ హీరోతో రిలేషన్‌లో ఉన్నట్టు తెలిపింది. దీంతో వీరి రిలేషన్ గురించి వచ్చిన రూమర్లకు తెరపడింది. మరోవైపు హార్దిక్ పాండ్యాకు సంబంధించి మరో ఎఫైర్ బయటకు వచ్చింది.హార్దిక్ ఓ సింగర్‌తో డేటింగ్ చేస్తున్నారంటూ ప్రచారం జరుగుతోంది.

హార్దిక్ పాండ్యా ప్రస్తుతం బ్రిటన్ సింగర్, టీవీ నటి జాస్మిన్ వాలియాతో రిలేషన్‌లో ఉన్నారని తెలుస్తోంది.హార్దిక్ పాండ్యా పోస్ట్ చేసిన ఓ వీడియోకు జాస్మిన్ వాలియా లైక్ కొట్టారు. సరిగ్గా ఇదే ప్లేస్ లో వాలియా కూడా ఫొటో దిగి ఇన్ స్టాలో షేర్ చేయగా.. ఈ పోస్టుకు పాండ్యా లైక్ కొట్టాడు. దీంతో వీరు డేటింగ్ చేస్తున్నారంటూ పుకార్లు షికార్లు చేస్తున్నాయి. వాలియా పెట్టిన పలు పోస్ట్‌లకు పాండ్యా కామెంట్లు చేశాడు. ఈ క్రమంలోనే వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా పాకిస్థాన్‌తో భారత్ ఆడిన మ్యాచ్‌లో కూడా జాస్మిన్ వాలియా సందడి చేసింది.పాండ్యా బౌలింగ్ వేస్తోన్న సమయంలో కెమెరా మ్యాన్ పలుమార్లు జాస్మిన్ వాలియాను చూపించడం జరిగింది.పాండ్యా వికెట్ తీసిన సమయంలో ఆమెకు ఫ్లయింగ్ కిస్ ఇవ్వడం కనిపించింది. దీంతో వీరిద్దరు లవ్‌లో ఉన్నారని అంతా ఫిక్స్ అయ్యారు.ఈ ఘటనపై నెటిజన్లు రియాక్ట్ అవుతున్నారు. పాండ్యా కోసమే జాస్మిన్ వాలియా, మ్యాచ్‌కు వచ్చి ఉంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.మరి దీనిపై హార్దిక్ పాండ్యా ఎలా రియాక్ట్ అవుతాడో చూడాలి.

# భారత్ గెలవడంపై పాకిస్థాన్ ప్రజల

దుబాయ్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా జరిగిన మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో దాయాది జట్టుపై ఘన విజయం సాధించింది. విరాట్ కోహ్లీ(100లి) సూపర్ సెంచరీతో చెలరేగాడు. ఇక శ్రేయస్(56) అర్ధశతకంతో అదరగొట్టారు. దీంతో పాక్ నిర్దేశించిన 242 పరుగుల లక్ష్యాన్ని టీమ్‌ఇండియా 42.3 ఓవర్లలోనే ఛేదించింది. రోహిత్(20), గిల్(46), హార్దిక్(8), అక్షర్(3లి) పరుగులు చేశారు. పాక్ బౌలర్లలో అఫ్రిది 2 వికెట్లు, అహ్మద్, ఖుష్‌దిల్ చెరో వికెట్ తీశారు.2017 ఛాంపియన్ ట్రోఫీలో పాకిస్థాన్ చేతిలో టీమ్ ఇండియా ఓటమిని చవి చూసింది. దీంతో తాజాగా భారత్ గెలిచి ప్రతీకారం తీర్చుకుంది. టీమిండియా చేతిలో ఓడిపోవడంతో పాకిస్థాన్ ఛాంపియన్ ట్రోఫీ నుంచి దాదాపు అవుట్ అయినట్టేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా పాకిస్థాన్ ఓడిపోయింది. దీంతో గ్రూప్ దశలోనే పాకిస్థాన్ జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించింది.అయితే పాకిస్థాన్ ఓటమిపై ఆ దేశ క్రికెట్ అభిమానులు తీవ్ర ఆవేదనతో ఉన్నారు. పాకిస్థాన్ జట్టుపై చాలా ఆశలు పెట్టుకున్నామని.. అయితే పేలవ ప్రదర్శనతో టీమ్ ఓటమి పాలైందని మండిపడుతున్నారు. "మేము జట్టుపై చాలా అంచనాలు పెట్టుకున్నాం. 315 వరకు స్కోర్ రాబట్టగలదని భావించాం. కానీ అది జరగలేదు. 250 పరుగులు కూడా చేయలేదు. బ్యాటింగ్ చేయకపోయినా.. బౌలింగ్ సరిగా చేసినా బాగుండేది. కోహ్లీని కట్టడి చేయాల్సింది. నేను పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు విన్నవిస్తున్నా.. కొత్తవారికి అవకాశం ఇవ్వండి." అని ఓ అభిమాని ఆవేదన వ్యక్తం చేశాడు.మరో అభిమాని.. పాకిస్థాన్ జట్టు ఫీల్డింగ్ సరిగా చేయలేదు. జట్టుకు సరైన



శిక్షణ అవసరం. పాకిస్థాన్, ఇండియా మ్యాచ్ సెంటిమెంట్ కు సంబంధించింది. జాగ్రత్తగా ఆడాల్సింది.. అని అన్నాడు. ఇక 49.5 ఓవర్లలో పాక్ జట్టు 241 పరుగులకే ఆలౌట్ అయింది. షకీల్ (62), రిజ్వాన్ (46), కుష్?దిల్ (38) పరుగులతో రాణించారు.

# ఛాంపియన్స్ ట్రోఫీలో ఇలా జరిగితే పాకిస్తాన్ కి సెమీస్ ఛాన్స్ ఉన్నట్టే

పాకిస్తాన్ క్రికెట్ టీం పరిస్థితి చూస్తే ఏం చెప్పాలో మాటలు రావడం లేదు. దాదాపు 29 ఏళ్ల తర్వాత పాకిస్థాన్ ఓ ఐసీసీ ఈవెంట్‌కు ఆతిథ్యం ఇస్తోంది. అది కూడా డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో బరిలోకి దిగింది. కానీ ఆతిథ్య జట్టు పాకిస్థాన్‌కు మాత్రం వరుస షాకులు తగులుతున్నాయి. గ్రూప్-ఎలో ఉన్న పాక్.. ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఓటమి పాలయ్యింది. మొదటి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో ఓడిన పాకిస్తాన్.. రెండో మ్యాచ్‌లో భారత్ చేతిలో చిత్తయింది.ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ పాకిస్తాన్ ఓడిపోవడంతో.. టీంకు సెమీస్ ఆశలు గల్లంతయ్యాయని భావిస్తున్నారు. దీంతో దాదాపుగా పాక్ ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి నిష్క్రమించినట్లేనని చర్చ జరుగుతోంది.అయితే ఎక్కడో పాకిస్తాన్ అభిమానులు మాత్రం ఎక్కడో చిన్న ఆశ మాత్రం



పెట్టుకున్నారు. ఈ రకంగా జరిగితే తమ జట్టు సెమీస్ కి వెళ్లే ఛాన్స్ ఉంది అంటూ చెబుతున్నారు. అవేంటో ఓ లుక్కేద్దాం.. నేడు జరగనున్న బంగ్లాదేశ్ వర్సెస్ న్యూజిలాండ్ మ్యాచ్ లో

కివీస్ ఓటమి పాలవ్వాలి. అలానే ఈ నెల 27న బంగ్లాదేశ్ తో జరిగే మ్యాచ్‌లో పాకిస్తాన్ తప్పకుండా గెలవాల్సి ఉంటుంది. ఆ తర్వాత మార్చి 2న న్యూజిలాండ్‌తో జరిగే పోరులో భారత్ విజయం సాధించాలి. అప్పుడు గ్రూప్-ఏలో టీమిండియా 6 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంటుంది. ఇక మిగిలిన న్యూజిలాండ్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ చెరో 2 పాయింట్లతో సమానంగా ఉంటాయి. అప్పుడు మెరుగైన నెట్ రన్‌రేట్ ఉన్న టీమ్.. భారత్‌తో పాటు సెమీస్‌కు చేరుతుంది.
దీంతో పాకిస్తాన్ సెమీస్ చేరాలంటే.. న్యూజిలాండ్ ఓడిపోయిన మ్యాచ్ లు భారీ రన్ రేట్ తేడాతో ఓడిపోవడమే కాకుండా.. పాకిస్తాన్ సైతం భారీ రన్ రేట్ తేడాతో విజయం సాధించాల్సి ఉంటుంది. ఈ రకంగా జరిగి పాకిస్తాన్ సెమీస్ చేరుతుందా.. లేదా నేడు జరిగే మ్యాచ్ లో చూడాలి మరి.

# టీమిండియా విక్టరీ.. క్షమాపణ చెప్పిన ఐఐటీ బాబా

ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా భారత్-పాకిస్తాన్ మ్యాచ్ కోసం క్రీడాభిమానులు ఎంతగానో ఎదురుచుశారు. అయితే ఈ మ్యాచులో పాకిస్తాన్ జట్టు విజయం సాధిస్తుందని ఐఐటీ బాబా జోస్యం చెప్పారు. కానీ ఆయన చెప్పింది మాత్రం జరగలేదు. ఈ మ్యాచ్‌లో భారత్ పాకిస్తాన్‌ను ఓడించి, అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. ఈ క్రమంలోనే క్రికెట్ లవర్స్ సోషల్ మీడియాలో ఐఐటీ బాబాను పెద్ద ఎత్తున ట్రోల్ చేస్తున్నారు. ఈ క్రమంలో నెటిజన్లు పలు రకాలుగా కామెంట్లు చేస్తున్నారు.స్వరం మార్చిన ఐఐటీ బాబావిరాట్ కోహ్లీ బాబా కెరీర్‌ను ముగించాడని ఓ వ్యక్తి పేర్కొనగా, మరొకరు మాత్రం బాబా ఇప్పుడు అండర్‌గ్రౌండ్‌కి వెళ్లాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇంకో వ్యక్తి మాత్రం ఐఐటీ బాబా, జై షా ఫోటోను షేర్ చేస్తూ.. నిరుత్సాహపడకండి, మీ అంచనాలు ఈసారి పనిచేయలేదని కామెంట్ చేశారు. ఈ సోషల్ మీడియా ట్రోల్స్ నేపథ్యంలో బాబా సోషల్ మీడియాలో క్షమాపణలు చెబుతున్నట్లు ఓ పోస్ట్ చేశారు. భారతదేశం గెలుస్తుందని నా మనసుకు తెలుసని ఆయన పేర్కొన్నారు. ఇది చూసిన నెటిజన్లు మరి ముందే ఎందుకు చెప్పలేదని ప్రశ్నిస్తున్నారు. ఫేమస్ అయ్యేందుకు ఇలా చేశారా అని అడుగుతున్నారు.భారతదేశం గెలవదు..ఛాంపియన్స్ ట్రోఫీలో గ్రాండ్ మ్యాచ్ నిన్న




భారతదేశం, పాకిస్తాన్ జట్ల మధ్య జరిగింది. దీనికి ముందే మహా కుంభమేళాలో ప్రసిద్ధి చెందిన ఐఐటీ బాబా, ఎంత ప్రయత్నించినా టీమిండియా గెలవదని పేర్కొన్నారు. ఆ తర్వాత బాబా ప్రకటనపై క్రీడాభిమానులు అసంతృప్తి వ్యక్తం చేశారు. విరాట్ కోహ్లీ అజేయ సెంచరీతో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో తన రెండో మ్యాచ్‌లో భారత్ పాకిస్తాన్ జట్టను ఆరు వికెట్ల తేడాతో ఓడించి, టోర్నమెంట్‌లో తమ రెండో విజయాన్ని నమోదు చేసింది.ముందే బ్యాటింగ్..నిన్న మ్యాచులో టాస్ గెలిచిన తర్వాత, ముందుగా బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నారు పాకిస్తాన్ ఆటగాళ్లు. ఆ క్రమంలో భారత బౌలర్ల అద్భుతమైన ప్రదర్శన ముందు పాకిస్తాన్ ఆటగాళ్ల వ్యూహాలు పనిచేయలేదు. పాకిస్తాన్ నెమ్మదిగా ఆట ప్రారంభించినప్పటికీ, తర్వాత క్రమం తప్పకుండా వికెట్లు పడిపోయాయి. ఈ మ్యాచులో పాకిస్తాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ 46 పరుగులు, సౌద్ షకీల్ 62 పరుగులు చేశారు. కానీ మిగిలిన బ్యాట్స్ మెన్స్ పెద్దగా స్కోరు చేయలేకపోయారు. దీంతో పాకిస్తాన్ జట్టు 49.4 ఆలౌట్ అయింది.

## పాకిస్తాన్‌లో ఉగ్రవాదుల మాస్టర్ ప్లాన్.. ప్రమాదంలో ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నీ?



చాలా సంవత్సరాల తర్వాత పాకిస్తాన్ ఓ ఐసీసీ ఈవెంట్‌కు ఆతిథ్యం ఇస్తోంది. పలు దేశాల ఆటగాళ్లు ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాకిస్తాన్‌లో పర్యటిస్తున్నారు. విదేశీ ఆటగాళ్లు, ఆయా దేశాల అభిమానులు పెద్ద సంఖ్యలో పాక్‌కు చేరుకున్నారు. మ్యాచ్‌లను చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ నేపథ్యంలో ఉద్రవాదులు భారీ కుట్ర పన్నుతున్నట్లు సమాచారం. ఈ మేరకు పాకిస్తాన్ పాక్ ఇంటెలిజెన్స్ హెచ్చరించినట్లు వార్తలు వస్తున్నాయి.విదేశీ అతిథులను లక్ష్యంగా చేసుకుని తెహ్రీక్ -ఈ తాలిబాన్ పాకిస్తాన్ బలూచిస్తాన్ కు చెందిన పలు ఉగ్రవాద గ్రూపులు భారీ కుట్ర వేస్తున్నట్టు పాక్ ఇంటెలిజెన్స్ అనుమానిస్తున్నట్టు సమాచారం. విదేశీ అతిథులను కిడ్నాప్ చేయాలనే లక్ష్యంతో పలు ఉగ్ర గ్రూపులు పథకాలు రచిస్తున్నాయట. ఈ క్రమంలో పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ బ్యూరో సోమవారం భద్రతా దళాలకు సందేశం పంపినట్టు సమాచారం. యాక్టివ్ కోవర్ట్ గ్రూపులు ఈ కుట్రకు తెరతీశాయని, భద్రతా బలగాలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించినట్టు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో విదేశీ ఆటగాళ్లకు, అతిథులకు భారీ రక్షణ కల్పించేందుకు ఆర్మీ, స్థానిక పోలీసులు రంగంలోకి దిగినట్టు తెలుస్తోంది. కాగా, భద్రతా కారణాల దృష్ట్యా పాకిస్తాన్ వెళ్లేందుకు భారత్ నిరాకరించింది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఆడే మ్యాచ్‌లను దుబాయ్ వేదికగా నిర్వహిస్తున్నారు. ఆదివారం దుబాయ్ వేదికగా పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే.

## కోహ్లీ ఇలా చేసుండాల్సింది కాదు.. పాక్ మహిళా అభిమాని ఆవేదన వింటే.. వీడియో వైరల్..!



ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లో పాకిస్తాన్ టీమ్‌ను టీమిండియా చిత్తుగా ఓడించింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో రాణించిన టీమిండియా సునాయాస విజయం సాధించింది ఈ దారుణ పరాజయంతో పాకిస్తాన్ అభిమానులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. సోషల్ మీడియా వేదికగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు ముఖ్యంగా విరాట్ కోహ్లీ సెంచరీ వారికి మరింత ఆవేదన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ టీమ్ అభిమాని వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది అనే ట్విటర్ యూజర్ ఈ వీడియోను షేర్ చేశారు. పాకిస్తాన్ ఓటమి పట్ల ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ వీడియో రూపొందించింది. వీడియోలో కనిపిస్తున్న అమ్మాయి పేరు కష్ఫ్ అలీ. కంటెంట్ క్రియేటర్ అయిన ఆమె పాకిస్తాన్ టీమ్ పట్ల ఆగ్రహం ప్రదర్శించింది. మా జట్టు సమస్య ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ఈ మ్యాచ్ తర్వాత, చాలా మంది మానసిక ఆరోగ్యం క్షీణిస్తుంది. అభిమానులపై కొంచెం దయ చూపండి. బాగా ఆడండి. బాగా బ్యాటింగ్ చేయండి, బాగా ఫీల్డింగ్ చేయండి, ప్రాక్టీస్ చేయండి. మీరు మమ్మల్ని ఎందుకు పదే పదే ఇలా నిరాశపరుస్తారు. మా హృదయం మీతోనే ఉంది, ఇలా చేయకండిఅని ఆమె ఆ వీడియోలో వ్యాఖ్యానించింది.విరాట్ కోహ్లీ ఇలా చేసి ఉండాల్సింది కాదు అని కామెంట్ చేస్తూ ఆ వీడియోను ట్విటర్‌లో పోస్ట్ చేశారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 6.7 లక్షల మందికి పైగా ఆ వీడియోను వీక్షించారు. 14 వేల మందికి పైగా ఆ వీడియోను లైక్ చేశారు. ఆ వీడియోపై నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపించారు. పాపం.. ఇంత అందమైన అమ్మాయిని ఏడిపించారుపాకిస్తాన్ క్రికెట్ ఫ్యాన్స్ పరిస్థితి ఏంటో అర్థమవుతోందిఅంటూ నెటిజన్లు కామెంట్లు చేశారు.

## ఓటమి జీర్ణించుకోలేక.. భారత్ ఫ్యాన్స్‌గా మారిపోయిన పాక్ అభిమానులు

ఇంటర్నెట్ డెస్క్: భారత ఉపఖండంలో క్రికెట్ అంటే ఓ భావోద్వేగం. సొంత టీమ్‌లు ఓడిపోతే అభిమానులు జీర్ణించుకోలేరు. ఒకప్పుడు పాక్ ఓటమిని తట్టుకోలేని పాక్ అభిమానులు టీవీలు పగలగొడుతుండే వారు. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. ఓటమిని తట్టుకోలేక అనేక మంది చివరకు టీమిండియా ఫ్యాన్స్‌గా మారిపోయారు ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆదివారం జరిగిన భారత్ పాక్ మ్యాచ్.. దాయాది దేశ అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేసిన విషయం తెలిసిందే. అనేక మంది సొంత టీమ్‌ను సోషల్ మీడియాలో, టీవీల్లో తిట్టిపోశారు. పాక్ తీరుకు తీవ్ర నిరాశకు లోనైన అనేక మంది మరో ఆలోచన లేకుండా టీమిండియాకు జైకొట్టారు. భారత స్టార్ బ్యాటర్లు బౌండరీలు బాదుతుంటే చూస్తూ కేరింతలు కొట్టారు.ఆ తరువాత విలేకరులో మాట్లాడుతూ పాక్ అభిమానులు తమ అక్కసును వెళ్ళగక్కారు. "వాళ్లకు కనీస నైపుణ్యాలు,



ఫిట్‌నెస్, శ్రమ కూడా కరువయ్యాయి. అందుకే మేము నేటి మ్యాచ్‌లో భారత్‌కు మద్దతు పలికాము" అని ఓ వ్యక్తి నిర్మోహమాటంగా తేల్చి చెప్పాడు. ఇక విరాట్ కోహ్లీ విజృంభించడం కూడా తమకు ఆశ్చర్యమేమీ కలిగించలేదని అన్నారు. "గత ఏడాదిగా ఫామ్ లేమితో విరాట్ సతమతమవుతున్నాడు. అయినా పాక్‌తో మ్యాచ్‌లో అతడు విజృంభిస్తాడని మాకు తెలుసు" అని కామెంట్ చేశాడు.మరికొందరేమో నేరుగా పాక్‌పై విమర్శలు గుప్పించారు. పాక్ మరింతగా ట్రెయినింగ్ తీసుకోవాలని కొందరు అన్నారు. ఫీల్డింగ్‌లో వారి నైపుణ్యం తీసికట్టుగా ఉందని అన్నారు. ప్రజల సెంటీమెంట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, కాస్తంతైన బాధ్యత తీసుకోవాలని కామెంట్ చేశారు. "పాక్ టీం నైపుణ్యాలను పెంచుకునే ప్రయత్నం చేయాలి. మేమేమో టీమ్ గెలుపు కోసం ప్రార్థిస్తుంటాము. కానీ నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడంపై మాత్రం శ్రద్ధ పెట్టట్లేదు" అని మరో వ్యక్తి అన్నాడు. తమ టీం కనీసం 315 అన్నా స్కోర్ చేస్తుందని భావించామని, కానీ 250కే ఆల్‌ఔట్ కావడం తీవ్ర నిరాశపరిచిందని అన్నారు. "ఓడిపోయాం సరే.. కనీసం విరాట్ సెంచరీ చేయకుండా అయినా అడ్డుకుని ఉండాల్సింది కదా. బ్యాటింగ్ సరిగా లేనప్పుడు బౌలింగ్‌లో అయినా సత్తా చాటి ఉండాల్సింది. పాక్ టీం భవిష్యత్తు కోసం కొత్త వారికి అవకాశం ఇవ్వాలని నేను కోరుకుంటున్నా" అని ఓ పాక్ అభిమాని అన్నారు.


## మీ పాన్ కార్డులో ఇది మీరు ఎప్పుడైనా గమనించారా?




బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాలన్నా.. వాహనం కొనుగోలు చేయాలన్నా.. భూమికి సంబంధించి క్రయ విక్రయాలు జరపాలన్నా.. ఆస్తుల కొనాలన్నా.. అమ్మాలన్నా.. ఇలా ప్రతి ఒక్కదానికి పాన్ కార్డు తప్పని సరి అయిపోయింది. పాన్ కార్డు లేకుంటే క్రయ విక్రయాలు జరగని పరిస్థితి నేడు నెలకొంది.ప్రస్తుత కాలంలో.. ప్రతి ఒక్కరి జీవితంలో ఆధార్ కార్డు ఎంత ముఖ్యమో.. పాన్ కార్డు సైతం అంతే ముఖ్యమన్నది సుస్పష్టం. మరి ఈ రెండు కార్డులు లింక్ చేసుకోవాలని ఇప్పటికే కేంద్రం క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. అందుకోసం గడువు విధించింది. దానిని సైతం పొడిగించింది. అది కాస్తా ముగియడంతో.. ఆధార్ కార్డ్, పాన్ కార్డులను లింక్ చేయడం కోసం ప్రస్తుతం కేంద్రం గట్టిగానే ఛార్జ్ చేస్తోంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బంగారు కోడిపెట్ట పోయిందంటూ చిరు ఆసక్తికర



చిరంజీవి తన ఇంట్లో పెంచుకుంటున్న కోడి పెట్టను పోగొట్టుకున్నారు. అది అలాంటి.. ఇలాంటి కోడి కాదు.. బంగారు కోడిపెట్ట. ఇంతకీ ఆ కోడి కోసం వెతుకున్న చిరంజీవి ఏమంటున్నారో చూద్దాం. పారిపోయిన కోడిని వెతుకుతూ కనిపించారు చిరు. ఏమని ఆరా తీయగా ఆ బంగారు కోడి పెట్ట కథ ఏంటో చెప్పారు. ఇంతకీ ఆ కోడి కోసం వెతుకున్న చిరంజీవి ఏమంటున్నారో చూద్దాం.పారిపోయిన కోడిని వెతుకుతూ కనిపించారు చిరు. ఏమని ఆరా తీయగా ఆ బంగారు కోడి పెట్ట కథ ఏంటో చెప్పారు. ఘరానా మొగుడు సినిమాలో 'బంగారు కోడిపెట్ట వచ్చినండి.. ఏ పాపా.. ఏ పాపా' పాట వినగానే గుర్తొచ్చేది చిరంజీవి ఐకానిక్ స్టెప్పులు. తదుపరి కీరవాణి అందించిన సంగీతం. ఆ పాట ఎంతగా పాపులరో తెలిసిందే! ఇప్పుడు కీరవాణి హైదరాబాద్‌లో ఓ లైవ్ కాన్సెర్ట్ చేయబోతున్నారు. దానికి కీరవాణి తనదైన శైలిలో ప్రోమో తయారు చేశారు. దీనికి సంబంధించిన వీడియోను కీరవాణి సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ వీడియో స్టార్టింగ్‌లో చిరంజీవి ఏదో వెతుకుతూ కనిపిస్తారు.అనంతరం ఆయన ఏం చెప్పారంటే.. "హాయ్... ఏంటి వెతుకుతున్నానని అనుకుంటున్నారా...? మా ఇంట్లో ఒక కోడిపెట్ట ఉందండీ... అది పారిపోయింది. మామూలు కోడిపెట్ట కాదు... బంగారు కోడిపెట్ట. దానికోసం దగ్గరున్న పోలీస్ స్టేషన్లో కంప్లైయింట్ ఇచ్చాను. ఎక్కడైనా బంగారు కోడిపెట్ట ఉంటుందా అని వాళ్లు ఎగతాళిగా నవ్వుతున్నారు. నన్ను నమ్మడంలేదు. కానీ, మార్చి 22 సాయంత్రం హైదరాబాదు టాకీస్ వారు కీరవాణి ఆధ్వర్యంలో ఒక సంగీత కచేరి జరగబోతోంది. బంగారు కోడిపెట్ట అక్కడ కచ్చితంగా ఉంటుందని చెప్పారు. నాకూ నమ్మకమే... ఆ బంగారు కోడిపెట్టను పట్టుకోవడానికి కొంత మందిని పంపిస్తాను. మీరు కూడా అక్కడికి వెళ్లండి.. నా బంగారు కోడిపెట్టను పట్టుకోండి... వాటేసుకోండి. తీసుకొచ్చేసేయండి" అని సరదాగా ఆ వీడియోలో మాట్లాడారు.దీనికి కీరవాణి స్పందిస్తూ, బంగారు కోడిపెట్ట సాంగ్‌కు తన హృదయంలో ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. "చిరంజీవి గారూ... మీ మాటలతో మళ్లీ ఆనాటి జ్ఞాపకాల్లోకి తీసుకెళ్లారు. అందరూ సిద్ధంగా ఉండండి... మీ కోసం బంగారు కోడిపెట్టను పేర్కొన్నారు.

# నిన్న బాబాయ్ తో... నేడు అబ్బాయ్ తో రౌతేలా రొమాన్స్!



తెలుగు చిత్రసీమలోకి అడుగుపెట్టిన మొదటి సంవత్సరమే ఏకంగా నాలుగు చిత్రాలలో ఐటమ్ సాంగ్స్ చేసి సంచలనం సృష్టించింది ఊర్వశీ రౌతేలా. అంతేకాదు... 'డాకు మహారాజ్' తో సంచలనతారగా పేరుతెచ్చుకున్న ఊర్వశీ రౌతేలా త్వరలో ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ మూవీలో చేయబోతోంది.నిన్న బాబాయ్ తో... నేడు అబ్బాయ్ తో రౌతేలా రొమాన్స్!గత కొద్ది రోజులుగా బాలీవుడ్ భామ ఊర్వశీ రౌతేలా పేరు మీడియాలో మారు మ్రోగిపోతోంది. దానికి తగ్గట్టు ఆదివారం దుబాయ్ లో జరిగిన ఇండియా – పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ కు కూడా ఊర్వశీ రౌతేలా హాజరై హంగామా సృష్టించింది. నిజానికి ఊర్వశీ రౌతేలా టాలీవుడ్ లోకి 2023లో అడుగు పెట్టిన ఏడాదే 'వాల్తేర్ వీరయ్య'పాటు 'ఏజెంట్' 'బ్రో' 'స్కంద' మూవీస్ లో స్పెషల్ సాంగ్ లో నర్తించి భారీ ఎత్తున సందడి చేసేసింది. అయితే అప్పటికే ఆమె 'బ్లాక్ రోజ్' అనే ద్విభాషా చిత్రం (తెలుగు, హిందీ)లో హీరోయిన్ గా నటించింది కానీ అదింకా విడుదలకు నోచుకోలేదు.ఇక బాలకృష్ణ సరసన ఏ ముహూర్తాన ఊర్వశీ రౌతేలా 'డాకు మహారాజ్' నటించిందో కానీ ఆమె ప్రతి కదలిక అందరి దృష్టినీ విశేషంగా ఆకర్షించింది. ఆమెతో కలిసి బాలకృష్ణ వేసి స్టెప్పులు సోషల్ మీడియాలో పాజిటివ్ గానూ నెగెటివ్ గానూ కూడా వైరల్ అయ్యాయి. దానికి తోడు ఇటీవల ఈ సినిమా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కాగానే... ఆమె సన్నివేశాలను, పాటను తొలగించారనే ప్రచారం జరిగిపోయింది. కానీ అందులో నిజం లేదని తెలిసింది. అయితే... ఓటీటీలో వివిధ భాషల్లో స్ట్రీమింగ్ కాగానే ప్రేక్షకులు బ్రహ్మ రథం పట్టేస్తున్నారు.ఇది చాలదన్నట్టుగా ఇప్పుడు ఈ అందాల ముద్దుగుమ్మ జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ మూవీలోనూ ఓ కీలక పాత్ర పోషించబోతోందనే వార్త ఫిల్మ్ సర్కిల్స్ లో చక్కర్లు కొడుతోంది. ఇటీవలే ఈ సినిమా షూటింగ్ ను దర్శకుడు ప్రశాంత్ నీల్ మొదలెట్టాడు. అందులో ఊర్వశీ నటిస్తోందని, వచ్చే షెడ్యూల్ లో ఆమె జాయిన్ అవుతుందని అంటున్నారు. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో ఓల్ట్ కోల్ కతా బ్యాక్ డ్రాప్ లో కొన్ని సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ పీరియాడిక్ యాక్షన్ మాస్ మూవీలో ఎన్టీయార్ సరసన రుక్మిణీ వసంత్‌నటిస్తోంది. అలానే మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. వచ్చే యేడాది జనవరి 9న రాబోతున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. విశేషం ఏమంటే... 'వాల్తేర్ వీరయ్య, డాకు మహారాజ్' తర్వాత ఊర్వశీ రౌతేలాకు మూవీ అవుతుంది.

## అంతటి దుఖంలో కూడా ప్రభాస్ సాయం చేశారంటున్న సీనియర్ రచయిత

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం ఫుల్ స్వింగ్ లో సినిమాలు చేసుకుంటూ పోతున్నారు. ప్రస్తుతం ఆయన సినిమా లైనప్ చూస్తే అందరూ ఆశ్చర్యపోవడం ఖాయం. ఇవన్నీ ఒక వైపు అయితే ప్రభాస్ మంచితనం గురించి అందరికీ తెలిసిందే. సాధారణంగా తోటి నటీనటులకు ఫుడ్ విషయంలోనే ఫుల్ బొనాంజా ట్రీట్ ఇచ్చే ప్రభాస్.. దానం విషయంలో కూడా ఎప్పుడూ తన వంతుగా పాలుపంచుకుంటూనే ఉంటారు. అయితే కుడి చేత్తో చేసిన దానం ఎడమ చేతికి తెలియకూడదనే నానుడిని నిజం చేస్తూ ఎవరికి తెలియకుండా ఆయన చేసిన దానాలు ఎన్నో ఉన్నాయి.సినీ కార్మికులకు, అభిమానులకు ఆపదలో సహాయం కోరిన ఎందరికో ఆయన సాయం చేశారని ఆలస్యంగా వెలుగులోకి వస్తూనే ఉంటాయి. అలానే ప్రభాస్ సాయం పొందిన వారిలో తాను ఉన్నానంటున్నారు ప్రముఖ రచయిత తోట ప్రసాద్. అంతటి దుఖంలో ఉండి కూడా ఆరోజు ప్రభాస్ తనకు సహాయం చేయడం చాలా గొప్ప విషయం అని.. ఎప్పటికీ ఆ విషయాన్ని మర్చిపోను అంటూ చెప్పడం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.



ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తోట ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభాస్ చాలా గొప్ప మనసు ఉన్న వ్యక్తి. ఆయన నటించిన బిల్లా సినిమాకి నేను రచయితగా చేశాను. ఆ కొద్దిపాటి పరిచయంతోనే ఆయన నాకు ఎప్పటికీ మర్చిపోలేని సహాయం చేశాడు. నేను 2010లో అనారోగ్యంతో ఆస్పత్రిలో ఉన్నాను. అయితే నేను హాస్పిటల్లో ఉన్న సంగతి తెలుసుకున్న ప్రభాస్.. వైద్యానికి అవసరమయ్యే డబ్బు పంపించారు. అయితే చాలా మంది మంచి మనసున్న వారు సాయం చేస్తున్నారు కానీ .. నాకు సాయం చేసిన రోజే ప్రభాస్ తండ్రి ఉప్పలపాటి సూర్యనారాయణ రాజు కన్ను మూశారు. ఆ దుఃఖంలోనూ ప్రభాస్ తన గొప్ప మనసు చాటుకోవడం మర్చిపోలేను అంటూ ఎమోషనల్ అయ్యారు.గతంలో ఆయన ప్రభాస్ నటించిన బిల్లా సినిమాకు ఆయన రచయితగా పనిచేశారు. మళ్లీ ఇప్పుడు కన్నప్ప సినిమా ద్వారా ప్రభాస్ తో కలిసి పని చేస్తున్నారు తోట ప్రసాద్. ఇక ప్రభాస్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం మారుతితో రాజా సాబ్.. హను రాఘవపూడి దర్శకత్వంలో ఒక సినిమా..సందీప్ రెడ్డితో స్పిరిట్.. ఆ తర్వాత సలార్ 2, కల్కి 2.. చిత్రాలలో నటించనున్నారు.

# చిరంజీవి, సుకుమార్‌కి పబ్లిసిటీ అవసరమా.. రాయుడు..



ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీలో భాగంగా ఆదివారం ఇండియా పాకిస్థాన్ మ్యాచ్ హోరాహోరీగా జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌ను వీక్షించడానికి టాలీవుడ్ నుంచి కొందరు సెలబ్రిటీలు దుబాయ్ వెళ్లారు. వారిలో ముఖ్యంగా చిరంజీవి సుకుమార్ కుటుంబ సభ్యులు, తమిళ దర్శకుడు గౌతమ్ మీనన్, ఊర్వశీ రౌతెల కనిపించి తెలుగు అభిమానుల్ని ఆనందంలో ముంచెత్తింది. కెమెరాలు కూడా వాళ్లని బాగా ఫోకస్ చేశాయి. అయితే.. కామెంటరీ బాక్సులో కూర్చున్న అంబటి రాయుడు మాత్రం 'ఇదంతా పబ్లిసిటీ స్టంట్' అని నోరు జారాడు. ఇప్పుడు అతని కామెంట్లు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 'ఇండియా పాకిస్థాన్ మ్యాచ్ అనగానే తెలుగువాళ్లు చాలామంది హాజరవుతారు. ఈ మ్యాచ్‌కు ఉన్న డిమాండ్ అలాంటిది' అని తోటి కామెంటేటర్ అనగా 'ఇదంతా పబ్లిసిటీ స్టంట్. ఇండియా పాకిస్థాన్ మ్యాచ్‌కు వేస్త టీవీలో ఎక్కువసార్లు చూపిస్తారు కదా' అంటూ రాయుడు జోక్ చేశాడు.
అయితే అతను ఏ ఉద్దేశంతో అన్నాడో ఆయనకే తెలియాలి. చిరంజీవి, సుకుమార్‌లకు పబ్లిసిటీ స్టంట్ చేయాల్సిన అవసరం లేదు. అది ఆ మాట అన్న రాయుడికే తెలియాలి. ఇప్పుడు సుకుమార్ దేశం గర్వించదగ్గ దర్శకుడు. ఆయన కోరుకొంటే ప్రతీ రోజూ టీవీల్లో కనిపించే అవకాశం ఉంది. పబ్లిసిటీ స్టంట్ కోసం ఖర్చు పెట్టుకుని దుబాయ్ వెళ్లాల్సిన అవసరం లేదు. ఇక మెగాస్టార్ చిరంజీవి చూడని పబ్లిసిటీ ఉందా? కెమెరా తనవైపు తిరగాలంటే ఆయన దుబాయ్ వరకూ వెళ్లాలా? ఈ విషయం రాయుడికి తెలియాదా? మామూలుగానే రాయుడికి అసహనం ఎక్కువ. మైదానంలో దాన్ని వీలైనంత వరకూ యటపెట్టేస్తుంటాడు. ఇప్పుడు కామెంటరీ బాక్సులో కూర్చుని కూడా అదే చేస్తున్నాడా? అని క్రికెట్ ప్రియులు అతనిపై కామెంట్ చేస్తున్నాడు. తెలుగువాడు అయ్యుండి, సాటి తెలుగువాళ్లపై ఇలా చీప్ కామెంట్స్ చేయడం కరెక్ట్‌గా లేదని నెటిజన్లు అతనిపై దుమ్మెత్తిపోస్తున్నారు. నెటిజన్లు అంటున్న ఇంకో మాటేంటంటే.. రాయుడు ఇప్పుడు పబ్లిసిటీ కోరుకొంటున్నాడేమో? అని కామెంట్స్ చేస్తున్నారు.

# అనుకోకుండా జరిగినా.. తప్పు తప్పే..




ఆమె పేరు మర్చిపోయినట్లుగా ఆయన వ్యవహరించడం విమర్శలకు దారి తీసింది. కొంతకాలం క్రితం జరిగిన ఈ వివాదాన్ని ఉద్దేశించి తాజాగా ఆయన మరోసారి వివరణ ఇచ్చారు దర్శకుడు. నటిని ఉద్దేశించి ఆవిధమైన కామెంట్స్ చ్టేస ఉద్దేశం తనకు లేదన్నారు. పొరపాటున ఆ వ్యాఖ్యలు చేశానన్న ఆయన ఆ మాటలకు తన తల్లి ఎంతో బాధ పడిందని చెప్పారు."ఆరోజు నేను కావాలని ఆ విధంగా మాట్లాడలేదు. ఆ రోజు కార్యక్రమానికి హాజరైన ప్రేక్షకులు, మీడియా మిత్రులను నవ్వించే ఉద్దేశంలో మాట జారింది. అనుకోకుండానే అంతా జరిగిపోయింది. అంతేకానీ కావాలని ఆమెపై కామెంట్స్ చేయలేదు. కావాలని చేస్తే తప్పు చేసినట్లు అవుతుంది. తప్పు చేస్తే ఏ శిక్ష వేసినా స్వీకరించడానికి నేను సిద్ధమే. అనుకోకుండా నేను ఆవిధంగా మాట్లాడినప్పటికీ తప్పు చేశాననే భావించా. స్టజ్‌పై మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి కదా అనిపించింది. అందుకే అందరికీ క్షమాపణ కోరాను. నిజం చెప్పాలంటే, అన్నుకి ఏం జరుగుతుందో అర్థం కాలేదు. తను నాకు ఫోన్ చేసి ఏం జరిగిందని ప్రశ్నించింది. విషయం మొత్తాన్ని ఆమెకు వివరించా. తను అర్థం చేసుకుంది. ఈ ఇష్యూ జరిగినప్పుడు నాకంటే మా అమ్మ బాగా డిస్టర్బ్ అయింది. ఇన్నాళ్లు కష్టపడి దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్నావు. ఈరోజు ఎందుకు నాన్నా ఒక పదం నోరు జారావు. నీ గురించి అందరూ ఎంత దారుణంగా మాట్లాడుతున్నారో. ఒక్క మాట నిన్ను దుర్మార్గుడిని చేసింది. నువ్వు అలాంటి వాడివి కాదని అందరికీ చెప్పలేను కదా. కాబట్టి, ఒకటి గుర్తుపెట్టుకో. స్టేజ్ మీద మాట్లాడేటప్పుడు ప్రతి మాటను అందరూ గమనిస్తుంటారు.

## నాకు అన్నీ ఆయనే.. విదేశాలకు వెళ్తున్నాం : మోసాలిసా సంచలన పోస్ట్



మహా కుంభమేళా వైరల్ గర్ల్ మోనాలిసా జర్నీ ఇప్పుడు దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. మధ్యప్రదేశ్ ఇండోర్ లోని ఓ చిన్న పల్లెటూరు నుంచి పూసలు అమ్ముకోడానికి మహాకుంభమేళాకు వచ్చింది మోనాలిసా. కానీ తన అందంతో ఒక్కరోజులోనే నేషనల్ రేంజ్ లో పాపులర్ అయింది. ఆ తర్వాత ఆమెకు బాలీవుడ్ డైరెక్టర్ సనోజ్ మిశ్రా సినిమా అవకాశం ఇచ్చారు. ప్రస్తుతం ఆయన వద్దే ఉంటూ యాక్టింగ్ పై శిక్షణ తీసుకుంటోంది మోనాలిసా. యాక్టింగ్ ట్రైనింగ్ అనంతరం తాను రూపొందించే ది డెయిరీ ఆఫ్ మణిపూర్ చిత్రంలో లీడ్ రోల్ ఇవ్వనున్నట్లు సమాచారం.అయితే మోనాలిసా, సనోజ్ మధ్య ఏదో ఉందని బాలీవుడ్ వర్గాలు గుసగుసలాడుతున్నాయి. ఆయన కావాలనే ఆమెను ట్రాప్ చేసి పబ్లిసిటీ కోసం వాడుకోవాలని చూస్తున్నారని హిందీ చిత్రపరిశ్రమకు చెందిన కొందరు వ్యక్తులు షాకింగ్ కామెంట్స్ చేశారు. అయితే ఆ వ్యాఖ్యలను సనోజ్ మిశ్రా ఖండించారు. ఆ వ్యాఖ్యలను చేసినవారిపై పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. ఈ మేరకు పోలీసులు ఐదుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.అయితే తాజాగా వైరల్ గర్ల్ మోనాలిసా సంచలన పోస్ట్ పెట్టింది. డైరెక్టర్ సనోజ్ మిశ్రా వద్ద యాక్టింగ్, సింగింగ్ అన్నీనేర్చుకుంటున్నానని తెలిపింది. ఇక డైరెక్టర్ సనోజ్ మిశ్రాతో కలిసి నేపాల్ వెళ్తున్నట్లు తెలిపింది. నేపాల్ లోని మౌళాపూర్ లో ఆడి పాడనున్నట్లు పేర్కొంది.

## చిరంజీవి ఎవరో నాకు తెలియదు..!



మెగాస్టార్ చిరంజీవి.. తెలుగు ఇండస్ట్రీలో నెంబర్ వన్ హీరోగా ఓ వెలుగు వెలిగారు...వెలుగుతున్నారు కూడా. ఎటువంటి సినీ బ్యాగ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చి నెంబర్ వన్ హీరోగా చిరంజీవి నిలిచారు.ఇండస్ట్రీకి చెందిన హీరోల కొడుకులు వారసులుగా ఎంట్రీ ఇచ్చినప్పటికీ వారిని దాటుకుని మరీ నెంబర్ వన్ స్థానాన్ని చిరంజీవి కైవసం చేసుకున్నారు. దాదాపు 30 ఏళ్ల పాటు తెలుగులో టాప్ హీరోగా చిరంజీవి నిలిచారంటే ఆయన స్టామినా ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఒకానొక సమయంలో దేశంలోనే అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకున్న హీరోగా చిరంజీవి నిలిచారు.సినిమాల్లో వచ్చిన క్రేజ్‌తో చిరంజీవి పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. అప్పటికే చాలామంది హీరోలు రాజకీయాల్లోకి వచ్చి ఫెయిల్ అవ్వడాన్ని కళ్లారా చూసి కూడా ఆయన రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. 2009 సార్వత్రిక ఎన్నికల ముందు చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని స్థాపించారు. ఎన్నో అంచనాల మధ్య పోటీ చేసిన ప్రజారాజ్యం కేవలం 18 సీట్లలో మాత్రమే విజయం సాధించగలిగింది.ఆ ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేసిన చిరంజీవి ఓ చోట ఓడిపోయి, మరో స్థానంలో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. చిరంజీవి తన సొంత నియోజకవర్గం పాలకొల్లులో చిరంజీవి ఓడిపోవడం ఆయనకు మాయని మచ్చలా నిలిచింది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861